ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
కడప
శుక్రవారం 11 ఆగస్టు 2017



మహదానందభరితం.. ఒంటిమిట్ట రామయ్య దర్శనం

అనిల్‌కుమార్ సింఘాల్, టీటీడీ ఈవో

ఒంటిమిట్ట రామయ్యను దర్శించుకోవడం మహాభాగ్యమని కోదండరామ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అభిప్రాయ పడ్డారు. గురువారం ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు.

పంటకు ప్రాణం

● జిల్లాలో మోస్తరు వర్షం ● రాయచోటిలో అత్యధికంగా 116.6 మి.మీ. ● కడప డివిజన్‌లో అత్యధికం



వీరబల్లి సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న మాండవ్యనది

రెండు రోజులుగా జిల్లాలో కురిసిన ఓ మోస్తరు వర్షం ఇప్పటికే సాగు చేసిన, సాగుచేయనున్న పంటలకు ప్రాణంగా మారింది. రెండు రోజుల్లో జిల్లావ్యాప్తంగా 16.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. రాయచోటి మండలంలో అత్యధికంగా 116.6 వర్షపాతం నమోదైంది. రాజంపేట డివిజన్‌లో 14.4 మి.మీ. వర్షపాతం నమోదైతే పెనగలూరు మండలంలో అధికంగా 51.4 మి.మీ. వర్షపాతం నమోదైంది.


వీరబల్లిలో నీట మునిగిన టమోటా పైరు

ఏకిరిపల్లె బాటలో కలెక్టర్



అడవి మార్గంలో నడిచి వెళ్తున్న కలెక్టర్ బాబూరావునాయుడు

ఎంత మంది అధికారులు మారినా, ఎంతమంది ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు అందించినా సాక్షాత్తూ అప్పటి అటవీ శాఖ మంత్రి అనుమతులు ఇచ్చినా మోక్షం రాని ఏకిరిపల్లె రోడ్డుకు ఎట్టకేలకు మంచిరోజులు వచ్చాయి. కలెక్టర్ బాబూరావునాయుడు గురువారం ఏకిరిపల్లెను సందర్శించారు. రోడ్డు మార్గాన నడుస్తూ అడవిలో దాదాపు 5 కిలోమీటర్ల మేర ప్రయాణించారు.

సమాజంలో ఉండే అర్హత జగన్‌కు లేదు

సోషల్ మీడియాను కూడా నాశనం చేసే కుట్రదారుడు : టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసు

జగన్ మానసిక స్థితి రోజురోజుకు దిగజారిపోతోందని, ఇటువంటి వ్యక్తికి రాజకీయాల్లోనే కాక సమాజంలో కూడా ఉండే అర్హత లేదని వెంటనే ఆయన కుటుంబ సభ్యులు స్పందించి మానసిక వైద్యం చేయించాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి (వాసు) అన్నారు.



గృహ నిర్మాణం పేరుతో వసూళ్లు





- శాఖ ఉద్యోగులే టార్గెట్
- గ్రామ సేవకులనూ వదలని వైనం
- ఇదీ ఆ రెవెన్యూ అధికారి తీరు



గండికోట పరిహారం పంపిణీలో అక్రమాలకు తెరలేపిన ఆ రెవెన్యూ అధికారి రియల్ ఎస్టేట్‌తో పేరుతో తన శాఖలోని ఉద్యోగులను కూడా వదలకుండా దోపిడీ సాగించినట్లు ఆరోపణలు విన వస్తున్నాయి. రెవెన్యూ శాఖలోని గ్రామ సేవకులు మొదలు తహసీల్దార్ల వరకు అందరికీ సొంత ఇళ్లు కట్టిస్తామని ఆశ చూపి వారి సభ్యత్వ రుసుం పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లు సాగించినట్లు విమర్శలున్నాయి.

6 లో



రెండో ఖాతా తెరిచారు ఇసుక డబ్బు మెక్కేశారు

● ఆ అధికారిపై విచారణ చేపట్టిన బృందం

గండికోట ముంపు పరిహారంలో పీకల్లోతు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆ అధికారి ఇసుకలోనూ చేతివాటం ప్రదర్శించారన్న ఆరోపణలు వచ్చాయి. అవి ఏమిటో ఆరవ పేజీలో చూద్దామా..

రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంలో పుట్టా సుధాకర్



మాట్లాడుతున్న పుట్టా సుధాకర్‌యాదవ్, ప్రమాణం చేస్తున్న చైర్మన్ బీపీ సుధాకర్‌రెడ్డి

మైదుకూరు : రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని వారు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వొమ్ము చేయవద్దని ప్రజా సేవే పరమార్థంగా ముందుకు సాగాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. మైదుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం మైదుకూరులో అట్టహాసంగా సాగింది. మార్కెట్ కమిటీకి నూతన ఛైర్మన్‌గా బీపీ సుధాకర్‌రెడ్డి తన ఇంటి నుంచి పార్టీ కార్యకర్తలతో కలిసి పట్టణంలో ర్యాలీగా కార్యాలయం వరకు చేరుకున్నారు. కార్యాలయం పర్యవేక్షణాధికారి విద్యావతి మొదటగా సుధాకర్‌రెడ్డితో ప్రమాణస్వీకారం చేయించి తరువాత వైస్ ఛైర్మన్ గౌస్‌పీర్‌తో పాటు మరో 13 మంది డైరక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సభను ఉద్దేశించి పుట్టా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి పార్టీలో గౌరవం ఉంటుందని, పనితీరు, అంకితభావంపై పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. అలాగే పదవులు ఒక వరం అని, పదవితో పాటు బాధ్యత పెరుగుతుందన్నారు. రైతులకు తగిన మౌలిక వసతులు కల్పించడంతో పాటు మార్కెట్‌కు సరిపడా గిడ్డంగులు, శీతల గిడ్డంగి, రైతు బజార్ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డితో ఇప్పటికే మాట్లాడామని మరిన్ని నిధులు సమకూర్చుతామని, అయితే స్థలం పరిశీలన చేయాలని కొత్త పాలకవర్గాన్ని కోరారు. మంత్రి లోకేష్ మైదుకూరు పర్యటనలో ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చుతున్నాయన్నారు. బిమఠంలో రూ.15.5 కోట్లతో భూగర్భమురుగు కాలువ పనులకు, అలాగే తెలుగుగంగ ప్రాజెక్టు లైనింగ్ పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మరో 10 కోట్లతో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలకు నిధులు వస్తాయన్నారు. అలాగే మాజీ కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు నుంచి 2500 ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాని, అందులో మైదుకూరు మండలానికి 1500 ఇళ్లు నిర్మిస్తామన్నారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ పుట్టా సుధాకర్‌యాదవ్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్షంలో భయం పుట్టుకొని వదంతులు తీసుకువస్తున్నారని, వాటిని ప్రతి కార్యకర్త ఖండించాలని కోరారు. కార్యక్రమం అనంతరం యార్డ్‌లో ఛైర్మన్ కార్యాలయాన్ని పుట్టా సుధాకర్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగసింహ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దాసరిబాబు, షరీఫ్, రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, గడిపాడు బాబు, కొండారెడ్డి, మేకలబాబు, రామసుబ్బారెడ్డి, గోవిందరెడ్డి, గుండంరాజు సుబ్బయ్య, మైనార్టీ నాయకులు నాయబ్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

నోటీసు

మా కక్షిదారుడు అయిన బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, S/o వీరారెడ్డి ప్రొద్దుటూరు తరుపున సదరు టౌనులో ఉండే Dr. ఎర్రముని రంగారెడ్డి (ప్రమీలా రంగారెడ్డి), S/o చిన్నసుబ్బారెడ్డి గారికి తెలియచేయడం ఏమనగా మీ నుండి షెడ్యూలు ఆస్తిని మా కక్షియదారుడు విక్రయించుకుని రూ.5,00,000/-లు విక్రయ మొత్తంలోనికి భాగంగా చెల్లించి మీ నుండి టోకన్/ విక్రయ అగ్రిమెంటు పొంది వున్నాడు. అట్టి దానిలోని విషయములను నెరవేర్చుటకు మా కక్షియదారుడు ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నప్పటికి మీరు కాలయాపన చేస్తూ వచ్చి అట్టి దానికి వ్యతిరేకంగా ప్రవర్తించుచున్నారు. మీకు అట్లు చేయుటకు హక్కు లేదు.

మా కక్షియదారుడు షెడ్యూలు ఆస్తిని గురించి 24-8-2017వ తేదిన మీ నుండి అట్టి టోకన్/ విక్రయ అగ్రిమెంటు మేరకు రిజిష్టర్ పొందుటకు ప్రొద్దుటూరు సబ్ రిజిష్ట్రార్ ఆఫీసులో సిద్ధంగా వుండగలడు. కావున ఆ దినం మీరు ప్రొద్దుటూరు సబ్ రిజిష్ట్రార్ ఆఫీసుకు హాజరై షెడ్యూలు ఆస్తిని గురించి విక్రయదస్తా వేజును వ్రాయించి స్వాధీనపరచవలసినదిగా కోరడమైనది. అట్లు మీరు తప్పినంతట మీ పై మా కక్షియదారుడు తీసుకొనబోయే సివిల్, క్రిమినల్ చర్యలకు, ఖర్చులకు మీరే బాధ్యులగుదురని తెలియచేయడమైనది.

షెడ్యూలు

కడప జిల్లా ప్రొద్దుటూరు రి॥డి॥ ప్రొద్దుటూరు సబ్ డిస్ట్రిక్టు ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ కొత్తపల్లె గ్రామపొలంలోని (1) S.No.489, 490 విస్తీర్ణం య.2-60 సెంట్లు, (2) S.No.484 విస్తీర్ణం య.2-20 సెంట్లు.

ఇట్లు, శ్రీ ఎన్.వి.వరప్రసాద్, అడ్వకేట్, ప్రొద్దుటూరు



17న ఏపీకార్ల్‌ను పరిశీలించనున్న అధికారులు

పులివెందుల టౌన్: ఏపీ కార్ల్‌ను 17వ తేదీ గురువారం పలు శాఖల అధికారులు పరిశీలించనున్నారు. గురువారం మధ్యాహ్నం నుంచి పలు శాఖల అధికారులు ఏపీకార్ల్‌కు వస్తున్నట్లు ఏపీకార్ల్ డిప్యూటీ సీఈఓ జయకుమార్ ప్రకటించారు. ఉద్యానశాఖ డీడీ, వ్యవసాయశాఖ జేడీ, మత్స్యశాఖ డీడీ, సోషల్ ఫారెస్ట్ డీఎఫ్ఓ, పశుసంవర్ధకశాఖ అధికారులు పరిశీలిస్తారన్నారు. 18వ తేదీ సోషల్ ఫారెస్టు ఆధ్వర్యంలో 20 హెక్టార్లలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొంటారన్నారు.

జిల్లాలో 9524 కేసులు నమోదు

కడప, వినాయకనగర్ : రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన రోడ్డు భద్రత చర్యల కింద ఏప్రిల్ 21 తేదీ నుంచి ఇప్పటి వరకు దాదాపు 5 నెలల్లో జిల్లా ప్రాంతీయ రవాణా శాఖాధికారులు 9524 కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత చర్యల కింద మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు నిత్యం రాష్ట్ర, జాతీయ హైవేలపై కాపుకాచి రోడ్డు భద్రత నిబంధనను ఉల్లంఘించిన వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కింద 605, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 1508, గ్రామీణ ప్రాంతాల్లో ఓవర్‌లోడుతో వెళుతున్న ఆటోలు 376, రాంగ్ డ్రైవింగ్ కింద 146, సీటుబెల్టు లేని వారిపై 1363, రిఫ్లెక్ట్ స్టిక్కర్లు లేని వాహనాలను గుర్తించి 2015, రాష్ట్ర డ్రైవింగ్ కింద 805, హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడిపే వారిని గుర్తించి 1489, వాహనాల్లో వెళుతూ మొబైల్‌ఫోన్‌లో మాట్లాడిన వారిని గుర్తించి 111, ఓవర్‌స్పీడుగా వెళుతున్న వారిని గుర్తించి 349 కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా 8 గంటలకు మించి భారీ వాహనాలు నడిపిన డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు. రవాణా శాఖాధికారులు నమోదు చేసిన కేసులలో 90 శాతం వరకు కోర్టులో ప్రాసిక్యూషన్ చేయించగా మిగిలిన పది శాతం కేసులకు సంబంధించి అపరాధ రుసుం విధించి వాహనాలను విడుదల చేశారు. జిల్లావ్యాప్తంగా రవాణాశాఖకు చెందిన మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు నిత్యం నిఘా వుంచి పైకేసులు నమోదు చేశారు.

చైల్డ్‌కేర్ నిర్వాహకులకు అనుమతి తప్పనిసరి

కడప, ప్రకాష్‌నగర్ : స్వచ్ఛందంగా ఎన్‌జీవో ద్వారా నడుపుతున్న చైల్డ్‌కేర్ నిర్వాహకులు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా పొందాలని జిల్లా ప్రొటెక్షన్ అధికారి యల్లారెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు గడువును ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. చైల్డ్‌కేర్ నిర్వాహకులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పొందాలని సూచించారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులను

తీర్చిదిద్దడమే లక్ష్యం

ఉడుతా వెంకటబసవరావు, ఒంగోలు ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్



ఇంటర్వ్యూ

వేంపల్లె

గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకునే అవకాశం గతంలో ఎక్కువగా ఉండేది కాదు. ప్రస్తుతం ట్రిపుల్‌ఐటీలు నెలకొల్పిన తర్వాత పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కలిగింది. అలాంటి విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఒంగోలు ట్రిపుల్‌ఐటీ నూతన డైరెక్టర్ ఉడుతా వెంకటబసవరావు తెలిపారు. చేనేత కుటుంబం నుంచి వచ్చానని పనులు చేసుకునే పేదల స్థితిగతులు బాగా తెలుసునన్నారు. జీవితంలో దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వద్ద శిక్షణ పొందడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఒంగోలు ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఉడుతా వెంకటబసవరావు 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి.

ప్రశ్న : కుటుంబ నేపథ్యం, విద్యాభ్యాసం ఎక్కడ సాగింది?

జవాబు : గుంటూరు జిల్లా మంగళగిరి గ్రామం. తల్లిదండ్రులు ఆంజనేయులు, పుష్పావతి. చేనేత మగ్గం పనులు చేసే కుటుంబం మాది. తమ్ముడు, ముగ్గురు అక్కలు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మంగళగిరిలోని సీకే హైస్కూల్, కళాశాలలో 10వ తరగతి, ఇంటర్ పూర్తి చేసి ఆంధ్ర యూనివర్సిటీ వైజాగ్‌లో కెమికల్ ఇంజనీర్‌గా బీటెక్ చేశాను. ఎంటెక్, పీహెచ్‌డీ, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో పూర్తి చేశాను.

ప్రశ్న : ఎక్కడెక్కడ ఉద్యోగం చేశారు?

జవాబు : పీహెచ్‌డీ పూర్తయిన వెంటనే డిఫెన్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న బీడీఎల్ మిసైల్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్‌గా 1991-1995 వరకు పనిచేశాను. అనంతపురం జేఎన్టీయూ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 1995 నుంచి 1997 వరకు, ఉస్మానియా యూనివర్సిటీలో 1997 నుంచి 2017 వరకు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, రిజిస్ట్రార్ తదితర పదవుల్లో పనిచేశాను.

ప్రశ్న : ఉద్యోగ విధుల్లో ముఖ్యమైన ఘట్టం ఏది?

జవాబు : బీడీఎల్ కంపెనీలో పనిచేస్తున్న సమయంలో 1994 ప్రాంతంలో ఎలక్ట్రోప్లేటింగ్‌ను రూపొందించాం. దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వద్ద మూడు నెలల పాటు శిక్షణ పొందాను. గైడెడ్ మిసైల్ కోర్సును పూణేలో 1994 నవంబరు నుంచి జనవరి వరకు కలాం వద్ద శిక్షణ పొందాను. ఇందులో రష్యా సహకారంతో కన్‌ఫ్యూర్ మిసైల్ తయారీకి సంబంధించి శిక్షణలో పాలుపంచుకున్నాను. 4 కిలోమీటర్ల దూరంలో వెళుతున్న యాంటీ ట్యాంకర్‌లను మిసైల్‌తో లక్ష్యాన్ని ఛేదించేలా రూపొందించే పరిజ్ఞానంలో భాగస్వామ్యం కావడం, అబ్దుల్ కలాం వద్ద శిక్షణ పొందడం జీవితంలోని అరుదైన ఘట్టం.

ప్రశ్న : విద్యార్థులకు ఏమైనా శిక్షణ ఇచ్చారా?

జవాబు : ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేస్తూ 9 మందికి పీహెచ్‌డీ పూర్తి చేయించాను. 42 మంది విద్యార్థులకు ఎంటెక్ పూర్తి చేయించాను. టీంగా ప్రపంచ బ్యాంకు సమకూర్చిన రూ.12 కోట్ల టెక్విప్ ప్రాజెక్టుకు సమన్వయకర్తగా పనిచేశానని ఇందులో ముఖ్యంగా ఫ్యాకల్టీ, కెరీర్ డెవలప్‌మెంట్, మౌలిక వసతుల కల్పనపై ప్రాజెక్టులో పనిచేశాను.

ప్రశ్న : ఒంగోలు ట్రిపుల్‌ఐటీని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ఏమిటి?

జవాబు : గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది ప్రతిభ గల విద్యార్థులున్నారు. వారికి సర్వీస్ చేసి ఉన్నతంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో వచ్చాను. నాణ్యమైన విద్యను ప్రణాళికాబద్ధంగా అందించి ఒంగోలు ట్రిపుల్‌ఐటీని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను.

ప్రశ్న : ఒంగోలు ట్రిపుల్‌ఐటీకి శాశ్వత భవనాలను ఎప్పుడు నిర్మిస్తారు?

జవాబు : ఒంగోలు సమీపంలోని ఎర్రచెర్ల వద్ద 100 ఎకరాలను ప్రభుత్వం ట్రిపుల్‌ఐటీకి కేటాయించింది. మైనింగ్ నుంచి డీనోటిఫికేషన్ చేయించి మంత్రి మండలి ఆమోదం ద్వారా ట్రిపుల్‌ఐటీకి భూమిని అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. స్థలం అప్పగించిన వెంటనే నిర్మాణ పనులను ఏడాదికంతా పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తాం.

ప్రశ్న : కొత్తగా ఏర్పాటైన ట్రిపుల్‌ఐటీలో విద్యార్థులకు సమస్యలు ఉన్నాయి, ఎలా పరిష్కరిస్తారు?

జవాబు : ప్రస్తుతం ఒంగోలు ట్రిపుల్‌ఐటీని ఇడుపులపాయ పాత క్యాంపస్‌లో నిర్వహిస్తున్నాం. 130 మంది అధ్యాపకులు కావాల్సి ఉండగా కొర్త సమస్య వలన గెస్ట్ ఫ్యాకల్టీగా 50 మందిని చేర్చుకున్నాం. వారితో విద్యాబోధన సాగిస్తాం. ల్యాప్‌టాప్‌లు ఆలస్యమవుతున్నందున వెంటనే ట్యాబ్‌లు విద్యార్థులకు అందించి విద్యాబోధన సాగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

జడ్పీలో దొంగలు పడ్డారు...!

● మోటారు తీగ, పరికరాలు చోరీ ● నాలుగు రోజులుగా ఆగిన నీటి సరఫరా
● దుర్వాసన కొడుతున్న మరుగుదొడ్లు ● సిబ్బందికి తప్పని ఇబ్బందులు
● విన్నపాలకు దూరంగా అధికారులు

కడప రూరల్: జిల్లా ప్రజాపరిషత్‌శాఖలో దొంగలు పడ్డారు. కార్యాలయ ఆవరణలోని దాదాపు రూ. 10,000లు విలువైన విద్యుత్ మోటారు తీగను, ఇతర పరికరాలను దోచుకెళ్లారు. ఫలితంగా నాలుగురోజుల నుంచి జడ్పీ కార్యాలయానికి నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో అక్కడ పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది నీటి కష్టాలతో నానా అగచాట్లు పడుతున్నారు. లెట్రిన్లు, టాయిలెట్లుకు నీటి సరఫరా లేకపోవడతో అపరిశుభ్రంగా... దుర్వాసన కొడుతున్నాయి. దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి విధులకు వచ్చిన వారు మరింతగా ఇబ్బంది పడుతున్నారు. మహిళ ఉద్యోగుల కష్టాలు మరింత జటిలమయ్యాయి. జడ్పీలో దొంగలు పడ్డ విషయంపై, తద్వారా ఎదురైన సమస్యలపై విన్నవించుకునేందుకు సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఉద్యోగులు లోలోన మధనపడిపోతున్నారు. జడ్పీలో దొంగలు పడ్డ విషయంపై

పోలీసులకు పిర్యాదుచేసే నాధుడే కరువయ్యారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్వేతతేవతీయో జడ్పీ సీఈఓగా అదనపు బాధ్యతలు చేపడుతుండేంది. మైనార్టీ సంక్షేమశాఖ అధికారి సయ్యద్ ఖాదర్‌బాషా డిప్యూటీ సీఈఓగా అదనపు బాధ్యతలను చేపడుతున్నారు. దీనికి తోడు పర్యాటక శాఖ బాధ్యతలను కూడా ఆయన చూస్తున్నారు. ఈమేరకు ఆయన ఎప్పుడు ఏ శాఖ పరిధిలో పనిచేస్తుంటారో తెలియని పరిస్థితి. ఇక పోతే జడ్పీ ఛైర్మన్‌గా గూడూరు రవి కొనసాగుతున్నారు. ఈయన ఇటీవల జడ్పీ అంటే అంటీముట్లనట్లుగా వ్యవహరిస్తున్నారు. అసలు సీఈఓ సెలవులో వెళ్లినట్లు తమకు మాటమాత్రమైనా సమాచారమే లేనట్లుగా చెప్పుకొస్తున్నట్లు వినికిడి. ఇలాంటి పరిస్థితుల్లో ఛైర్మన్, సీఈఓ, డిప్యూటీ సీఈఓలు ఎవరికి వారుగా ఉండడంతోనే జడ్పీలో దొంగలు తెగబడుతున్నారు. గతంలో కూడా జడ్పీలో పలుమార్లు దొంగలు పడ్డారు. జడ్పీటీసీల ఫోరం బిల్డింగ్‌లోని ఏసీ పరికరాలను దోచుకెళ్లారు. అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. ఇలానే వ్యవహరిస్తే సందట్లో సడేమియా అన్నట్లు జడ్పీలోని కీలకమైన పైళ్లు కూడా మాయమవుతాయోమోనని ఉద్యోగులు, సిబ్బంది ఆందోళన చెందుతున్నారు.



చోరీపై వాచ్‌మెన్‌ను విచారిస్తున్న జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి

సీఈఓ, డిప్యూటీ సీఈఓలు స్పందించడంలేదు : జడ్పీ ఛైర్మన్

పై సంఘటనపై జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి స్పందించారు. జడ్పీలో దొంగలు పడి మోటారు వైరు, ఇతర పరికరాలు చోరీ అయినట్లు గురువారం జడ్పీకి వచ్చినంత వరకు తనకు తెలియదన్నారు. ఈ కారణంగా 4రోజుల నుంచి జడ్పీలో నీటి సదుపాయం లేనందు వలన ఉద్యోగులు ఇక్కట్లకు లోనవుతున్నారన్నారు. తగిన వివరాలను తెలుసుకునేందుకు సీఈఓ శ్వేత అందుబాటులో లేరన్నారు. డిప్యూటీ సీఈఓ ఖాదర్‌బాషా పోన్ పనిచేయలేదన్నారు. దీంతో కలెక్టర్ బాబురావునాయుడు కలిసి సమస్యను తెలియజెప్పానన్నారు. జడ్పీకి రెగ్యులర్ అధికారులు లేనందువలననే ఏ సమస్యను పరిష్కరించుకోలేక పోతున్నామన్నారు. జిల్లా ప్రజాపరిషత్‌లో చట్టవ్యతిరేఖ కార్యాలపాలు కూడా జరుగుతున్నాయన్నారు. ఈ సంఘటలను కట్టడి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఈఓ, డిప్యూటీ సీఈఓలకు సూచించినా స్పందించడం లేదన్నారు.

దొంగతనాల కేసులో ఇద్దరి అరెస్టు

90 గ్రాముల బంగారు నగలు స్వాధీనం



వివరాలు తెలియజేస్తున్న డీఎస్పీ నాగేశ్వర్‌రెడ్డి

కడప, క్రైం: ప్రొద్దుటూరు బంగారుదుకాణాల్లో చోరీలకు పాల్పడే ఇరువురు దొంగలను కడప సీసీఎస్ పోలీసులు ఐటీఐ సర్కిల్ వద్ద అరెస్టు చేశారు. కడప నగరం సీసీఎస్ పోలీసుస్టేషన్‌లో గురువారం సాయంత్రం సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వర్‌రెడ్డి ఎస్‌ఐలు చిన్న పెద్దయ్య, ఎన్.వి.నాగరాజు కలిసి విలేకరులకు నిందితుల వివరాలు వెల్లడించారు. కడప నగరం తారకరామనగర్ వాసి కమ్మవారి పల్లె రామాంజమ్మ ఆమె బంధువు అయిన ప్రొద్దుటూరు దొరసాని పల్లె రోడ్డుకు చెందిన మినుకుప్రసాద్ ప్రొద్దుటూరులో సంచరిస్తుండేవారు. బంగారు కొనుగోలు చేసి వెళ్ళేవారు బంగారుషాపు నిర్వహకులు చూపించే బంగారు గొలుసులను చోరి చేసి వాటి స్థానంలో చాకచక్యంగా నకిలీ బంగారు గొలుసులను పెట్టేవారు. గతంలో ఇద్దరూ పలు దొంగతనాలకు పాల్పడినట్లు వివరించారు. దొంగలించిన బంగారు నగలతో కడపలో ఉన్నట్లు సమాచారం రావడంతో సిబ్బంది ఇరువురినీ అరెస్టు చేసి వారి నుంచి రూ.2.25 లక్షలు విలువైన 90 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడు X ఉపాధ్యాయురాలు

తాళ్లపల్లె పాఠశాలలో దూషించుకున్న వైనం

పోలీసులకు ఫిర్యాదు ● చర్చలతో సమసిన వివాదం

వేంపల్లె: పదిమందికి విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు బహిరంగంగా ఒకరిపై ఒకరు దూషణలు చేసుకున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్న చందంగా ఉపాధ్యాయుల మధ్య తలెత్తిన వివాదం రచ్చకెక్కింది. గురువారం ఉదయం తాళ్లపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈ వివాదం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పాఠశాలలో హెచ్‌ఎంగా నాయక్ పనిచేస్తుండగా, అదే పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా కమలకుమారి పనిచేస్తోంది. పాఠశాలకు 10 నిమిషాలు ఆలస్యంగా చేరుకుంది. ఈవిషయాన్ని సహచర ఉపాధ్యాయురాలితో ముందే సమాచారం పంపింది. అయితే హాజరులో సంతకం చేసేందుకు కార్యాలయం తలుపు తీయాలని ఉపాధ్యాయురాలు హెడ్‌మాస్టర్‌ను కోరగా ఈ విషయంపై ఇద్దరి మధ్య దూషణల పర్వం సాగింది. స్థానికులు ఇద్దరికీ సర్దిచెప్పినా వినక పోవడంతో పోలీసులకు సమాచారం పంపారు. జరిగిన ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. చివరికి విషయం తెలుసుకున్న ఉపాధ్యాయనేతలు యూనియన్లకు అతీతంగా నరసింహారెడ్డి, మిట్టా కృష్ణయ్య, సంగమేశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణశెట్టి, కోల వెంకటరమణ తదితరులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఇరువర్గాలతో రాజీచర్చలు జరిపారు. మధ్యాహ్నం వరకు రాజీచర్చలు కొలిక్కి రాకపోవడతో ఒకదశలో కేసు నమోదు చేయాలని కమలకుమారి పట్టుబట్టినట్లు తెలిసింది. అయితే సాయంత్రం మళ్లీ ఉపాధ్యాయనేతలు జరిపిన చర్చలు సఫలం కావడంతో పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులను వెనక్కి తీసుకున్నట్లు తెలిసింది.

'విద్య వ్యాపారీకరణకు కుట్ర'

బద్వేలు: విద్యా వ్యాపారీకరణకు పాలకవర్గాలు కుట్రపన్నుతున్నాయని, అందులో భాగంగానే స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల చట్టం 2017న అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎస్. ఓబులరెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో యూటీఎఫ్ 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఇప్పటికే ప్రజాభిప్రాయసేకరన పేరుతో ఈ బిల్లు ముసాయిదాను విద్యాకమిషనర్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారన్నారు. ఈ బిల్లు చట్టంగా మారితే స్వ యం పోషక స్వతంత్ర ప్రతిపత్తి గల కార్పొరేట్ సంస్థలకు, విద్యాసంస్థలపై సంపూర్ణ స్వేచ్ఛ లభిస్తుందన్నారు. విద్యాహక్కు చట్టాన్ని కాలరాసే విధంగా ఈ బిల్లు ఉందని తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న యూటీఎఫ్ ఆవిర్భవించిందని, అప్పటి నుంచి హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమం కోసం పనిచేసే ఏకైక ఉపాధ్యాయ సంఘంగా యూటీఎఫ్ కొనసాగుతుందన్నారు.

సామాజిక స్పృహతో, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ బద్వేలు మండల అధ్యక్షుడు ఎస్. శశిధర్‌కుమార్, గోపవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరదాసరి క్రిష్టఫర్, కంచిరెడ్డి, మస్తాన్‌వలి, ఎం.దస్తగిరి, గురుమూర్తి, మస్తాన్‌రెడ్డి, ఎన్. భాస్కర్, వెంకటసుబ్బయ్య, కొండయ్య, క్రిష్ణమూర్తి, రాఘవాచారి, తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఓబుళరెడ్డి

హత్యకేసులో యువకుడి అరెస్టు

కడప, క్రైం: కడప నగరం తారకరామ వీధి వాసి గంధం ఈశ్వరయ్యను హత్య చేసిన కేసులో యువకుడిని ఒన్‌టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. కడప డీఎస్పీ కార్యాలయంలో గురువారం డీఎస్పీ షేక్‌మాసూమ్‌బాషా, ఒన్‌టౌన్ సీఐ సత్యనారాయణతో కలిసి విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలను వెల్లడించారు. ఎర్రముక్కపల్లెకి చెందిన చాంద్‌బాషా, తారకరామ వీధికి చెందిన గంధం ఈశ్వర్య ఆటో డ్రైవర్లుగా జీవిస్తున్నారు. కొంత కాలంగా వీరి మధ్య మనస్పర్థలు ఉన్నాయి. గతజులై 20వ తేదీన మద్యం మత్తులో ఈశ్వరయ్య చాంద్‌బాష ఇంటికి వెళ్ళి గొడవపడ్డాడు. దీంతో ఇంట్లో ఉన్న మచ్చు కత్తితో ఈశ్వరయ్యను నరికి హత్య చేసినట్లు తెలిపారు. ఈ కేసులో చాంద్‌బాషను అరెస్టు చేసి, మచ్చుకత్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ప్రమాదంలో తండ్రీకొడుకులకు గాయాలు



ప్రమాదంలో గాయపడిన మాబూ, మస్తాన్

ప్రొద్దుటూరు క్రైం: మైదుకూరు రోడ్డులోని టీవీఎస్ షోరూం సమీపంలో ఆర్టీసీ హైయర్‌బస్సు స్కూటీని ఢీకొనడంతో మాబూ, మస్తాన్ తండ్రీ కొడుకులకు తీవ్ర గాయాల పాలయ్యారు. గురువారం ఉదయం చోటు చేసుకున్న ఘటన పూర్తి వివరాల్లోకెళితే....

బొజ్జవారిపల్లెకు చెందిన మస్తాన్ స్థానికంగా టైలరింగ్ షాపులో పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం తన తండ్రి మాబూ కలిసి మస్తాన్ స్కూటీపై ప్రొద్దుటూరుకు బయల్దేరాడు. మైదుకూరు రోడ్డులోని టీవీఎస్ షోరూం దగ్గరకు రాగానే వెనుకవైపు నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ హైయర్‌బస్సు ఢీకొట్టింది. దీంతో మాబూ, మస్తాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వీరిని కడప రిమ్స్‌కు తరలించారు ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతు సమస్యలు తెలుసుకునేందుకే గ్రామ సభలు



సుండుపల్లె: గ్రామీణ ప్రాంత రైతుల రెవెన్యూ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని డిప్యూటీ తహసీల్దార్ పరమేశ్వర్‌రావు తెలిపారు. గురువారం గుంతరాచపల్లె గ్రామసభలో అసైన్‌మెంట్, ఆన్‌లైన్, ఈ-పాస్ పుస్తకాలకు రైతులు దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రశాంతి, వీఆర్‌వో పద్మనాభం, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పెనగలూరులో భారీ వర్షం..

లోతట్టు ప్రాంతాలు జలమయం





ముస్లిం కాలనీలో సిమెంటు రోడ్డుపై అడుగులోతు ప్రవహిస్తున్న వర్షపు నీరు, నీటిని బయటకు పంపించేందుకు సిబ్బంది చర్యలు

పెనగలూరు : మండలంలో గురువారం ఉదయం భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న చిన్నచిన్న కుంటలలో ఓ మోస్తారుగా వర్షపు నీరు చేరింది. ఇదిఇలా ఉండగా అటవీ సమీప గ్రామాలైన సిరివరం, తిరణంపల్లె, కొండూరు, వెలగచెర్ల, దామనచెర్ల, గట్టువారిపల్లె, ఈటుమాపురం గ్రామాల్లో భారీగా కురిసిన వర్షానికి చిన్నమ్మచెరువు, వెలగచెర్లచెరువు, ఈటుమాపురం చెరువు, అగ్రహారం చెరువులలో భారీగా నీరు చేరింది. ఇదిఇలా ఉండగా నాగిరెడ్డిపల్లె సమీపాన గల రంగంచెరువు, కంబాలకుంటలో తామర పువ్వులు పూసే కమలాల కుంట, సింగారెడ్డిపల్లె కుంట, ఎగువ సిద్దవరం కుంటల్లోనికి కూడా వర్షపు నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా కుండపోత వర్షంతో పెనగలూరు ఎగువ దళితవాడ, బీసీ కాలనీ, ప్రభుత్వ ఎస్సీ హాస్టల్లోకి భారీగా వర్షపునీరు చేరడంతో జనం ఇబ్బందులుపడ్డారు. మండలంలో 51.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 2015లో కురిసిన వర్షానికి పెనగలూరు ఎగువ దళితవాడ, బీసీ కాలనీ, హాస్టల్ ప్రాంగణంలో నీరు చేరిన విషయం విదితమే. అప్పట్లో ఎమ్మెల్సీగా ఉన్న బత్యాల చంగల్‌రాయులు పెనగలూరు పంచాయతీలోని నిధులను ఉపయోగించి ఉన్నత పాఠశాల మైదానంలో సాతుపల్లె సమీపాన గల పక్కిలకుంట వరకు ఐదుఅడుగుల లోతు వరకు వర్షపు నీరు మళ్ళింపు కాలువను తవ్వించారు. దీంతో వర్షపు నీరంతా ఆట స్థలంలోని కాలువ గుండా పక్కిల కుంటలో చేరుతూ వచ్చింది. అయితే ఇటీవల ఉన్నత పాఠశాల మైదానాన్ని 80సెంట్ల మేరా పాఠ శాల మాజీ పీఈటీ ఒకరు కబ్జా చేసి దాంతో పాటే వర్షపు నీటి మళ్ళింపు కాలువను కూడా పూడ్చివేశారు.

దీంతో గురువారం ఉదయం కురిసిన కుండపోత వర్షంతో పెనగలూరు పాఠశాల మైదానంలోని వర్షపునీరంతా ఎగువ దళితవాడ, బీసీ కాలనీల్లోకి ప్రవేశించడంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నీటిని పల్లపు ప్రాంతాల్లోకి పంపించేం దుకు స్థానికులు నానాకష్టాలు పడ్డారు. కబ్జా చేసిన పాఠశాల స్థలాన్ని పాఠశాలకు ఇప్పించి మైదానంలో పూడ్చివేసిన వర్షపు నీటి మళ్ళింపు కాలువను మరళా తవ్వించాలని మూడు గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

రాజంపేటలో ఓ మోస్తరు ..

చెరువును తలపిస్తున్న డీబీఎన్‌పల్లె రహదారి



రాజంపేట డీబీఎన్‌పల్లెలో చెరువును తలపిస్తున్న రహదారి



రాజంపేట ఆర్టీసీ ముందు బాగాన నిలిచిన వర్షపు నీరు

రాజంపేట టౌన్ : పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ, మండలంలోనూ గురువా రం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో డీబీఎన్‌పల్లె మెయిన్ రోడ్డు చెరువును తలపించగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. డీబీఎన్‌పల్లె రహదారి గురించి రాజకీయ నాయకులు చొరవ తీసుకోకపోవడం, అధికారులు పట్టించుకోకపోవడంతో తేలిక పాటి వర్షం వచ్చినా పెద్ద చెరువుగా మారి వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజంపేటలో కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం కావడంతో కొన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందుబాగాన వర్షపు నీరు నిలిచి ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయాల్లోకి వెళ్లడానికి అసౌకర్యానికి గురయ్యారు. కాగా మున్సిపల్ అధికారులు తెల్లవారుజామునే డ్రైనేజీల ద్వారా వర్షపునీరు మురుగునీరు వెళ్ళేట్టుగా చేయడంతో పట్టణ ప్రజలకు ఇబ్బందుల్లేకుండా పోయింది.

13 నుంచి తాళ్లపాకలో పవిత్రోత్సవాలు

రాజంపేట రూరల్ : ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు అన్నమాచార్యుల జన్మస్థలి తాళ్ళపాకలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో చెన్నకేశవ, సిద్ధేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయంలో శాంతి హోమం, నిత్య పూజలు, ఆలయంలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఈ మూడు రోజుల పాటు స్వామి వార్లకు గ్రామోత్సవంతో పాటు హరికథ, సంగీత సభ కార్యక్రమాలు టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :లై
సుదర్శన్ :నేనే రాజు నేనే మంత్రి
పీవై : ఫిదా
బీఎస్: నక్షత్రం
ఎన్ఎస్ఆర్: జయజానకి నాయక

మాదక ద్రవ్యాల వాడకం మానుకోండి

యువతకు అన్నమాచార్య కళాశాల యాజమాన్యం, విద్యార్థుల పిలుపు



మాదక ద్రవ్యాలు తీసుకోకూడదంటూ ర్యాలీ చేస్తున్న దృశ్యం

రాజంపేట టౌన్ : యువత మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోవాలంటూ అన్నమాచార్య కళాశాల యాజమాన్యం, విద్యార్థిలోకం పిలుపునిచ్చింది. ఆమేరకు రాజంపేట పట్టణంలోని కొత్తబస్టాండు నుంచి పాత బస్టాండు వరకు అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, ఫార్మసీ విద్యార్థులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. యువత మేలుకో.. మాదక ద్రవ్యాల వాడకం మానుకో... అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ ఎన్‌వీరమణారెడ్డి, ఏఐటీఎస్ వైస్ చైర్మన్‌చొప్పాయల్లారెడ్డి, మన్నూరు ఎస్ఐ మహేష్ పాల్గొని మాట్లాడుతూ యువత పెడదోవ పట్టి వారి జీవితాలను నశనం చేసుకుంటున్నారని, ఇలా కాకుండా మంచి ప్రవర్తనతో మెదిగి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. బిడ్డలు సరైన మార్గంలా ఉన్నారా.? లేదా..? అని ప్రతి ఒక్క తల్లిదండ్రులు గమనించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి.గోపినాద్, మున్సిపల్ ఆర్ఐ హరనాద్, అన్నమాచార్య ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను దుర్వినియోగం చేయవద్దు

రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి ఫైజున్నీసా



సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ఫైజున్నీసా

రాజంపేట టౌన్ : విద్యుత్‌ను దుర్వినియోగం చేయకుండా సక్రమ పద్ధతిలో వినియోగించుకోవాలని రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఫైజున్నీసా సూచించారు. మండల పరిధిలోని బ్రాహ్మణపల్లె పంచాయతీలో గల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మండల న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి ఫైజున్నీసా మాట్లాడుతూ విద్యుత్ వైర్లపై తీగలు తగిలించడం చట్ట విరుద్ధమని అలా చేస్తే అక్రమ విద్యుత్ వినియోగ చట్టంకింద చర్యలు చేపడతారని హెచ్చరించారు. ఇందులో చట్టాలు చాలా తీవ్రంగా ఉన్నాయని ఆమె హెచ్చరించారు. అలాగే పంట పొలం చుట్టూ విద్యుత్ తీగలు రక్షణగా వినియో గిస్తే ఏవైనా ప్రమాదాలు జరిగితే వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద ఇబ్బందులు ఎదుర్కో వాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ లక్ష్మీనారాయణ, న్యాయవాదులు శ్రీనివాసులు, యు.వి.రమణ, కె.సుబ్బరాయుడు, ఎలక్ట్రికల్ డీఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఏడీఈ సుబ్రమణ్యం, ఏఈలు షఫీ, కోర్టు హరిప్రియ, బ్రాహ్మణపల్లె, కూచవారిపల్లె రైతులు, విద్యుత్,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టినరోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు తెలియజేయాలనుకున్న సమాచారాన్ని అందించాలంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
9985411193

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం



రాజంపేటలో విద్యాసంస్థల బంద్ సందర్భంగా బయటకు వస్తున్న విద్యార్థులు



నందలూరులో పాఠశాల వద్ద బంద్ సందర్భంగా మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకుడు

రాజంపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ అఖిల భారత విద్యార్థిసమాఖ్య, భారత విద్యార్థి ఫెడరేషన్, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నేతలు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల వద్దకు వెళ్ళి విద్యార్థులను బయటికి పిలిపించి విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యారంగాన్ని ప్రైవేటు మయం చేయడానికి సంసిద్ధమవుతున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పేదబడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేయడం దారుణమన్నారు. అనంతరం పలు సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నేతలు ఇ.సికిందర్, మణి, భాస్కర్, ఖాదర్‌బాషా, ఎస్ఎఫ్ఐ నేతలు టి.ప్రశాం త్, విజయ్, అహ్మద్, సాయి, రమణ, పీడీఎస్‌యూ నేతలు ఎన్.నగేష్, దిలీప్,సూర్యప్రకాష్, రామ్మోహన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నందలూరులో..

నందలూరు : విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ మండల నాయకుడు హర్షవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వ విద్యావిదానాన్ని నాశనం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలు మూసివేస్తూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తూ నిరక్ష రాస్యుల సంఖ్య పెంచుతున్నారని అన్నారు. జీవో నెం 14ను రద్దు చేయాలన్నారు. రాష్ట్రం లోని నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. విద్యారంగం లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు లక్ష్మీనారాయణ, బాలాజీ, మని, సాయి, సాయిఫన్నీ, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో వీరబ్రహ్మం

రాజంపేట : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఈనెల 15వ తేదీన ఘనంగా నిర్వహించాలని ఆర్డీవో వీరబ్రహ్మం అధికారులకు సూచించారు. గురువారం రాజంపేట డివిజన్ లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి ప్రతి ఒక్కరిలో దేశభక్తిని నింపాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎందరో మహానుభావులు కృషి చేసి తమ ప్రాణాలను సైతం పనంగాపెట్టారని ఆ మహానాయకుల త్యాగాలను ఎన్నడూ విస్మరించరా దన్నారు. సంబందిత శాఖాధికారులు వారివారి శాఖల వారీగా చేయవల్సిన విధివిధానాలను అడిగి తెలుసుకొని ఎలా చేయాలో తగు సూచనలను చేశారు. కార్యక్రమంలో డివిజన్‌లోని అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

బెటాలియన్ ఉద్యోగుల సంక్షేమానికి కృషి



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న కమాండెంట్ రాజాకిశోర్‌బాబు

సిద్దవటం : 11వ బెటాలియన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబాలను ఆదుకునేందుకు అన్ని విధాల కృషిచేస్తున్నామని కమాండెంట్ రాజాకిషోర్‌బాబు పేర్కొన్నారు. బాకరాపేట సమీపంలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల కుటుంబాలను ఆదుకునేందుకు ఎంతో కృషి చేస్తున్నామని ఏఆర్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో గురునాధం కొంత కాలం కింద మృతి చెందాడు. ఆ మేరకు ప్రభుత్వం ఆయన కుటుంబానికి నిధి, భద్రత బీమా, పరిహారం బీమా, మొత్తం కలిపి 5లక్షల 24వేల రూపాయల చెక్కును స్థానిక బెటాలియన్‌లో గురునాధం భార్య రామసుబ్బలక్ష్మికి కమాండెంటు రాజాకిషోర్‌బాబు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉదయ్‌కుమార్ ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

విద్యా పరిరక్షణే యూటీఎఫ్ ధ్యేయం



యూటీఎఫ్‌జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజంపేట : విద్యా పరిరక్షణే ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ధ్యేయమని ఆసంఘ నేతలు పేర్కొన్నారు. సంఘం 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఎన్జీవో హోం ఆవరణలో యూటీఎఫ్ జెండాను ఆ సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ విద్యారంగాన్ని సమైక్య పరిచే లక్ష్యంతో 1974 ఆగస్టు 10వ తేదీన చెన్నుపాటి లక్షుమయ్య, వెంకటస్వామిల సారధ్యంలో యూటీఎఫ్ స్థాపించడం జరిగిందన్నారు. విద్య కార్పొరేటీకరణ వ్యతిరేకంగా ఉపాధ్యాయులను చైతన్య పరచడం, జరిగిందన్నారు. యూటీఎఫ్ నాయకులు హరిప్రసాద్, ప్రేమ్‌కుమార్, చంగల్‌రాజు, సుబ్బరాజు, వెంకటసుబ్బ య్య, నాగేంద్ర, సాంబశివరావు, మహ్మద్, రఫీ, నరసింహారాజు, ప్రతాప్, అన్వర్‌బాషా పాల్గొన్నారు.

రుణ ఇంటర్వ్యూలకు 276 మంది హాజరు



లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంకు అధికారులు

రాజంపేట టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం, సీఎం చంద్రబాబునాయుడు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం 2017-18 సంవత్సరానికి గానూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాపు రుణాల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 276 మంది హాజరయ్యారని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. గురువారం రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ, కాపు రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి సంబందిత శాఖ బ్యాంకుల ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటర్వ్యూలో పాల్గొన్న వారికి బ్యాంకు అధికారులు వారి సమస్యలను, వారి స్థితిగతులను పరిశీలించి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మొత్తంగా ఆన్‌లైన్‌లో 569మంది రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా అందులో ఇంటర్వ్యూలకు 276మంది హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

నందలూరు ఇన్‌చార్జి ఎంఈవోగా చెంగల్‌రెడ్డి

నందలూరు : మండల ఇన్‌చార్జి ఎంఈవోగా రాజంపేట ఎంఈవో చెంగల్‌రెడ్డి నియమితులయ్యారు. ఎంఈవో నాగస్వర్ణలత అనారోగ్య రీత్యా ఈ నెల 20 వరకు సెలవుపై వెళ్ళడంతో చెంగల్‌రెడ్డి కొనసాగనున్న ట్లు ఉపాధ్యాయనేత అశోక్‌కుమార్ తెలిపారు.

ఉపాధి హామీ రికార్డులు తనిఖీ



రాజంపేటలో ఉపాది హామీ పనులరికార్డులను పరిశీలిస్తున్న చీఫ్ కంట్రోలింగ్ ఆఫీసర్

రాజంపేట రూరల్ : మండల పరిధిలోని ఉపాధిహామీ పనులకు సంబందించిన రికార్డులను రాష్ట్ర చీఫ్ కంట్రోలింగ్ అధికారి జీఎస్ రవీంద్ర గురువారం పరిశీలించారు. సంవత్సర కాలంలో ఉపాధి హామీ ద్వారా జరిగిన పనులు, కూలీలకు చెల్లించిన కూలి వివరాలు కార్యాలయ రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపాధి జరుగుతున్న పనులపై ఏయే రికార్డులు ఏ విధంగా నమోదు చేయాలి, ప్రస్తుతం నమోదుచేసిన పుస్తకాల వల్ల తప్పులను సవరించాలని రాజంపేట ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు. ఉపాధి పనులను వేగవంతంతో చేయడంతో పాటు కూలీలకు సకాలంలో కూలి అందించాలని సూచిం చారు. కార్యక్రమంలో అడిషనల్ పీడీ సురేష్, ఎంపీడీవో బాలమునిస్వామి, రాజంపేట ఏపీవో దినకర్‌బాబు, మండల ఈసీ మీనాకుమారి, అడిషనల్ ఏపీడీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక, సండే మేగజైన్, నవ్య వీక్లి, ABN ఆంధ్రజ్యోతిలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
@ : 9985411193

రాయచోటిలో భారీ వర్షం

రెండు సంవత్సరాల తరువాత చెరువులు, కుంటల్లోకి నీళ్లు **వేరుశనగకు ప్రాణం**


ప్రవహిస్తున్న మాండవ్యనది


ఇళ్లలో చేరిన వర్షపు నీటిని తోడుతున్న మహిళలు


పంట కుంటల కళకళ


వర్షానికి కోతకు గురైన పొలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ గుణభూషన్‌రెడ్డి.

రాయచోటి/చిన్నమండెం

రాయచోటి ప్రాంతంలో బుధవారం రాత్రి భారీ వర్షం కురిసింది. కుండపోతను మరిపించేలా కురిసిన ఈ వర్షానికి రాత్రికి రాత్రే చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చి చేరింది. వాగులు, వంకలు ప్రవహించాయి. ఈ వర్షం వల్ల వేరుశగన పంటకు ప్రాణం వచ్చినట్టైంది. వివరాల్లోకి వెళితే..

మంగళవారం రాయచోటి ప్రాంతంలో ఓ మోస్తారు కురిసింది. అయితే బుధవారం తెల్లవారు జాము మూడు గంటల నుంచి భారీగా వాన పడింది. రాయచోటి మండలంలో 116.6 మిల్లీమీటర్లు, చిన్నమండెంలో 115.4 మిల్లీమీటర్లు, సంబేపల్లెలో 84.4 మిల్లీమీటర్ల వర్షం పడింది. దీంతో రాత్రికి రాత్రే చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చి చేరింది. చిన్నమండెం మండలంలో దేవగుడిపల్లె, మల్లూరు, చాకిబండ, వండాడి, దిగువగొట్టివీడు గ్రామాలలో భారీ వర్షం పడింది. చిన్నమండెం, కేశాపురం, బోనమల, సిపాలిమేరపల్లె గ్రామాలలో ఓ మోస్తారు వర్షం కురిసింది. దేవగుడిపల్లె, మల్లూరు గ్రామాలలో కురిసిన వానకు మాండవ్యా నది ప్రవహించింది. మండిపల్లె నాగిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోకి ఓ మోస్తారు వరద నీరు చేరింది. మండలంలో దాదాపు రెండు సంవత్సరాల తరువాత మాండవ్యా నది మళ్ళీ ప్రవహించింది. అదే విదంగా రాయచోటిలోని దాదాపు అన్ని గ్రామాలల్లోనూ జోరుగా వాన కురిసింది. శిబ్యాల చెరువులోకి నీళ్లు వచ్చాయి. దిగువ అబ్బవరం గ్రామంలో చెక్‌డ్యాం తెగి పొలాలపైకి నీళ్లు ప్రవహించాయి. ఇదే విధంగా మండల వ్యాప్తంగా చెరువుల్లోకి ఓ స్థాయిలో నీళ్లు వచ్చాయి. వీరబల్లిలో సైతం భారీగా వాన పడింది. ఓదివీడు గ్రామంలో టమోటా, వేరుశనగ పొలాలు నీటమునిగాయి. సుండుపల్లె, లక్కిరెడ్డిపల్లె మండలాల్లో సుమారు రెండు పదున్ల వర్షం పడింది. రామాపురం, గాలివీడు మండలాల్లో కొన్ని గ్రామాలలో చెప్పుకోతగ్గ స్థాయిలో వర్షం పడింది.

రైతుల హర్షం: ఈ వర్షానికి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ లెక్కల ప్రకారం జిల్లాలో ఖరీఫ్ సీజనులో 36700 హెక్టర్లకు పైనే వేరుశనగ సాగు కావాలి. అయితే ఇప్పటి వరకు కేవలం 8వేల హెక్టర్లలోపే వేరుశనగ సాగు అయింది. అందులో ఎక్కువ భాగం రాయచోటి ప్రాంతంలోనే ఉంది. అయితే వాన లేక ఈ పంట ఎండిపోతోంది. చాలా చోట్ల వేరుశనగ చెట్లు కూడా చనిపోయాయి. అయితే ఈ సమయంలో భారీ వర్షం పడడంతో వేరుశనగకు ప్రాణం వచ్చిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. టమోటా పంటకు కూడా ఈ వర్షం జీవం పోసిందనే రైతులు పేర్కొంటున్నారు. ఈ వర్షం వల్ల పశువులకు నీళ్ల, మేతకు ఇబ్బంది ఉండదని పేర్కొంటున్నారు. అదే విధంగా పల్లెల్లో మరో కొన్ని నెలల పాటు తాగునీటి సమస్య ఉండదని హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ భాగ్యమ్మ సమాచారం మేరకు.. రాయచోటి మండలం దిగువ అబ్బవరంలో చెక్‌డ్యాం తెగిపోయి దెబ్బతిన్న వేరుశనగ పంటను తాహసీల్దార్ గుణభూషణ్ రెడ్డి పరిశీలించారు. రైతును ఆదుకుంటామన్నారు.

మునిసిపాలిటీ అతలాకుతలం: బుధవారం కురిసిన వర్షానికి రాయచోటి పట్టణం అతలాకుతలం అయింది. చాలా చోట్ల మురుగునీళ్ల రోడ్డపై ప్రవహించాయి. రోడ్లు దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల ఇళ్లు కూలిపోయాయి. పట్టణంలోని 17వ వార్డులో ఆరుళ్ల సందు సమీపంలో ఉన్న ఇళ్లలోకి వర్షపునీళ్ల వచ్చాయి. ఇక్కడ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. అర్ధ రాత్రి ఒకసారిగా ఇళ్లలోకి నీళ్ల రావడంతో.. ఇబ్బందులు పడ్డామని స్థానికులు వాపోయారు. మురికినీటి కాలువలు ఆక్రమణకు గురి కావడంతో.. ఇళ్లలోకి నీళ్ల వచ్చాయని పేర్కొన్నారు. ఇదే వీధిలో ఉన్న నాగయ్య పూరిగుడిసె కూలిపోయింది. ఇంట్లోని సామానంత వర్షపునీటికి కొట్టుకుపోయింది. ఈ విషయం తెలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసాద్‌బాబు ఈ వీధిలో పర్యటించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని మునిసిపల్ కమీషనర్‌ను కోరారు. దీంతో ఈ వీధిలో మునిసిపల్ కమీషనర్ రాజు పర్యటించి.. ప్రజలతో మాట్లాడారు. తక్షణమే దెబ్బతిన్న రోడ్డు మరమ్మత్తు పనులు చేయించారు. పూడిపోయిన మురికినీటి కాలువల్లో పూడికి తీయించారు. ఇదే విధంగా పట్టణంలోని 2, 4 వార్డులలో మునిసిపల్ ఛైర్మన్ నసిబున్ ఖానమ్ పర్యటించారు. వీధుల్లోకి వచ్చిన మురుగును తొలగించాలని కమీషనర్‌ను ఆదేశించారు. ఆక్రమణకు గురైన కాలువలను గుర్తించి.. ఆక్రమణలు తొలగించాలని ప్రజలు మునిసిపల్ అధికారులను కోరుతున్నారు. కాలువలు ఆక్రమణకు గురికావడంతోనే.. మురుగు రోడ్డుపైకి వస్తోందని వాపోతున్నారు. ఏదిఏమైనా ఈ వర్షం ప్రజలల్లో హర్షం రేకెత్తించిందని చెప్పవచ్చు.

సంబేపల్లెలో 88.4 మి.మీ వర్షపాతం

సంబేపల్లె

మండల వ్యాప్తంగా పలు చోట్ల అక్కడక్కడ బుధవారం రాత్రి వర్షాలు కురిశాయి. సంబేపల్లెలో 88.4 మి.మీ వర్షపాతం నమోదైంది. దీంతో కొన్ని ప్రాంతాల్లో చెక్‌డ్యాంల్లో జలకళను సంతరించుకొన్నాయి. స్వార్థంతో పనుల కోసం కేపీ దేవలాలు మార్గంలో గురిగింజకుంట గ్రామం మల్లాయగుట్టపల్లె సమీపంలో అలుగు కొట్టడంతో వర్షపు నీరు వృధాగా సాగుతోంది. ఈ మార్గంలో రోడ్డు వర్షపు నీటితో మునిగింది. దీంతో ద్విచక్రవాహనాలు ఈ మార్గంలో రాకపోకలు ఇబ్బందిగా మారింది. చాలా రోజులుగా వర్షం పడకపోవడంతో ఖరీఫ్ కింద సాగుచేసిన వేరుశనగ ఎండుముఖం పట్టింది. వర్షం పడడంతో పంటకు ఊరిపి పోసినట్లు అయ్యిందంటున్నారు. రైతులు ఈ వర్షంతో పంటలు మళ్లీ పచ్చబడ్డాయి.

ఇళ్లల్లో చేరిన వర్షపు నీరు

చిన్నమండెం

మండలంలోని దేవగుడిపల్లె కుర్వపల్లెలో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుర్వపల్లెలో నిర్మించిన సిమెంటు రోడ్డు ఇళ్ల కన్నా ఎత్తుగా వేశారు. వర్షపు నీరు పోవడానికి మార్గం లేకపోవడం, ఉన్న మురికికాలువ పూడిపోవడంతో నీళ్ల ఇళ్లల్లోకి చేరాయి. తమ ఇంటిలోకి నీరు వస్తున్నాయంటూ ఒకరికొకరు నీళ్ల రాకుండా అడ్డువేయడంతో పెద్ద మడుగులా తయారైంది. ఘర్షణ వాతావరణం నెలకొంది. చేసేది లేక నీరు ఎత్తిపోశారు

మినీ లోకం



పంటకు ప్రాణం

కడప, సెవెన్‌రోడ్స్

రెండు రోజులుగా జిల్లాలో కురిసిన ఓ మోస్తరు వర్షం ఇప్పటికే సాగు చేసిన, సాగు చేయనున్న పంటలకు ప్రాణంగా మారింది. రెండు రోజుల్లో జిల్లావ్యాప్తంగా 16.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. కడప డివిజన్‌లో 30.9 మి.మీ. వర్షపాతం నమోదు కాగా రాయచోటి మండలంలో అత్యధికంగా 116.6 వర్షపాతం నమోదైంది. రాజంపేట డివిజన్‌లో 14.4 మి.మీ. వర్షపాతం నమోదైతే పెనగలూరు మండలంలో అధికంగా51.4 మి.మీ., జమ్మలమడుగు డివిజన్‌లో కేవలం 2.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. కాగా రాజుపాలెం మండలంలో మాత్రం 5.2 మి.మీ. వర్షం కురిసింది.

పంటలకు ఊపిరి

మూడు నెలల పాటు వాన చినుకు లేక అల్లాడిపోతున్న రైతులు బోర్ల కిందనో, బావుల కిందో కొన్ని పైర్లను సాగుచేశారు. కాగా బుధ, గురువారాల్లో జిల్లాలో వర్షం కురవడంతో ఇప్పటికే సాగుచేసిన వేరుశనగ, టమోట, వరి, నువ్వు, పసుపు పంటలకు ఊపిరిగా మారింది. వర్షాధార ఎర్రరేగడి, నల్లరేగడి నేలల్లో సాగుచేసే కంది, ఉలవ, సజ్జ, కొర్ర, మినుము పంటలకు కూడా ఈ వర్షం ఎంతో ఉపయోగకరంగా వుంటుందని శాస్త్రవేత్త అంకయ్య చెప్పుకొస్తున్నారు. అంతేకాక అరటి సహా ఉద్యానవన పంటలకు కూడా ఈ వర్షాలు ప్రయోజనం చేకూర్చనున్నాయి. ఏది ఏమైనా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు రైతులకు ఒకింత ఊరటనిస్తున్నాయి.

వర్షపాతం వివరాలిలా ...

జిల్లాలో 16.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. కాగా కడప డివిజన్‌లోని రాయచోటి మండలంలో అత్యధికంగా 116.6 మి.మీ, రాజంపేట డివిజన్‌లో అధికంగా పెనగలూరు మండలం 51.4, జమ్మలమడుగు డివిజన్ రాజుపాలెంలో 5.2 మిమీ వర్షపాతం నమోదైంది. కాగా కడప డివిజన్‌లోని చిన్నమండెం మండలంలో 115.4, సంబేపల్లెలో 88.4, వీరబల్లిలో 62, టిసుండుపల్లెలో 58.2, రాజంపేట డివిజన్‌లో రాజంపేటలో 49.2, పుల్లంపేట 43.6, జమ్మలమడుగు డివిజన్‌లోని రాజుపాలెం మండలంలో 5.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కాగా పులివెందుల, లింగాల, తొండూరు, సింహాద్రిపురం, మైలవరం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, అట్లూరు, సిద్దవటం, కలసపాడు, గోపవరం, బద్వేల్, బి.కోడూరు, వీఎన్‌పల్లె, కమలాపురం, ఖాజీపేట, వల్లూరు మండలాల్లో వర్షపాతం నమోదు కాకపోవడం గమనార్హం.

గృహ నిర్మాణం పేరుతో వసూళ్లు

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్

గండికోట పరిహారం పంపిణీలో అక్రమాలకు తెరలేపిన ఆ రెవెన్యూ అధికారి రియల్ ఎస్టేట్‌తో పేరుతో తన శాఖలోని ఉద్యోగులను కూడా వదలకుండా దోపిడీ సాగించినట్లు విమర్శలు వస్తున్నాయి. రెవెన్యూ శాఖలోని గ్రామ సేవకులు మొదలు తహసీల్దార్ల వరకు అందరికి సొంత ఇళ్లు కట్టిస్తామని ఆశ చూపి వారి సభ్యత్వ రుసుం పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లు సాగించినట్లు విమర్శలున్నాయి. ఇక్కడ అధికారంలో ఉన్నంత వరకు ఆయన జులుంకు బయపడి మిన్నకుండిన బాధితులు ఇప్పుడు గోడు వెల్లబోసుకుంటున్నారు. ఆ అధికారి గత సంవత్సరం మొదట్లో ప్రొద్దుటూరు సమీపంలోని ఓ రిసార్ట్‌లో రెవెన్యూ ఉద్యోగులతో ప్రైవేటు సమావేశం జరిపారు. ఈ సమావేశానికి వీఆర్‌ఏ మొదలు తహసీల్దార్ల వరకు వివిధ కేడర్ల వారంతా హాజరయ్యారు. ఆ రోజే ఓ రెవెన్యూ అధికారి కుమార్తె వివాహం ప్రొద్దుటూరులో జరగడంతో అక్కడికి వచ్చిన వారంతా ఈ సమావేశానికి వచ్చారు. వారందరి నుంచి రెవెన్యూ ఉద్యోగుల గృహ నిర్మాణ సంఘం పేరుతో ప్రాథమిక సభ్యత్వ రుసుం కింద వసూలు చేశారు. ప్రొద్దుటూరు మండలం బొల్లవరం రెవెన్యూ గ్రామం పరిధిలోని సర్వే నంబర్లలోని ప్రొద్దుటూరు - జమ్మలమడుగు రోడ్డులోని 22 ఎకరాల భూములను చూపించినట్లు ఉద్యోగులు చెబుతున్నారు. ఆ భూములను వ్యవసాయ భూముల నుంచి వ్యవసాయేతర భూములుగా మార్పించినట్లు చెబుతున్నారు. సభ్యత్వం తీసుకున్నవారందరికి ప్లాట్లు కేటాయించి ఇళ్లు నిర్మిస్తామని ఆశ పెట్టినట్లు చెబుతున్నారు. ఆ భూమిని అభివృద్ధి చేసేందుకు... ప్లాట్లు వేయడానికి వీలుగా ప్రైవేటు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. అలాగే ఆ సమావేశంలో వారిని కూడా పరిచయం చేసినట్లు చెబుతున్నారు. తర్వాత జిల్లాలోని, ఇతర డివిజన్లలోని ఉద్యోగులతోనూ సభ్యత్వ రుసుం వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థలానికి సైతం కంతుల కింద కొందరి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. రశీదులు సైతం బాధితులు చూపిస్తున్నారు. ఆ రశీదుల్లో సంఘం రిజిస్ట్రేషన్ నంబరు లేదు. డబ్బులు వసూలు చేసి 18 నెలలు దాటినా ఇంతవరకు ఎటువంటి జవాబు లేదని బాదితులు వాపోతున్నారు. గండికోట ముంపువాసుల పరిహారం పంపిణీలో అక్రమాల్లో ఆయన పాత్ర బయటపడడంతో ఆ అధికారిని జిల్లా నుంచి సాగనంపారు. దీంతో గృహ నిర్మాణ సంఘం పేరుతో వసూలు చేసిన సొమ్మును రాబట్టుకోవడంపై బాధితులు ఆందోళన చెందుతున్నారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలనే ఆలోచనలో ఉన్నారు.

రెండో ఖాతా తెరిచారు

కడప, ఆంధ్రజ్యోతి

గండికోట ముంపు పరిహారంలో పీకల్లోతు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆ అధికారి వ్యవహారంలో తవ్వేకొద్దీ మరిన్ని వివరాలు వెలుగుచూస్తున్నాయి. పరిహారం పంపిణీలో బాధ్యతారహితంగా వ్యవహరించడంతో చర్యలకు గురైన ఆ అధికారి ఇసుకలోనూ చేతివాటం ప్రదర్శించారన్న ఆరోపణలు వచ్చాయి. ఒకే బ్యాంకులో రెండో ఖాతా తెరిచి ఆ ఖాతా ద్వారా ఇసుక సొమ్ము ఆరగించినట్లు ఆరోపణలు రావడంతో జిల్లా అధికారులు విచారణకు ఆదేశించారు. ఈ మేరకు నలుగురితో కూడిన విచారణ బృందం మూడురోజులుగా విచారణ చేపట్టింది. జమ్మలమడుగు డివిజన్‌లో ఇసుక అపరాధ రుసుం, ఇందుకు సంబంధించిన అధికారి ఖాతాలపై వివరాలు సేకరిస్తోంది. జమ్మలమడుగు సిండికేట్ బ్యాంకులో అక్రమాలకు పాల్పడిన ఆ అధికారి రెండు ఖాతాలు తెరవడం, ఒక ఖాతాలో అపరాధ రుసుంకు సంబంధించిన కొన్ని డీడీలతో పాటు మామూళ్లు కూడా అందులో జమ చేయించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఖాతాలో సుమారు రూ.39 లక్షల నిధులు జమ అయినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి ఒకేసారి రూ.16 లక్షలు డ్రా చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన మొత్తంలో కూడా రూ.10 వేలు లోపుగా ఖాతాలో వుంచి మిగతా మొత్తాన్ని కూడా డ్రా చేసినట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు సమాచారం. ఈ ఆరోపణలపై నిగ్గు తేల్చేందుకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. జిల్లా పంచాయతీ అధికారి, ముఖ్య ప్రణాళికాధికారి, మెప్మా పీడీతో పాటు ఎర్రగుంట్ల ఏడీని విచారణకు నియమించారు. ఈ మేరకు విచారణ చేపట్టిన వీరు జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలో రికార్డులను సేకరిస్తున్నారు. అలాగే బ్యాంకులకు సంబంధించిన ఖాతాల వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. రెండు, మూడురోజుల్లో ఈ విచారణ పూర్తికానున్నట్లు సమాచారం.

సమాజంలో ఉండే అర్హత కూడా జగన్‌కు లేదు

సోషల్ మీడియాను కూడా నాశనం చేసే కుట్రదారుడు జగన్ : టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసు



చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ చేస్తున్న వాసు

కడప, సెవెన్‌రోడ్స్ : జగన్ మానసిక స్థితి రోజు రోజుకు దిగజారిపోతోందని, ముఖ్యమంత్రి కాలర్ పట్టుకుంటానంటూ ఒకసారి..చెప్పుతో కొట్టండని మరోసారి..చెప్పుకొస్తున్న జగన్ ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రిని కాల్చి చంపండి అని చెబుతున్నాడని, ఇలాగే వదిలేస్తే ఉన్మాదిలా తయారై ప్రజలను, చివరకు కుటుంబ సభ్యులను కూడా బలి తీసుకునే ప్రమాదం ఉందని, ఇటువంటి వ్యక్తికి రాజకీయాల్లోనే కాక సమాజంలో కూడా ఉండే అర్హత లేదని వెంటనే ఆయన కుటుంబ సభ్యులు స్పందించి మానసిక వైద్యం చేయించాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు) అన్నారు. ఆయన గురువారం టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అరాచకం, అశాంతి సృష్టించడం జగన్ నైజమని, అందుకే చట్టాన్ని అతిక్రమించి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. పులివెందులకు నీళ్లు ఇచ్చినందుకా..రైతు, డ్వాక్రా రుణమాఫీ చేసినందుకా..పింఛన్‌లు ఐదు రెట్లు పెంచినందుకా..రాయలసీమకు క్రిష్ణా జలాలను తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నందుకా..మరి ఎందుకు ముఖ్యమంత్రిని కాల్చిచంపాలో చర్చకు వచ్చి వివరించాలని డిమాండ్ చేశారు. ఆయన తండ్రి వైఎస్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వున్న చంద్రబాబును అవహేళన చేసినా ఆయన ఒక్కరోజు, ఒక్క నిముషం కూడా సంయమనం వీడలేదని అంతటి పరిపూర్ణ వ్యక్తిత్వంతో ముందుకు వెళ్లారన్నారు. అయితే రాష్ట్రప్రజల దురదృష్టం కొద్దీ ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా వున్న జగన్ అనుక్షణం చంద్రబాబును తొలగించే కుట్రలు తప్ప మరొకటి చేయకుండా ఆ మేరకు బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. మంగలిక్రిష్ణ, సూరి, మొద్దుశ్రీను, భానుకిరణ్ లాంటి హంతక ముఠా మధ్య తిరిగిన జగన్‌కు అంతకంటే మంచి గుణం ఉంటుందనుకోవడం కూడా అత్యాశ అవుతుందని ఎద్దేవా చేశారు. బిల్‌క్లింటన్, బిల్‌గేట్స్ లాంటి దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించిన ఘనత చంద్రబాబుదేనని అటువంటి ఆయనను కాల్చి చంపమని జగన్ పిలుపు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. చివరకు సలహాల పేరుతో కొనుగోలు చేసిన ప్రశాంత్‌కిశోర్‌తో కలిసి సోషల్ మీడియాను కూడా అభాసుపాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జగన్ కుటుంబ సభ్యులు స్పందించి మానసిక వైద్యపరీక్షలు చేసి వైద్యసహాయం అందించకపోతే ఆయన ఉన్మాదిలా ఉగ్రవాదిలా మారతారని జోష్యం చెప్పారు. సమావేశంలో టీడీపీ నగర కమిటీ అధ్యక్షుడు జిలానీబాష, ప్రధాన కార్యదర్శి వికాస్ హరిక్రిష్ణ, కార్యాలయ కార్యదర్శి వెంకటశివారెడ్డి, రిమ్స్ ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ ఛైర్మన్ మురళీధర్ రెడ్డి, టీడీపీ నేతలు పార్థసారధి రెడ్డి, బాలకొండయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ ఛార్జిషీటు పోస్టర్ ఆవిష్కరణ: జగన్‌పై సీబీఐ నమోదు చేసిన ఛార్జిషీటు వివరాలకు సంబంధించి పోస్టర్‌ను వాసు ఆవిష్కరించారు. అనంతరం వేమారెడ్డి, శివారెడ్డిలు ట్రాఫిక్ సమస్యలపై ప్రజలలో అవగాహన తెచ్చేందుకు నిర్మిస్తున్న షార్ట్‌ఫిల్మ్ నేనుతప్పుచేశానుకు సంబంధించి పోస్టర్‌ను విడుదల చేశారు.

చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ : సాధారణ మరణం చెందిన 5 మందికి చంద్రన్న బీమా పథకం కింద ఒక్కొక్కరికి రూ.30 వేలు చొప్పున చెక్కులు ఆయన పంపిణీ చేశారు. పి.ఓబయ్య, కె.మహమ్మద్‌షరీఫ్, షేక్ ఫిర్దోస్, జయలక్ష్మి, వెంకటసుబ్బయ్యల కుటుంబ సభ్యులకు ఈ చెక్కులను అందజేశారు.

మారుమూల గ్రామానికి రోడ్డు వేయిస్తాం : కలెక్టర్


రాజంపేట రూరల్ : ఎంత మంది అధికారులు మారినా, ఎంతమంది ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు అందించినా సాక్షాత్తు అప్పటి అటవీ శాఖ మంత్రి అనుమతులు ఇచ్చినా మోక్షం రాని ఏకిరిపల్లె రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం కలిగే రోజులు వచ్చాయి. కలెక్టర్ బాబూరావునాయుడు గురువారం ఏకిరిపల్లెను సందర్శించారు. రోడ్డు మార్గాన నడుస్తూ అడవిలో దాదాపు 5 కిలోమీటర్ల మేర రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు. ఇందులో 1.20 కిలోమీటర్ల రోడ్డు మార్గం అటవీ ప్రాంతంలో వేయాల్సి ఉండగా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. గతంలో ఈ రోడ్డు పనులకు సంబంధించిన పూర్తి నివేదికలను పంచాయతీరాజ్ అధికారులు ఇప్పటికే పంపారు. ఎమ్మెల్యే, మంత్రి ఈ రోడ్డుపై ప్రత్యేక దృష్టి సారించడంతో ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అనుమతుల కోసం కలెక్టర్‌కు నివేదిక పంపారు. అటవీ శాఖకు ఈ రోడ్డుకు ఇచ్చే భూమికి బదులు మరొక చోట భూమి కూడా కేటాయించడం జరిగిందని రెవెన్యూ అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పూర్తి నివేదికలను పరిశీలించి ఈ గ్రామానికి పూర్తి స్థాయి రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ప్రజలకు మెరుగైన రోడ్డు సౌకర్యం అందించే రోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ శిరీష, వీఆర్వోలు మధు, కాంట్రాక్టర్ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అటవీ రోడ్డులో నడుచుకుంటూ వెళుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు



కడప - రవి & రమేష్
ప్రొద్దుటూరు - కళ్యాణ్ & ఆరవేటి
కోడూరు - లవ
రాజంపేట - సుదర్శన్
పులివెందుల - సుజాత
రాయచోటి - గౌతమి
వేంపల్లి - తిరుమల
పోరుమామిళ్ళ -దేశాయి
యర్రగుంట్ల - ఎస్.ఎస్.వి.
బద్వేల్ - శేఖర్
జమ్మలమడుగు - సాయిరాం
మైదుకూరు - భరత్
దువ్వూరు - రాయల్
కమలాపురం- ప్రదీప్



టీచర్లు కావలెను

Win Defence Academy, Kadapa నందు 10th Std, Maths, Science, G.K. బోధించుటకు P/F టైం మరియు PET వెంటనే కావలెను. సంప్రః సెల్: 9949577409, 8499868703. AJC-397132

CHANGE OF NAME

I, SANGARAJU GOPALARAJU (Old Name), S/o S.Siddiraju, R/c at D.No. 4-103, Chandrajugaripalli, Madithadu, T.Sundupalli, YSR Dist., A.P., My name changed as SANGARAJU GOPAL RAJU. Passport No. G4280873

రియల్ ఎస్టేట్

➾ CRDA పరిధిలో గుంటూరు జిల్లాలో సీడ్ క్యాపిటల్‌కు అతి చేరువలో L.P.No తో మీ పెట్టుబడి త్వరగా రెట్టింపు అయ్యే ఇళ్ళ స్థలాలు కొరకు సంప్రః 9848110359, 9160604648 AJG-400460

[illegible]

AJT - 5050

మీ వ్యాపార అత్యధిక ప్రచారం కోసం ఏకైక మార్గం క్లాసిఫైడ్ లైన్స్

ఇల్లు అమ్మబడును

SBI C.S.P ప్రాపర్టీస్, కడపనగరంలో వివిధ ప్రాంతంలో ఇల్లులు అమ్మకంనకు కలవు. 1)సాయిపేటలో 2 సెంట్ల ఇల్లు ఉత్తరముఖం డబుల్ బెడ్‌రూం 27 లక్షలు, 2)సాయిపేట సాయిబాబా గుడి సమీపంలో దక్షిణం ముఖం డబుల్ బెడ్‌రూం 30 లక్షలు, 3)అల్మాస్‌పేట మెయిన్‌రోడ్ కమర్షియల్ బిల్డింగ్ 1 సెంటు (400 S.F.T) 40 లక్షలు, 4)ద్వారకానగర్ 6 సెంట్లు స్థలం+ ఇల్లు 95 లక్షలు, 5)ఆలంఖాన్‌పల్లె మెయిన్‌రోడ్ సమీపంలో 3 సెంట్లు ఇల్లు తూర్పు ముఖం (G+1)-26 లక్షలు, 6)సాయిప్రతాప్ నగర్ అవదూత టెంపుల్ దగ్గర 2 సెంట్లు తూర్పు ముఖం- 22 లక్షలు, 8)చిన్నచౌక్ నెహ్రూనగర్ ప్రక్కన విద్యుత్‌నగర్‌లో తూర్పు ముఖం 3సెంట్ల ఇల్లు-26 లక్షలు, లోన్ సౌకర్యం కలదు, SBI CSP యర్రముక్కపల్లి, P.F ఆఫీస్ ఎదురుగా, కడప, సెల్: 9703749611, 9866438080. AJC-397447

ఉద్యోగావకాశాలు

➾ **Good chance** for unemployees & Retd. Employees for unlimited earning with salary, commission + gifts. Contact : 9848110359, 9160604648 AJG-400461

LOANS

● అపరిమిత రుణాలు!!! ఆస్తిపై విద్యార్థులకు, రైతులకు, కొత్తవ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంక్ తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. UNLIMITED FINANCIAL LTD. ఫోన్: 8054949494, 8054959595. AJH-277

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్



[illegible]: 9985402134, 9985402027, [illegible]: 9985402134, [illegible]: 9985921354, [illegible]: 9985401296, [illegible]: 9985411193, [illegible]: 9985411193, [illegible]: 9985921378, [illegible]: 9985401296, [illegible]: 9985921375, [illegible]: 9985401279.


ఉపాధ్యాయుడైన జిల్లా రథసారథి..



విద్యార్థుల మధ్యలో కూర్చొని విద్యార్థులను ప్రశ్నలు అడుగుతున్న జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు

రాజంపేట రూరల్

రాజంపేట మండలం మందపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బాబురావునాయుడు గురువారం అకస్మికంగా తనిఖీచేశారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠ్యాంశాలను కలెక్టర్ స్వయంగా బోధించారు. బోర్డుపై చాక్‌పీస్ తీసుకొని స్వయంగా పాఠ్యాంశాలు బోధించడంతో ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న పాఠ్యాంశాలపై విద్యార్థులను పరీక్షించగా కొందరు సరైన సమాధానాలు చెప్పగా మరికొందరు తడబడటంతో పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారన్న చులకన భావం లేకుండా కార్పొరేట్ విద్యార్థులకు తీసిపోని విధంగా విద్యనందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అదేవిధంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ ఉపాధ్యాయులపై అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలలో పచ్చదనాన్ని పెంపొందించి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించినపుడే విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో అందించే విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులకు సూచించారు.



చాక్‌పీస్ తీసుకొని విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ..

అందని ల్యాప్‌టాప్‌లు

ఒంగోలు ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు



మంచాలు లేకపోవడంతో హాస్టల్ గదిలో నేలపై పరుపులను పరిచిన దృశ్యం

హాస్టల్ గదుల్లో సమకూరని వసతులు

ఒంగోలు ట్రిపుల్ఐటీకి సంబంధించిన హాస్టల్ గదుల్లో పూర్తిస్థాయిలో వసతులను సమకూర్చ లేదు. ప్రస్తుతం గదుల్లో మంచాలను, బెడ్లను ఏర్పాటుచేసి చిన్నచిన్న మరమ్మతు పనులను పూర్తిచేసే పనిలోనే ఉన్నారు. ప్రత్యేక హాల్ రూముల్లో విద్యార్థులు ప్రస్తుతం బసచేస్తు న్నారు. ఒక్కచోటే 20 నుంచి 24 మంది విద్యా ర్థులు ఉంటున్నారు. బెడ్లు వచ్చాయి, మంచా లను ఇంకా హాస్టల్ గదుల్లో వేయకపోవడంతో బెడ్లను నేలపైనే వేసుకొని పడుకుంటున్నారు. వీటన్నిటిపై త్వరితగతిన చర్యలు చేపట్టి ఒంగోలు ట్రిపుల్ఐటీలో ఎలాంటి ఇబ్బంది ఉండదు అన్న భరోసాను విద్యార్థులకు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





ఇడుపులపాయ ట్రీపుల్ ఐటీలో ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్



ల్యాప్‌టాప్‌లు లేకుండా తరగతి గదిలో కూర్చున్న ఒంగోలు ట్రిపుల్ఐటీ మొదటి సంవత్సరం విద్యార్థులు

వేంపల్లె

రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఒంగోలు ట్రిపుల్ఐటీ కొనసాగుతోంది. గత ఏడాది కొత్తగా

విద్యార్థులకు అందని ల్యాప్‌టాప్‌లు

ట్రిపుల్ఐటీ అంటేనే ల్యాప్‌టాప్ ద్వారా విద్యనభ్యసించాలని పదేపదే అధికారులు చెబుతుంటారు. కానీ ఒంగోలు ట్రిపుల్ఐటీలో పీయూసీ మొదటి సంవత్సరం వేయిమంది, రెండవ సంవత్సరం వేయి మంది విద్యార్థులుండగా, రెండవ సంవత్సరం విద్యార్థులకు మాత్రమే ప్రస్తుతం ల్యాప్‌టాప్‌లు అందుబాటులో ఉన్నాయి. కొత్తగా చేరిన విద్యార్థులకు ఇప్పటికీ ల్యాప్‌ట్యాప్‌లివ్వలేదు. పక్కనే ఉన్న ఇడుపులపాయ ట్రిపుల్ఐటీలో ఆరువేల మంది విద్యార్థులు చదువుతుండగా అందరికి ల్యాప్‌టాప్‌లను అందించారు. కానీ ఒంగోలు ట్రిపుల్ఐటీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయం తెలిసిన విద్యార్థుల తల్లిదండ్రులు కొత్తగా ఏర్పాటైన కొత్త ట్రిపుల్ఐటీకి ముందే ల్యాప్‌టాప్‌లు ఇవ్వాల్సి ఉంది. జాప్యం జరగడంపై కొంత ఆలోచనలో పడుతున్నారు. అయితే ల్యాప్‌టాప్‌లను కొనుగోలు చేసేందుకు ఒంగోలు అధికారులు టెండర్లు పిలిచినప్పటికీ సాంకేతిక కారణాల వలన వాయిదా పడినట్టు తెలుస్తోంది. ఈ కారణంగా విద్యార్థులకు కొత్త ల్యాప్‌టాప్‌లను అందించ లేకపోయినట్లు తెలిసింది. మళ్లీ శ్రీకాకుళం ట్రిపుల్ఐటీ ద్వారా టెండర్లు పిలిచామని, ప్రక్రియ పూర్తిచేసి ల్యాప్‌టాప్‌లను కొనుగోలు చేసి విద్యార్థులకు అందిస్తామని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రక్రియను వీలైనంత వేగవంతం చేసి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించాల్సిన అవసరం ఉంది.

పూర్తిస్థాయిలో సమకూరని వసతులు

అధ్యాకుల కొరత తీర్చేందుకు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్వ్యూలు

మంజూరైనప్పటికీ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలోని పాత క్యాంపస్‌లో ఒంగోలు ట్రిపుల్ఐటీని నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఒంగోలు ట్రిపుల్ఐటీలో 2వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కొత్తగా ఏర్పాటైన ట్రిపుల్ ఐటీ కావడంతో విద్యార్థులకు పూర్తి స్థాయిలో వసతులు సమకూరలేదు. ఇప్పుడిప్పుడే ఏర్పాట్లు చేస్తున్నారు. జూలై నెలలోనే అన్ని ఏర్పాట్లు చేయాలని డైరెక్టర్ విశ్వనాథరెడ్డి చర్యలు చేపట్టినప్పటికి పలు కారణాల వలన ఆచరణలో జాప్యం జరుగుతూ వస్తోంది.

పూర్తిస్థాయిలో భర్తీకాని అధ్యాపక పోస్టులు

ఒంగోలు ట్రిపుల్ఐటీకి సంబంధించి అధ్యా పకులను పూర్తిస్థాయిలో భర్తీచేయలేదు. 130 మంది అధ్యాపకులను భర్తీచేసేందుకు నోటిఫికేషన్ జారీచేసి చర్యలు చేపట్టారు. అయితే కోర్టు సమస్య వలన అధ్యాపకుల పోస్టుల భర్తీ నిలిచిపోయింది. ప్రత్యామ్నాయంగా గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలనుకున్న ఒంగోలు అధికారులు వాటిని పూర్తి స్థాయిలో భర్తీచేయలేదు. 60 మందిని మాత్రమే తీసుకున్నట్టు తెలుస్తోంది. దీనితో ప్రస్తుతమున్న విద్యార్థులకు చదువుచెప్పాలంటే అధ్యాపకుల కొరతతో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఇడుపులపాయ ట్రిపుల్ఐటీలో 3,4 సంవత్సరాలు చదువుతున్న విద్యార్థులను గెస్ట్‌ఫ్యాకల్టీగా తీసుకోవాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పూర్తి స్థాయిలో అధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో కొంత ఆందోళన కలుగుతోంది.



అన్ని చర్యలు తీసుకుంటున్నాం

మెహబూబ్ జిలాని, ఏఓ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ

ఒంగోలు ట్రిపుల్ఐటీలో విద్యార్థులకు అవసరమైన వసతులను కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. హాస్టల్ గదుల్లో పూర్తి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇక ల్యాప్‌టాప్‌లు అందించ డంలో కొన్ని సాంకేతిక కారణాల వలన జాప్యం జరిగింది. నెలలోపు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను అందించేందుకు టెండర్ ప్రక్రియను కొనసాగిస్తున్నాం. కొత్త ట్రిపుల్ఐటీ అయినందున త్వరితగతిన పనులు చేయిస్తున్నప్పటికి సమయాభావం వలన పూర్తికాలేక పోతున్నాయి. ప్రత్యామ్నయంగా వారంలో విద్యార్థులకు ట్యాబ్‌లను అందించే ఏర్పాట్లు చేస్తున్నాం.

మహదానందభరితం.. ఒంటిమిట్ట రామయ్య దర్శనం

అనిల్‌కుమార్ సింఘాల్, టీటీడీ ఈవో



విలేకరులతో మాట్లాడుతున్న టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, చిత్రంలో జేఈవో పోలా భాస్కర్

ఒంటిమిట్ట

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్ట కోదండరామయ్యను దర్శించుకోవడం మహాభాగ్యమని టీటీడీ ఈవో అనిల్ కుమార్‌సింఘాల్ అభిప్రాయపడ్డారు. గురువారం మధ్యాహ్నం కోదండరామస్వామి ఆలయాన్ని సందర్శించు కున్న టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో పోలా భాస్కర్‌లకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగ తం పలికి ఆలయ మర్యాదలు చేశారు. ముందుగా వారు బలిపీఠానికి నమస్కరించి ఏకశిలా రామున్ని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీక రించి ఆలయ సంప్రదాయాలను, పూజా కైంకర్యాల గురించి అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా కోవెలకు వచ్చే యాత్రికులకు మంచినీరు, భోజ నం, టాయిలెట్లు, లైటింగ్ సిస్టమ్, బస చేసేందుకు వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, సీసీ కెమె రాలు ఆలయంలో పని చేయడం లేదని, కబ్జాకు గురైన రామయ్య భూములపై విచారణ జరి పించాలని రాష్ట్ర కల్లుగీత కార్మిక సంస్థ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, మండల బీజేపీ అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డిలు ఈవో దృష్టికి తెచ్చారు. అలాగే టీటీడీ డిప్యూటీ ఈవో సుబ్ర హ్మణ్యం, ఆలయ పర్యవేక్షకుడు లక్ష్మీనాగరాజులు అందు బాటులో ఉండటం లేదని, భక్తుల సమస్యలను పట్టించు కోవడం లేదని కూడా ఈవో దృష్టికి ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై ఈవో స్పందిస్తూ సమస్యలను, ఫిర్యాదులను విచారించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోదండరాముడు వెలసిన ఒంటి మిట్ట పవిత్ర స్థలమని, తాను టీటీడీ ఈవోగా బాధ్య తలు చేపట్టిన తరువాత మొదటిసారిగా ఒంటిమిట్టకు వచ్చి కోదండ రామయ్యను దర్శించుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ఇక్కడి ఆలయ విశిష్టత, చారి త్రక నేపథ్యం గొప్పగా ఉందని ప్రశంసించారు. రానున్న రోజుల్లో ఆలయానికి వచ్చే భక్తులు, యాత్రికులకు వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. వీరివెంట టీటీడీ చీఫ్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఇలు రాములు, వెంకటేశ్వర్లు, డీఎఫ్‌వో శివరామ ప్రసాద్, టీటీడీ ఎస్టేట్ అధికారిణి గౌతమి, ఇ.ఇ కృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు ఎం.నందకిషోర్‌రెడ్డి, బొబ్బిలి రాయు డులతో పాటు టీటీడీ అధికారులు పాల్గొన్నారు.



కోదండరామాలయంలో ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో పోలా భాస్కర్‌లకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

ముంచెత్తిన వాన

- నీటమునిగిన పంటలు
- నిండిన చెరువులు
- ఉధృతంగా ప్రవహిస్తున్న మాండవ్యనది

రామాపురంలో 42 మి.మీ వర్షపాతం

రెండు రోజులుగా వర్షాలు.. కుంటలు, చెరువుల్లోకి నీరు

రామాపురం

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో బండపల్లె పంచాయతీ పొత్తుకూరుపల్లె సమీపంలో గల చెరువు నిండి అలుగు పారుతోంది. అలాగే అదే గ్రామంలో కుంటలు కావలి కుంట, ఎర్రకుంట జలకళ సంతరించుకున్నాయి. గత రెండు రోజులుగా పొత్తుకూరుపల్లె ఎగువ ప్రాం తాల్లో వర్షం బాగా పడడంతో చెరువు, కుంటలు నిండిపోయాయి. దీంతో గ్రామంలో వరి సాగు చేయడానికి నారు పోసుకునే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. రామాపురంలో గత రెండు రోజులుగా 42 మి.మీ వర్షపాతం నమోదైంది. వేరుశనగ పంటలతో పాటు ఇతరత్రా పంటలు పశుగ్రాసం, పశువుల మేత కొంత మేలు జరిగిందన్నారు. కాగా మండల వ్యాప్తంగా ఇదే వర్షపాతం నమోదు కాలేదని కొందరు రైతులు వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో కుంటలు, చెరువుల్లోకి కొద్దిగానైనా నీరు రాకపోవడంతో కొంత మోదం, కొంత ఖేదం అన్న చందంగా మారిందంటున్నారు. వర్షాలు నిలకడగా కురుస్తాయనే భరోసా లేకపోవడంతో రైతులు ఇతర పంటలు సాగు చేయడానికి జంకుతున్నారు.



అలుగు పారుతున్న పొత్తుకూరుపల్లె చెరువు

వీరబల్లి

మండలంలో విస్తారంగా కురిసిన వర్షం వల్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే కొన్నిచోట్ల పంట పొలాల్లోకి నీరు చేరడంతో రైతులు నష్టపోయారు. చెరువులు, కుంటలు, వంకల్లోకి నీరు చేరడం పట్ల రైతులు ఆనందపడుతున్నా నష్టపోయిన రైతులు మాత్రం లబోదిబోమంటున్నారు. ప్రజల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. బుధవారం అర్థరాత్రి నుంచి గురువారం ఉదయం వరకు కురిసిన వర్షం కారణంగా మండలంలోని 65 మి.మీ వర్షపాతం నమోదైంది. అంతకుముందు మంగళవారం రాత్రి 50 మి.మీ వర్షపాతం కురిసింది. దీంతో మండలంలో చెరువులు, కుంటలు చాలా వరకు నిండాయి. మాండవ్యనది ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులు కురిసిన వర్షానికే మాండవ్యనది ప్రవహించడం పదేళ్లలో ఎప్పుడూ చూడలేదని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే పలు గ్రామాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడం, వేరుశనగ, కూరగాయల తోటలు తదితర పంటలు నీట మునగడంతో రైతులు నష్టపోయారు.

నీటి మునిగిన పొలాలు

మట్లి గ్రామం నేరేడు చెరువు కింద భూముల్లో రైతులు సోమల రాజు కాంతమ్మ, అచ్చిరాజు సాగు చేసిన వేరుశనగ, టమోటా, మిరప పంటలు వర్షం ధాటికి పూర్తిగా నీట మునిగాయి. వాటికి అమర్చిన డ్రిప్ పైపులు కొట్టుకుపోయాయి. పొలం వద్ద వేసుకున్న గుడిసె కూడా వర్షానికి కుప్పకూలిపోయింది. దీంతో వారికి అపారనష్టం జరిగింది. ఈ నష్టాన్ని ప్రభుత్వ అధికారులు గుర్తించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

ఇళ్లలోకి చేరిన నీరు

సంఘంవాండ్లపల్లె పంచాయతీలోని ఎకలశెట్టిపల్లెలో ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. డ్రైనేజీ కాలువ నిర్మాణాన్ని అర్ధంతరంగా నిలిపివేయడంతో ఆ పరిస్థితి తలెత్తిందని గ్రామస్తులు వాపోయారు. పంచాయతీ అధికారులు సత్వరం స్పందించి ఆ నిర్మాణాన్ని పూర్తి చేయకపోతే మళ్లీ కురిసే వర్షాలకు తిరిగి ఇళ్లలోకి నీరు చేరతాయని, వెంటనే ఆ నీటిని పక్కకు మళ్లించాలని కోరారు. అలాగే మట్లిరెడ్డివారిపల్లె ఎస్సీ కాలనీకి వర్షపు నీరు వెలుపలికి పోయే మార్గం లేకపోవడంతో ఆ కాలనీ మొత్తం మడుగులాగా మారింది.

దెబ్బతిన్న రహదారులు

మాండవ్యనది ఉధృతంగా ప్రవహించడంతో వీరబల్లి నుంచి వంగిమళ్లకు వెళ్లే కాజ్‌వే కొట్టుకునిపోయింది. అలాగే పెద్దివీడు రెడ్డివారిపల్లె నుంచి ఎలకశెట్టిపల్లె ఎర్రవంక, రాగిమానుదిన్నె నుంచి వీరబల్లి మార్గంలో ఉండే మాండవ్యనది కాజ్‌వే, మట్లి తొగటపల్లె నుంచి రెడ్డివారిపల్లె మార్గంలో ఉన్న మాండవ్యనది ఉధృతంగా ప్రహించడంతో మధ్యాహ్నం వరకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.



వర్షపు నీటికి తెగిపోయిన కాజ్‌వే

కళకళలాడుతున్న పంట సంజీవని

మండలంలోని పెద్దివీడు గ్రామం రాగిమానుదిన్నెపల్లెలో రైతు గాలి వెంకటేశ్వర్లు రైతు పొలంలో తవ్వించిన ముఖ్యమంత్రి మానస పుత్రిక పంట సంజీవని (నీటికుంట) గత రాత్రి కురిసిన వర్షానికి పూర్తిగా నిండి కళకళలాడుతోంది. దీంతో ఆ రైతు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నీటితో తన పొలంలో భూగర్భజలాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నీటిని వ్యవసాయాధికారులు సూచనల మేరకు వరిని సాగుచేస్తామని తెలిపారు.



తెగిపోయిన డ్రిప్ పైపులు చూపుతున్న రైతులు అచ్చిరాజు, కాంతమ్మ



వర్షానికి కూలిపోయిన గుడిసె



వర్షపు నీటితో కళకళలాడుతున్న పంట సంజీవని నీటికుంట

What is 'BHARAT 22' ?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS					
		9) a	15) e	21) d	27) b
1) b	5) b	10) e	16) e	22) b	28) e
2) a	6) a	11) d	17) e	23) b	29) d
3) a	7) a	12) a	18) d	24) b	30) a
4) b	8) e	13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఇథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు

2. కాగితం మీద పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ

3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%

4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం

5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం

6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్

7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు

8. కిరోసిన్, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం

9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్

10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్

11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పిన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్

12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్

13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఇథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఇథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్ల మిశ్రమం
డి) ఏదీకాదు

14. $-273.2^{\circ}C$ వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ

15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టీఎన్‌టీ

16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్

17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం

18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు

19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్

20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్

21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు

22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్

23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిన్ సి) టర్పెంటైన్ డి) డీజిల్

24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్

25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం

27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమ్ డి) బెంజాల్డిహైడ్

28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్

29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు

30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్

31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్

32. ముత్యాలు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్

33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు

34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs

35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్

36. యాంటిఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఇథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్

37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఇథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎథైల్ ఆల్కహాల్

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్

39. సిల్వర్ హలైడ్‌లను ఫోటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది

40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్

41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.

42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్

43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ

44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లోనైట్

45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజెన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్

46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా

47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) ఫాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్

48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు

49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి

50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

1) ఎ	8) డి	15) డి	22) బి	29) ఎ	36) సి	43) డి
2) బి	9) సి	16) ఎ	23) సి	30) సి	37) డి	44) డి
3) సి	10) బి	17) సి	24) ఎ	31) బి	38) సి	45) సి
4) బి	11) సి	18) సి	25) సి	32) ఎ	39) ఎ	46) ఎ
5) ఎ	12) సి	19) డి	26) డి	33) ఎ	40) డి	47) డి
6) డి	13) సి	20) సి	27) ఎ	34) ఎ	41) ఎ	48) సి
7) సి	14) బి	21) ఎ	28) సి	35) సి	42) సి	49) సి
						50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జీఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జీఎంహెచ్)- సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డీఎన్‌బీ గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్లకు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్లకు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్‌ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పీహెచ్‌డీ(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పీడీఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డీసీ

ఎన్‌హెచ్‌డీసీ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబీబీఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబీఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

రేపటి నుంచి హజరత్ సయ్యద్ షా సాదక్‌వల్లీ ఉరుసు



చిట్వేలి : మండల కేంద్రమైన చిట్వేలిలో వెలసియున్న శ్రీ హజరత్ జనాబ్ సయ్యద్ షా సాదక్‌వల్లీ ఉరుసు మహోత్సవాన్ని ఈనెల 12, 13 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సయ్యద్‌జిలాని బాషా హుస్సేని తెలిపారు. 12న గంధం,13న ఉరుసు మహోత్సవం, 14న జెండా మెరవణి జరుగుతుందని తెలిపారు. హిందూ ముస్లిం సోదరులు సంయుక్తంగా ఉరుసుమహోత్సవాన్ని జరుపుకోవడం చిట్వేలి ప్రత్యేకత.

రుణ ఇంటర్వ్యూలకు విశేష స్పందన



కార్పొరేషన్ ఋణాల కోసం పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు



పెనగలూరులో నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో, బ్యాంకు సిబ్బంది





చిట్వేలిలో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు, ఇంటర్వ్యూలకు హాజరైన దరఖాస్తుదారులు

కార్పొరేషన్ రుణాలకు 270మంది హాజరు

పుల్లంపేట : పుల్లంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం వివిద కార్పొరేషన్‌ల కింద రుణాలు పొందేందుకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు విశేష స్పందన లభించింది. ఈ ఇంటర్వ్యూలకు 270మంది హాజరయ్యారు. ఆన్‌లైన్‌లో 665 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు ఆన్‌లైన్‌లో పూర్తి చేసిన దరఖాస్తులను, రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, కులధృవీకరణ పత్రాలను పరిశీలించారు. బీసీ కార్పొరేషన్ కింద 162మందికి గానూ 80మంది, ఎస్సీ కార్పొరేషన్ కింద 230కు గానీ 104మంది, ఎస్టీ కార్పొరేషన్ కింద 23మందికి గానూ 8మంది, మైనారిటీ కార్పొరేషన్ 77మందికి గానూ 21మంది, కాపు కార్పొరేషన్ కింద 173 మందికి గానూ 52మంది హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలకు ఎంపీడీవో ఎస్ఎండీ హుస్సేన్‌తో పాటు జడ్పీటీసీ వెంకటసుబ్బమ్మ, తెలుగు యూత్ ప్రసిడెంట్ ఆరే సుధాకర్‌నాయుడు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

చిట్వేలి : వివిద కార్పొరేషన్‌ల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం స్థానిక ఎంపీపీ సభాభవనంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని బీసీలు 202మంది , కాపులు 201 మంది, మైనారిటీలు 39 మంది, ఎస్సీలు 208 మంది, ఎస్టీలు 45 మంది మొత్తం 695మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇన్‌చార్జి ఎంపీపీ కట్టా గుండయ్య నాయుడు అధ్యక్షతన ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 179 యూనిట్లకు గానూ 308మంది దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. చిట్వేలి ఎస్‌బీఐకి 49 యూనిట్లు, చిట్వేలి ఏపీజీబీకి 51 యూనిట్లు, నాగవరం ఏపీజీబీకి 39 యూనిట్లు, నగిరిపాడు ఏపీజీబీకి 42 యూనిట్లు మొత్తం 179యూనిట్లను ఆయా బ్యాంకులకు కేటాయించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవికుమార్‌రాజు, ఎంపీటీసీ శివప్రసాద్‌రాజు, కో-ఆప్షన్ సభ్యుడు గులాంబాషా, మైనారిటీ సభ్యులు గౌస్‌పీర్, చిట్వేలి, నగిరిపాడు, నాగవరం ఏపీజీబీ మేనేజర్లు నాగరాజు, సుబ్రమణ్యంనాయుడు, ఝాన్సీ, ఎస్‌బీఐ మేనేజర్ ప్రవీణ్, ఎస్టీ కార్పొరేషన్ నుంచి వెంకటసుబ్బయ్యలు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు 282మంది హాజరు

పెనగలూరు : పెనగలూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్పొరేషన్ ఋణాలకు 287మంది నిరుద్యోగులు హాజరయ్యారు. 792మంది నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా వర్షం కారణంగా 287మంది మాత్రమే హాజరయ్యారు. ఇదిలా ఉండగా మధ్యాహ్నానికి ఇంటర్వ్యూలు ముగిసినా మధ్యాహ్నం తరువాత కూడా కొంత మంది తమ పత్రాలను తీసుకొని కార్యాలయానికి చేరుకోవడం విశేషం. ఎంపీడీవో ఎం.ప్రతాప్ అధ్యక్షతన కమిటీ సభ్యులు ఎంపీపీ ఇర్షాద్ బేగం, కొరముట్ల వెంకటసుబ్బయ్య, కొత్తబాలకృష్ణ, పుచ్చకాయల వెంకటరమణ, ముద్రపల్లె సర్పంచ్ యారాచిప్రసాద్‌లతో పాటు పెనగలూరు స్టేట్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, ఏపీజీబీ మేనేజర్ భాస్కర్, పొందలూరు ఏపీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ ఆర్.పి.సింగ్ తదితరులు నిరుద్యోగుల పత్రాలను పరిశీలించి ఇంటర్వ్యూలను నిర్వహించారు.

వెలుగు ద్వారా పండ్లతోటల పెంపకం

ఏపీఎం కూరాకు వెంకటరమణ,

సెల్ : 9000404691



Interview ఇంటర్వ్యూ

పుల్లంపేట : బడుగు, బలహీన వర్గాల వారికి స్థిరమైన ఆస్తిని ఏర్పాటు చేసి నిరంతర ఆదాయాన్ని చేకూర్చాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వెలుగు ద్వారా పండ్లతోటల పెంపకాన్ని చేపట్టిందని వెలుగు ఏపీఎం కూరాకు వెంకటరమణ పేర్కొన్నారు. ముందుకు వచ్చిన రైతులకు మూడేళ్ల పాటు అన్ని వసతులు ప్రభుత్వమే కల్పిస్తూ రైతుకు రూపాయి ఖర్చు లేకుండా తోటలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

ప్రశ్న : ఈ పథకం ఏ రైతులకు ప్రయోజనం..?

జవాబు : వెలుగు ద్వారా చేపట్టే పండ్లతోటల పెంపకానికి 5ఎకరాల్లోపు ఉన్న రైతులందరూ అర్హులవుతారు. సన్నకారు రైతులకు ఇది మంచి అవకాశం. భవిష్యత్తులో మంచి ఫలితాలు ఇచ్చి ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుంది.

ప్రశ్న : ఏయే సౌకర్యాలు వర్తిస్తాయి.?

జవాబు : ఈ పథకం కింద పండ్లతోటలు చేపట్టే రైతులకు మూడేళ్ళ పాటు అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం నుంచి మంజూరవుతాయి. పొలాన్ని చదును చేయించిన వెంటనే ఉపాధి కూలీల చేత గుంతలు తీయించడం, ప్రభుత్వం సూచించిన నర్సరీల దగ్గర నుంచి మొక్కలు తెప్పించి నాటించి వర్మీకంపోస్ట్ ఎరువులను ఇవ్వడం జరుగుతుంది.

ప్రశ్న : మండలంలో ఎంత మంది రైతులు ధరఖాస్తు చేసుకున్నారు.?

జవాబు మండలంలో 114రకాల్లో వెలుగు ద్వారా పండ్లతోటల పెంపకాలు చేపట్టాలని ఆదేశాలు వచ్చాయి. 46 మంది రైతులు పండ్లతోటలు పెంచేందుకు ముందుకు వచ్చారు. 122 ఎకరాల్లో సాగు చేసుకుంటామని తెలపడంతో ఎస్టిమేషన్ వేసి పంపించాం.. ప్రస్తుతం 15ఎకరాల్లో గుంతలు తీసి 6ఎకరాల్లో మొక్కలు నాటడం జరిగింది.

ప్రశ్న : ఏయే మొక్కలు అందిస్తారు.?

జవాబు : ఈ పథకం కిందమామిడి, నిమ్మ, జామ,సపోట, చింత, సీతాఫలం, నేరేడు, చీనిమొక్కలను పెంచుకోవచ్చు.

ప్రశ్న :ఎప్పటిలోపు పనులు చేపట్టాలి..?

జవాబు : ఈ పథకం కింద పండ్లతోటలు పెంచేందుకు ఈ నెలాఖరులోగా మొక్కలు నాటుకోవాలి. నాటుకోకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు రాకుండా పోతాయి.

భక్తుల కొంగుబంగారం మైసమ్మ





కె.ఎస్.అగ్రహారంలో వెలసి యున్న మైసమ్మ దేవత గుడి ఎదుట ఊయల ఊగుతున్న దృశ్యం

చిట్వేలి : చిట్వేలి మండలం కె.ఎస్.అగ్రహారంలో వెలసిఉన్న శ్రీ మైసమ్మ దేవత భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. అమ్మవారి తిరుణాళ్ల మహోత్సవంలో భాగంగా గురువారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆసాది వారి కార్తవ్యవీరుడు కథ భక్తులను అలరించింది. నందలూరు మండలం ఆకేపాడు నుంచి ప్రత్యేకంగా తెప్పించిన తాటి చెట్లను అమ్మవారి గుడి ముందు నాటి ఊయల కట్టి ఊగడం ఆచారంగా వస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆ మేరకు ఊయలకట్టి తిరుణాల ఊయల ఊగారు. ఇక్కడి ప్రజలు మూడేళ్ళకు ఒక సారి అమ్మవారి తిరుణాళ్ళను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. గ్రామంతోపాటు ఇరుగుపొరుగు గ్రామస్తులు అమ్మవారి తిరుణాలకు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు తోడ్పాటు



కస్తూర్భా పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఎస్ఐ నరసింహారెడ్డి

సుండుపల్లె: ప్రస్తుతం సమాజంలో పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎస్ఐ నరసింహారెడ్డి సూచించారు. గురువారం స్థానిక కస్తూర్భా గురుకుల పాఠశాల ఆవరణలో గుంతలు తవ్వించి మొక్కలు నాటి నీరు పోశారు. విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. మానవ మనుగడకు చెట్లే ప్రధానమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో సిద్దేశ్వరి, హెడ్‌కానిస్టేబుల్ జోసఫ్, కానిస్టేబుల్ మహేంధర్, ఉపాధ్యాయనీలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఈ పాసుపుస్తకాల కోసం దరఖాస్తు చేసుకోండి

పుల్లంపేట : రైతులు ఈ పాసుపుస్తకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ గౌరీశంకర్ సూచించారు. గురువారం పుల్లంపేట, పుత్తనవారిపల్లె గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ గ్రామసభలను నిర్వహించారు. ఆన్‌లైన్ సమస్యలను పరిష్కరించేందుకు దరఖాస్తులు స్వీకరించారు. రైతులకు సంబందించి పాసుపుస్తకాల్లో కానీ, రికార్డుల్లో కానీ సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ మురళీ, సర్వేయర్ చిట్టిబాబు, వీఆర్వో సుధాకర్‌లు పాల్గొన్నారు.

ఆక్రమణల్లో కుంట స్థలం



దిగువపేలో ఉన్న పూర్వకాలం నాటి ప్రభుత్వ కుంట



ఆక్రమణకు గురవుతున్న స్థలం

సిద్దవటం

సిద్దవటం దిగువపేట గాండ్లవీధి సమీపంలో ఉన్న కుమ్మరికుంట ఆక్రమణకు గురవుతోంది. కుమ్మరికుంట సిద్దవటం గ్రామకంఠంలో ఉంది. ఈ కుంట పూర్వీకుల నుంచి గ్రామంలోని మురుగు నీరు, వర్షపునీరు నిల్వ ఉంటుంది. గతంలో గ్రామస్తులు ఈ కుంటలో చేపలు కూడా పట్టుకునే వారు. గృహాలకు గోడలకు ఉపయోగించేందుకు మట్టికూడా తరలించేవారు. రానురాను కుమ్మరికుంట ఆపరిశుభ్రంగా మారి ఆక్రమణలకు గురువుతోంది. దీంతో సమీపంలో నివాసాలు ఉన్న వారు బాత్ రూమ్ పైపులు ఆ కుంటలోనే వదిలి వేశారు. అంతేకాకుండా ఆ కుంటకు సమీప పొలాల రైతులు కొద్దికొద్దిగా రానురాను చుట్టుపక్కల వారు ఆక్రమణ చేసుకుంటున్నారు.

సంబందిత అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తు న్నారన్న ఆరోపణలున్నాయి. రెండు సంవత్సరాల మునుపు ఈ కుంటలో ఉపాధి పనులు కూడా చేపట్టారు. గ్రామంలోని చెత్తాచె దారం, పనికి రాని వ్యర్థపదార్థాలను ఆ కుంటలోనే తరలిస్తుంటారు. సంబందిత అధికారులు ప్రభుత్వ కుంట ఆక్రమణకు గురికాకుండా చూడాలని గ్రామస్తులు కోరుచున్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి



సమావేశంలో మాట్లాడుతున్న నారపుశెట్టి శివకుమార్, టీడీపీ నాయకులు

నందలూరు : రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలని నాగిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు నారపుశెట్టి శివకుమార్ సూచించారు. గురువారం నాగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు త్వరలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ఇవ్వనున్నట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, వార్డుల వారీగా ప్రజల వద్దకు వెళ్ళి వారి సమస్యలను తెలుసుకొని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి దృష్టికి తీసుకువెళితే ఆ సమస్యలను ఎమ్మెల్యే పరిష్కరిస్తారని అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనరసయ్య, జడ్పీటీసీ శివరామరాజు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సమ్మెట శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఏలుమలై, తాటి సుబ్బరాయుడు, ధనుంజయనాయుడు, ముమ్మడిశెట్టి చంద్ర, బెస్తబాబు, నరసయ్య, అన్సర్, గౌస్‌పీర్, నవాబ్‌జాన్, తుంటి రమణయ్య, ఎంపీటీసీ శ్రీరాములు, మండల కో-ఆప్షన్ సభ్యులు మున్వర్‌బాషాలు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ విప్ మేడా లక్ష్యం

నందలూరు : అభివృద్ధే లక్ష్యంగా ప్ర భుత్వ విప్, ఎమ్మెల్యే మేడా వెం కట మల్లికార్జురెడ్డి పనిచేస్తున్నారని తెలు గుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసయ్య మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సమ్మెట శివప్రసా ద్, జడ్పీటీసీ శివరామరాజులు పేర్కొ న్నారు. గురువారం నాగిరెడ్డిపల్లె మేజ ర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వైసీపీ నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే మేడా పై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఆకేపాటి అమర్‌నాద్‌రెడ్డి ఎఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సొంత గ్రామమైన ఆకేపాడుని అభివృద్ధి చేయలేకపోయారని వారన్నారు. మేడా మల్లికార్జునరెడ్డి 15కోట్లు రూపాయలతో ఆకేపాడు ప్రాంతంలోని 3రోడ్లను అభివృద్ధి పరిచారన్నారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు మున్వర్‌బాషా, టీడీపీ నాయకులు కోటేశ్వరనాయుడు, నరసయ్య, తాటి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతం చేయండి

ఒంటిమిట : ప్రస్తుత వర్షాకాలంలో, గ్రామాల్లో ఉపాధి హా మీ పథకం కింద నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయా లని రాష్ట్ర ముఖ్య నాణ్యత తని ఖీ అధికారి రవీంద్రబాబు ఆదే శించారు. ఆయన గురువారం మండలంలోని రాచగూడిపల్లెలో పర్యటించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పారం ఫాండ్స్, నీటి కుంటల ను పరిశీ లించారు. రైతులతో మాట్లాడారు. అనంతరం ఉపాధి పథకం కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను కంప్యూటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పారంఫాండ్స్, నీటి కుంటలు, వనపాముల యూనిట్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో లక్ష్యాలను సాధించాలని సూచించారు. అలాగే పండ్లతో టల రైతులకు బిల్లులను సక్రమంగా అందిం చాలని ఆయన ఆదేశించారు. ఉపాధి కూలీల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు కల్పించాలని సూచించారు. అలాగే ఉపాధి పనుల వివరాలను రిజిష్టర్లలో నమో దు చేసి భద్రపరచాలని ఆదేశించారు. ఆయ న వెంట ఏపీడీ మొగలిచంద్ సురేష్, సహా య సంచాలకులు కృష్ణయ్య, క్వాలిటీ కంట్రో ల్ అధికారి రహమత్, ఎంపీడీవో వెంకట ప్రసాద్, ఏపీవో పార్ధసారధి, ఉపాది సిబ్బంది ఉన్నారు.

విష జ్వరంతో రైతు మృతి

రైల్వేకోడూరు రూరల్ : మండలంలోని ఎస్ కొత్తపల్లె గ్రామానికి చెందిన ఉప్పుటోళ్ళ సుబ్బ నరసయ్య (50) అనేరైతు విషజ్వరంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వారంరోజులుగా సుబ్బ నరసయ్యకు విసజ్వరం సోకి బాధపడుతూ ఉండేవాడని తెలిపారు. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేయించినప్పటికీ ఫలితంలేక గురువారం మృత్యువాతపడినట్లు స్థానికులు తెలిపారు. అదే ఇధంగా గ్రామంలో కొంతమంది జ్వరాలతో బాధపడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య ఉన్నారన్నారు.

అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

రాజంపేట రూరల్ : స్థానిక అన్నమాచార్యఫార్మసీ కళాశాలలో గురువారం జీవీకె బయో చెందిన ఆఫీస్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపీనాద్, వెంకటేష్, సుబ్రమణ్యం, హెచ్‌ఆర్ మేనేజర్ అనిల్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ హాజరైన అభ్యర్థులు ముందుగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ రాతపరీక్ష నిర్వహిస్తామని, అందులో ఉత్తీర్ణులైన వారికి మౌఖిక పరీక్షలు నిర్వహించి నైపుణ్య ప్రదర్శనలో చేరుస్తామన్నారు. భవిష్యత్తులో మరెన్నో క్యాంపస్ రిక్యూట్‌మెంట్ నిర్వహించి మరెందరో విద్యార్థులు పరీక్షలో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

సిద్దవటం: చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించాలని బీసీ సంఘం జాతీయ మహాసభ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున డిమాండ్ చేశారు. బీసీ రాజకీయ సంకల్ప యాత్రలో భాగంగా సిద్దవటంలో గురువారం బీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు పదోన్నతలు కల్పించడంలో రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆయన కోరారు. బీసీల ఉపప్రణాళికను వెంటనే అమలు చేయాలన్నారు.

ఉద్యాన కళాశాలలో స్వచ్ఛత పక్వాడా



స్వచ్ఛత పక్వాడా కార్యక్రమంలో భాగంగా గడ్డిని కోస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు

రైల్వేకోడూరురూరల్ : మండలంలోని అనంతరాజుపేట డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో గురువారం కళాశాల అసోషియేట్ డీన్ డాక్టర్ ఎం. రామక్రిష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణలోని క్రీడా మైదానం, లాన్‌లను శుభ్రపరిచి గడ్డిని కత్తిరించారు. పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా చేసుకునే కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డి నేటర్లు తనూజప్రియ, అరుణోదయంలు విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

సోమశిల ముంపువాసులకు భూములు పంపిణీ చేయాలి

ఒంటిమిట్ట : సోమశిల ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వ భూములు, ఇంటి స్థలాలను పంపిణీ చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి అన్వేష్‌లు డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ రాచగూడిపల్లె రెవెన్యూ పొలంలోని 313, 314/బి, సర్వేనెంబర్‌లలో సుమారు 400ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని సోమశిల ప్రాజెక్టు కింద ముంపునకు గురైన ప్రతి కుటుంబానికి మూడుఎకరాల చొప్పున భూములను పంపిణీచేయాలని వారు డిమాండ్ చేశారు. రెవెన్యూ యంత్రాంగం ఈ నెలాఖరులోగా నిర్వాసితులకు భూములు పంచాలని లేకపోతే వ్యవసాయ కార్మిక సంఘం తరపున స్వాధీనం చేసుకొని పంపిణీ చేస్తామని చెప్పారు. వ్యవసాయకార్మిక సంఘంమండల కార్యదర్శి ప్రసాద్‌రావు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసయ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక, సండే మేగజైన్, నవ్య వీక్లి, ABN ఆంధ్రజ్యోతిలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
99854 11183

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.




వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.



మీనరాశి:(ఫిబ్రవరి19 మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కడప ఉక్కు రాయలసీమ హక్కు

ఆర్‌సీపీ ప్రైవేట్ స్కూల్స్ కళాశాల యాజమాన్యంతో ర్యాలీ

కడప, రవీంద్రనగర్ : కడప ఉక్కు రాయలసీమ హక్కు అనే నినాదంతో ఉక్కు పోరాట కమిటీ చేస్తున్న నిరాహార దీక్షలకు మద్దతుగా జిల్లాలోని అన్ని ప్రైవేటు స్కూల్స్ కళాశాల యాజమాన్యం సిబ్బందితో నగరంలో స్థానిక జిల్లా పరిషత్ నుంచి మురళీ థియేటర్, కోటిరెడ్డి సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా కొత్త కలెక్టరేట్ వరకు ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ పరిశ్రమ కడపలో స్థాపించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయించాయని ఎవరి స్వార్థానికో అడగడంలేదని కనీస పాలన ముగుస్తున్నా ఉక్కు పరిశ్రమ ఊసే లేదన్నారు. ఉక్కు దీక్షలు ప్రారంభమై నేటికి 35 రోజులు పూర్తి అవుతున్నా నాయకుల్లో, అధికారుల్లో చలనంలేదని ఈ ఉద్యమంపై నిర్లక్ష్యం చేస్తే దానికి ఫలితం అనుభవిస్తారని ఉక్కు పరిశ్రమ కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధమన్నారు. రాయలసీమలోని ప్రజానికం వలసలకు ఆత్మహత్యలకు కరువులకు గురవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవడం దారుణమన్నారు. రాయలసీమకు నీళ్ళు, పరిశ్రమల, విశ్వవిద్యాలయాలు ఏమి ఇవ్వరన్నారు. ప్రజలు సహించరని తగుబుద్ధి చెపుతారని ఆయన అన్నారు. పవన్ స్కూల్ కరస్పాండెంట్ జోగిరామిరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో 30 లక్షల మంది నిరుద్యోగులువున్నారు. మరి ఈ ఉక్కు పరిశ్రమ వస్తే వారందరికీ ఉపాధి దొరుతుందన్నారు. రాజకీయ నాయకులు హామీలు ఇవ్వడం తప్ప అమలు పరచడంలో చిత్తశుద్ధి లేదని చెప్పారు. ఈ ర్యాలీ ద్వారా ప్రధాన మంత్రికి తెలియజేయాలనుకునేది రాయలసీమ ప్రజల ఆకాంక్ష అయిన ఉక్కు ఫ్యాక్టరీని కడపలో ఏర్పాటు చేయాలని ప్రధాన మంత్రిని ఆయన కోరారు. శ్రీహరి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఉక్కు పరిశ్రమ కావాల్సిన డోలమైట్ ఇనుప ఖనిజం, నీరు, రహదారి అన్ని ఉన్నా ఎందుకు స్థాపించడంలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉక్కు పరిశ్రమ కడపలో స్థాపించాలని డిమాండ్ చేశారు. పోరాట కమిటీ చేస్తున్న దీక్షలకు సంపూర్ణ మద్దతు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. వషిష్ట స్కూల్ కరస్పాండెంట్ రమణారెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టాలని 13వ షెడ్యూల్డ్ విభజన చట్టంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్వే చేయించింది. సెయిల్ ఆధ్వర్యంలో ఒక సర్వే చేయిస్తే ఆ సెయిల్ బృందం కడపలో ఐరన్‌ఓర్ గ్రేడ్ తక్కువ ఉంది. ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించడానికి వీలు లేదని రిపోర్టు ఇచ్చింది. అయితే ముందు తెలియదా అని చెప్పారు. ఇప్పటికైనా కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రజా ప్రతినిధులను ఈ రాయలసీమలో తిరగనీయమన్నారు. సాయిరాం కలాశాల కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విశాఖ పట్నం ఉక్కు పరిశ్రమ స్థాపించక మునుపు జనంలోకాని వైశాల్యంలో కాని అభివృద్ధిలోకాని కడప కంటే చిన్నదిగా ఉండేది ఈ రోజు ఉక్కు ఫ్యాక్టరీ పెట్టడం ద్వారా అభివృద్ధి చెంది. అనేక ఎంఎన్‌సీ కంపెనీలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు వచ్చి అభివృద్ధి జరిగి స్టీల్ సీట్ అప్ ఇండియాగా పలువబడుచున్నది. కడప జిల్లాలో ఐరన్ అపారంగా 200 సంవత్సరాల వరకు తరగని ఐరన్ డోలమెంట్ ఉందని మరి ఇంకా ఎంత అభివృద్ధి చెందుతుందో ఆలోచించాలని అధికారులను, ప్రభుత్వాలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళాశాల ప్రిన్సిపాల్, భాస్కర్‌రెడ్డి, నారాయణ ప్రిన్సిపాల్, నాగార్జున ప్రిన్సిపాల్ అబ్రహం, బాష్యం స్కూల్స్, బాల వికాస్ స్కూల్ గంగయ్య, వివేకానందస్కూల్, లిటిల్ ఫ్లవర్, బాసరా స్కూల్ కళాశాల యామజాన్యం సిబ్బంది 600 మంది ర్యాలీగా పాల్గొన్నారు.



ర్యాలీగా వస్తున్న ఆర్‌సీపీ నాయకులు, మీడియాతో మాట్లాడుతున్న రవిశంకర్‌రెడ్డి

వికలాంగుల సదస్సును

విజయవంతం చేయండి

ఏపీవీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి

కడప, మారుతీనగర్ : జిల్లాలోని వికలాంగుల సాధకబాధలను చర్చించుకుని తద్వారా పాలక ప్రభుత్వానికి అధికారులకు తెలియపరుచుకునే నిమిత్తం ఈ నెల 21వ తేది సోమవారం ఉదయం 10 గంటలకు నగర మారుతీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ నందు వికలాంగుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపీ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోడూరు వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సదస్సుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న వికలాంగుల సమస్యలు కోకొల్లలుగా వున్నాయన్నారు. ఇప్పటికే కొంత మంది వికలాంగులకు ఇంటి స్థలాలు ఇచ్చినప్పటికి ఇంకా పలువురు వికలాంగులు ఇంటి స్థలం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అలాగే వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసంగా కళ్లు కాయలు చేసుకుని ఎదురు చూస్తున్నారన్నారు. ఇది వరకే ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో పేర్లు, విద్యా ప్రమాణాలను నమోదు చేసుకుని రెన్యూవల్ చేసుకోక ల్యాప్స్, అయిపోయిన వారి సౌకర్యార్థం ప్రభుత్వం సంవత్సరంలో ఒక సారి ల్యాప్స్ అయిన పోయిర వారికి తిరిగి రెన్యూవల్ చేసుకునే అకవావం కల్పించేవారన్నారు. కాగా గత రెండు సంవత్సరాలుగా పాలక ప్రభుత్వం ఆ సదుపాయం కల్పించడం లేదని దీంతో కొంత మంది రెన్యూవల్ ల్యాప్స్ అయిపోయిన వారు తీవ్ర నిరుత్సాహంతో ఉన్నారన్నారు. కావున వెంటనే రెన్యూవల్ చేసుకునే సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇదిలావుండగా సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా ఆర్.శ్రీనివాసులరెడ్డి హాజరు కానున్నారన్నారు. కావున జిల్లాలోని అన్ని మండలాల వికలాంగులు తప్పక హాజరు కావాలని కోరారు. కార్యక్రమం అనంతరం జిల్లా మండల కమిటీలకు నూతనంగా ఎంపిక చేస్తామన్నారు. ఈ సమావేశంలో సమితి జిల్లా అధ్యక్షుడు చిన్నసుబ్బయ్య, ప్రధానకార్యదర్శి బీఎన్‌బాబు, నగర అధ్యక్షులు మాతయ్య, వీరారెడ్డి పాల్గొన్నారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరామిరెడ్డి

ఇటుక కార్మికులు చట్టాలపై

అవగాహన పెంపొందించుకోవాలి

కడప లీగల్ : ఇటుక తయారీ కార్మికులు కార్మిక చట్టాలపై అవగాహనను పెంపొందించుకొని తద్వారా తగిన వేతనాన్ని పొందాలని సీనియర్ సవిల్ జడ్జి, డిఎల్ఎస్ఏ కార్యదర్శి యూయూ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కడప నగరం మద్రాస్‌రోడ్డులోని టాటామోటార్స్ ఎదురుగా ఉన్న రాజారెడ్డి ఇటుకల బట్టీని హైకోర్టు ఆదేశాల మేరకు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేసే కార్మికులకు తగిన వసతులు, వేతనాలు అందుతున్నాయా...? లేవా అని ఆరాతీశారు. కార్మికులతో మాట్లాడారు. వారి కష్టసుఖాల గురించి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన జడ్జి కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. తగిన సూచనలను ఇచ్చారు. ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలను తెలుసుకోవాలన్నారు. దీని వలన పనిలో ఉన్నప్పుడు ఎదురైయో సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో అవగతమవుతుందన్నారు. యాజమాన్యాలు కూడా కార్మిక చట్టాలలో పొందిపరిచిన మేరకు పనులను చేయించుకుంటూ అందుకు తగ్గ వేతనాన్ని చెల్లించాలన్నారు. అలా కాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చట్టపరంగా శిక్షార్హులవుతారన్నారు.



ఇటుక కార్మికుల సమస్యలను తెలుసుకుంటున్న సీనియర్ సివిల్ జడ్జి యూ.యూ. ప్రసాద్

2317 మందికి

బదిలీ ఉత్తర్వులు

కడప, ఎర్రముక్కపల్లె : జిల్లాలో 2317 ఎస్‌జీటీలకు బదిలీ ఉత్తర్వులు జారీ చేసినట్లు డీఈవో శైలజ తెలిపారు. ఎస్‌జీటీ తెలుగు 2158 మంది ఉర్దూ 153 మంది ప్రభుత్వ 6 మందికి బదిలీ ఉత్తర్వులు ఇచ్చామన్నారు. వీరు గురువారం సాయంత్రం రిలీక్ అయి శుక్రవారం కేటాయించిన కొత్త స్థానాల్లో విధులకు హాజరు కావాలని తెలిపారు.

నేటి నుంచి అండర్-16

అంతర్‌జిల్లాల క్రికెట్ టోర్నమెంట్

కడప, స్పోర్ట్స్ : ఈ నెల 11 నుంచి 29వ తేదీ వరకు ఏసీఏ అండర్-16 అంతర్‌జిల్లాల గ్రూప్‌ఏ క్రికెట్‌పోటీలు కడప నగరంలోని వైఎస్‌ఆర్‌ఆర్, ఏసీఏ, కేఎస్ఆర్ ఎం, కేవోఆర్‌ఎం క్రికెట్ మైదానాలలో జరగనున్నాయి. ఈ పోటీలకు సంబంధించి కేడీసీఏ ఇప్పటికే పూర్తి ఏర్పాట్లు చేసింది. ఈ టోర్నమెంట్‌లో విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, క్రిష్ణ, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు పోటీపడుతున్నట్లు కేడీసీఏ అధ్యక్ష కార్యదర్శులు ఎంవీ శివారెడ్డి, రామమూర్తిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017-18 క్రికెట్ సీజన్‌కు సంబంధించి కడపలో ఇప్పటికే అండర్-23,19 టోర్నమెంట్లను విజయవంతంగా నిర్వహించామన్నారు. అండర్-16 టోర్నమెంట్‌ను కేడీసీఏ కేటాయించారని ఈ టోర్నమెంట్‌ను కేడీసీఏ అందరి సహకారంతో విజయవంతం చేస్తామన్నారు. అనంతరం అండర్-16 టోర్నమెంట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు.



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్పిపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్ రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	K
K	A	O	P	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	P	V	X	R	H	L	T	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	F	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

తిరుమల సమాచారం

తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ముందస్తుగా కడప టీటీడీ దేవస్థాన ఈ-దర్శన్ ద్వారా దర్శనం టిక్కెట్లు, వసతి (రూములు) పొందవచ్చు. గురువారం సాయంత్రం 5.30 గంటలకు అందిన సమాచారం మేరకు తిరుమలలో వసతి, దర్శనం టిక్కెట్ల ఖాళీలు ఇలా వున్నాయి.

- **రూ.300 దర్శనం టిక్కెట్లు**

ఆగస్టు 21న 230, 22న 1080, 23న 860, 27న 410, 28న 1480 టిక్కెట్లు ఖాళీగా వున్నాయి.

- **రూ.50 రూములు**

ఆగస్టు 24న 43 రూములు ఖాళీగా వున్నాయి.

- **రూ.100 రూములు**

సెప్టెంబర్ 14న 25, 19న 102, 20న 69, అక్టోబర్ 4న 12, 8న 25 రూములు ఖాళీగా వున్నాయి.

- **రూ.500 రూములు**

సెప్టెంబర్ 13న 12, 14న 23, 18న 36, 19న 45, 20న 13 రూములు ఖాళీగా వున్నాయి.

- **రూ.200 రూములు (శ్రీనివాసం) తిరుపతిలో**

ఆగస్టు 23న 5, 24న 11, 31న 8 సెప్టెంబర్ 5న 12, 6న 19 గదులు ఖాళీగా ఉన్నాయి.

- టీటీడీ కల్యాణమండపాలు బుకింగ్ చేసుకునేందుకు సంప్రదించాల్సిన నెంబరు 9059948220.

టీటీడీ కార్యాలయం పనిచేయు వేళలు

- ప్రతి మంగళవారం సెలవు
- సోమ, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో ఉదయం 9 గంటల నుంచి 1 గంట వర కు మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఆ సమయంలో దర్శనం టిక్కెట్లతో పాటు వసతి కోసం రూములను బుక్ చేసుకోవచ్చు.

గమనిక : ఈదర్శన టిక్కెట్లకు వచ్చే వారు గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి ఆధార్, రేషన్‌కార్డు, ఓటర్‌కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర ఏదో ఒక గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి.

భువి నుంచి దివికేగిన అమృతమూర్తులు గునిపాటి సోదరులు

సంతాప సభలో కేంద్ర మాజీ మంత్రి సాయిప్రతాప్

ఓబులవారిపల్లె : రాగద్వేషాలకతీతంగా అందరి మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న గునిపాటి సోదరులు గునిపాటి రామయ్య, గునిపాటి కేశవులు భువి నుంచి దివికెగిన అమృతమూర్తులని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి, కేంద్ర మాజీ మంత్రి ఎ.సాయిప్రతాప్ తెలిపారు. మంగంపేట శ్రీచెన్నకేశవ పల్వరైజింగ్ మిల్లు ఆవరణలో స్వర్గీయ గునిపాటి కేశవులు సంతాపసభ గురువారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్వర్గీయ గునిపాటి కేశవులు చిత్రపటానికి సాయిప్రతాప్ నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పగవానికి కూడా హానిచేయని ఉత్తమ గుణం కలిగిన అజాత శత్రువు గునిపాటి కేశవులు అన్నారు. గునిపాటి జీవిత చరిత్రలో పేదలకు చేసిన దానాలు, ఉపకారాలు చిరస్థాయిగా నిలచిపోతాయన్నారు. స్వర్గీయ గునిపాటి కేశవులు ప్రజల కోసం పుట్టిన నాయకుడని స్పష్టం చేశారు. రైల్వేకోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాధనాయుడు మాట్లాడుతూ గునిపాటి సోదరుల అకాల మరణాలు పార్టీకి తీరని లోటన్నారు. క్రమశిక్షణతో రామలక్ష్మ ఇల్లా ఎదిగిన గునిపాటి సోదరులకు ప్రజలలో ఇంత సానుభూతి ఉందంటే పూర్వజన్మ సుకృతమేనన్నారు.మంగంపేట గ్రామాభివృద్ధికి అన్న కేశవులు, తమ్ముడు మాజీ పార్లమెంట్ సభ్యులు గునిపాటి రామయ్యకు తెలియజేస్తే రామయ్య తనకున్న రాజకీయ పరిచయాలతో అభివృద్ధి పనులు పూర్తి చేసేవారు అని తెలిపారు. ఎప్పుడు ముఖ్యమంత్రిని కలిసినా మంగంపేట సమస్యలు వివరించేవారని పార్టీ పరంగా గునిపాటి కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్‌రాయులు మాట్లాడుతూ అన్నదమ్ముల ఐక్యతకు చక్కటి ప్రతిరూపాలు గునిపాటి కేశవులు, రామయ్య అన్నారు. గ్రామ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు, గల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ మంగంపేట గ్రామం కుటుంబ పెద్దను కోల్పోయమన్నారు. ప్రభుత్వంతో పాటు ఏపీఎండీసీ యాజమాన్యాలతో పోరాడి గ్రామంలో ఇళ్ళు, భూములు కోల్పోయిన 500 నిర్వాసిత కుటుంబాలకు ఔట్‌సోర్సింగ్, ట్రైనింగ్ విధానంతో ఉద్యోగాలు తెచ్చుకోలిగామన్నారు. ఉద్యోగాలు రాని కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కింద డీజెడ్ ద్వారా నెలకు 300 టన్నుల ఏగ్రేడు బైరైటీస్ ఖనిజం పొందగలుగుతుండేవారమన్నారు. గునిపాటి కేశవులు, మాజీ ఎంపీ చివరి కోరిక ఏపీఎండీసీలో పనిచేసే నిర్వాసిత ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని ఉండేదన్నారు. ఆ కోరికలు తీరకనే వారి అకాల మరణాలతో గ్రామంలో ఆందోళనలు అలుముకున్నాయన్నారు. గునిపాటి కేశవులు, రామయ్యలు చిరకాల కోరిక తీర్చేందుకు అందరి అండ కావాలని నాయకులను కోరారు. గునిపాటి కేశవులు తనయుడు, మండల ఉపాధ్యక్షుడు చెన్నరాయుడు, కుటుంబ సభ్యులు సంతాపసభలో గునిపాటి కేశవులు చిత్రపటానికి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, దుర్గాప్రసాద్, తానా అధ్యక్షుడు వేమన సతీష్, మంగంపేట మాజీ సర్పంచ్ చౌడవరం శంకరయ్య, బి.కమ్మపల్లె సర్పంచ్ కోడూరు జనార్ధన్‌నాయుడు, మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, కట్టా ఇందీవరనాయుడు ప్రసంగించారు. కార్యక్రమంలో కల్లా చలపతి, అనుమలగుండం చంద్రమోహన్, గునిపాటి కిరణ్‌కుమార్, సర్పంచ్ చంద్రగిరి పెంచలయ్య, ఉపసర్పంచ్ గల్లా శ్రీధర్, ఏఎస్‌ఆర్ గ్రూప్ అధినేత అతికారి సుబ్బారెడ్డి, యువ పారిశ్రామిక వేత్త అతికారి శివరాయుడు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు జోగినేని మణి, డ్రైమెక్స్ జనరల్ మేనేజర్ రాంప్రసాద్, గల్లా రమణ, మాజీ ఉపసర్పంచ్ చిన్నకేశవులు మామిళ్ళ రాధాకృష్ణ, గునిపాటి వేణుగోపాల్, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు గునిపాటి కేశవులకు సంతాప సభలో చిత్రపటానికి నివాళులు అర్పించారు.



మాట్లాడుతున్న సాయిప్రతాప్



గునిపాటి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న విశ్వనాధనాయుడు



సంతాప సభకు హాజరైన రాజకీయ నాయకులు, ప్రజలు

ముంపు గ్రామాల్లో అధికారుల సర్వే

అట్లూరు : సోమశిల ప్రాజెక్టు వెనుక జలాలు ముంపునకు గురవుతున్న మల్లినేనిపట్నం, రంగంపల్లె, చింతువాండ్లపల్లె, వరికుంట్ల, వరికుంట్ల దళితవాడ, వరికుంట దళితవాడలో 8 మంది టీం బృందాలతో సర్వే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల కలెక్టర్ బాబూరావునాయుడు ముంపుగ్రామాల్లో పర్యటించి నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపడుతామని చెప్పారు. ఇందులో భాగంగానే మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 8 మంది బృందాలతో సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. చింతువాండ్లపల్లెలోని 24 గృహాలకు సంబంధించిన లబ్ధిదారులు తమ గృహాలను కోర్టు నిబంధనల ప్రకారం పరిహారం అందించినప్పుడే మా గృహాలకు సర్వే నిర్వహించాలని ఎస్‌జీటీ నాగరాజుకు వినతిపత్రం ఇచ్చారు. దీంతో ఆ 24 గృహాల సర్వేను నిలుపుదల చేసి, మిగిలిన గృహాలకు సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వీరబ్రహ్మం, ఎస్‌జీటీలు బాబయ్య, జయ్‌కుమార్, చెంగల్‌రాయుడు, ఈశ్వరయ్య, తహసీల్దార్‌లు మాధవక్రిష్ణారెడ్డి, దామోదర్‌రెడ్డి, రాంసింగ్, సత్యనాథ్, నరసింహులు, ఆంజనేయులు, ఉదయ్‌కుమార్, చెంద్రాయుడు, ఏఇలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ వీరబ్రహ్మం



ప్రశాంతంగా కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

బ్రహ్మంగారిమఠం : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం కార్పొరేషన్ రుణాలకు ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ చక్రవర్తి పర్యవేక్షణలో ఇంటర్వ్యూలు చేపట్టారు. మొత్తం 455మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోగా, 382 మంది హాజరయ్యారన్నారు. బీసీ కార్పొరేషన్‌కు 178, ఎస్సీ కార్పొరేషన్ 181, కాపు కార్పొరేషన్ 32, ఎస్టీ కార్పొరేషన్ 10, మైనారిటీ కార్పొరేషన్‌కు 11మంది లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి తెలిపారు. ఈఇంటర్వ్యూల్లో బ్యాంకు మేనేజర్లు ఏపీజీబీ సీనియర్ మేనేజర్ నాగమునిరెడ్డి, ఇతర బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి



అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌డీ రవీంద్ర

మైదుకూరు : వర్షాకాలంలో తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ శాఖ రీజనల్ డైరక్టర్ రవీంద్రబాబు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆయన గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంకు చేరుకొని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పురపాలక ఆదాయ వనరులు, ఖర్చులపై ఆరా తీశారు. పన్నులతో పాటు ఇతర ప్రతి లావా దేవీలను ఆన్‌లైన్‌లోనే చేయాలన్నారు. అలాగే పట్టణంలో పారిశుధ్య చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పందులను గ్రామ వెలుపలికి తరిమివేయాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయడంతో పాటు మురికి కుంటలు ఉన్నచోట స్థలం యజమానులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పట్టణంలో సుందరీకరణ పనులు చేయాలని, డివైడర్లల్లో మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనరు కృష్ణారెడ్డికి సూచించారు. ఆర్డీ వెంట సూపరింటెండెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

చుక్కల భూములపై ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

దువ్వూరు : ప్రభుత్వం చుక్కల భూములపై అనుభవంలో ఉన్న రైతుల పేరిట రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని, జమ్మలమడుగు ఆర్డీవో దేవేందర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం భూమి అనుభవించుకునే రైతులు 12 సంవత్సరాలుగా అనుభవంలో ఉంటే వాటికి సంబంధించిన ఆధారాలతో మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు రికార్డులను పరిశీలించి వారిచేత రిజిస్ట్రేషన్ అయ్యేందుకు పట్టా భూమిగా రికార్డులో నమోదు చేస్తారన్నారు. గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ దువ్వూరులో నిర్వహించే గ్రామ సభలో ఆర్డీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దారు రవి



రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో

శంకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు సబంధించిన ఆన్‌లైన్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలనారాయణస్వామి, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం మండల అభివృద్ధే ధ్యేయం : పుట్టా

బ్రహ్మంగారిమఠం : మండల ప్రజల అభివృద్ధే ధ్యేయమని మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ తెలిపారు. గురువారం ఆయన బి.మఠం జడ్పీటీసీ ముత్యాల రామగోవిందరెడ్డితో కలసి మండలంలోని ముడమాల గ్రామంలో ఇటీవల రూ. 40లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను చేపట్టేందుకు గ్రామాన్ని సందర్శించారు. అనంతరం బి.మఠంలో ఇటీవల టీడీపీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ బి.మఠం మండల ప్రజల అభివృద్ధే తన లక్ష్యమన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. అలాగే ఇటీవల పంచాయతీ స్థాయిలో కమిటీ సభ్యులను ఏర్పాటు చేశామని, మిగిలిన 10పంచాయితీల్లో కమిటీ సభ్యులను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ప్రజల సమస్యలను కమిటీ సభ్యులకు తెలపాలన్నారు. ఇటీవల మండలంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ఒక్క రోజు బి.మఠంలో భూ సమస్యలపై ఆర్డీఓ, తహసీల్దార్ గ్రామాల రెవెన్యూ అధికారులతో సమావేశం చేపట్టి ఆన్‌లైన్ సమస్యలు, ఇతరత్రా భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఇటీవల పంచాయితీరాజ్ ఐటీశాఖా మంత్రి నారా లోకేష్‌బాబు మైదుకూరు పర్యటన విజయవంతం కావడంతో ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారన్నారు. అలాగే వంద నియోజకవర్గాలను ఆయన ఆదర్శంగా చేయాలని దత్తత తీసుకోవడం జరిగిందని, అందులో బ్రహ్మంగారిమఠం కూడా ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో అపరిశుభ్రంగా ఉన్న వంకనిర్మాణపనుల కొరకు రూ. 15 కోట్లు ప్రతిపాదనలు పంపితే, మంత్రి ఆమోదం తెలిపారన్నారు. త్వరలోనే డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతామన్నారు. 132 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను అలాగే రూ.20 కోట్లతో గురుకుల పాఠశాల పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని, త్వరలోనే నిర్మాణ పనులు చేపడుతామన్నారు. బి.మఠంలో బస్టాండును నిర్మించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామని, ఆమోద పత్రాలు వచ్చిన వెంటనే వారం రోజుల్లో బస్టాండు నిర్మాణ పనులు చేపడుతామన్నారు. బి.మఠం జడ్పీటీసీ ముత్యాల రామగోవిందరెడ్డి, జిల్లా బీసీసెల్ ఉపాధ్యక్షుడు పుట్టా ప్రభాకర్ యాదవ్, ఎంపీటీసీ లు రామయ్య, గురవయ్య, దస్తగిరినాయుడు, దుగ్గిరెడ్డి, లెక్కల రమణారెడ్డి, పోలిరెడ్డి, పెసల ఈశ్వరరెడ్డి, శివయ్యయాదవ్, బాలగాని నారాయణ, గురుమూర్తి నారాయణ, రవీంద్రనాథ్‌రెడ్డి, భాస్కర్‌యాదవ్, కొండారెడ్డి పాల్గొన్నారు.



పాత్రికేయులతో మాట్లాడుతున్న పుట్టా సుధాకర్‌యాదవ్

బీసీ వసతి గృహం తనిఖీ

మైదుకూరు : పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని గురువారం రాత్రి మండల తహసీల్దారు నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆసమయంలో వార్డన్ లేక పోవడంతో వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ హాజరు పట్టిలో ఉన్న మేరకు విద్యార్థుల సంఖ్య లేదని, రాత్రి వేళలో లైటింగ్ తక్కువగా ఉందని, బల్బులు ఏర్పాటు చేయాల్సి వుందన్నారు. తిండి పదార్థాలు బాగానే ఉన్నాయన్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని తెలిపారు.

సుధాకర్‌యాదవ్‌కు ఘన సన్మానం

చాపాడు : మైదుకూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుధాకర్ యాదవ్‌ను మైదుకూరు మార్కెట్ యార్డు చైర్మన్ సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్ మల్లం వెంకటసుబ్బయ్యయాదవ్ గురువారం శాలువాలు కప్పి గజమాలలతో ఘనంగా సన్మానించారు. తమను చైర్మన్‌గా, డైరెక్టర్‌గా నియమించినందుకు వారు సుధాకర్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు, గంగరాజు, కొండయ్య, శంకర్, చిన్న ఓబులేసు, వెంకటసుబ్బయ్య, రమణ, కొండయ్య, సిద్దయ్య, మైదుకూరు టీడీపీ నాయకులు సలీం, సుందరం, తదితరులు పాల్గొన్నారు.



సుధాకర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న చైర్మన్ సుధాకర్‌రెడ్డి

లక్ష్యాలను అధిగమించకపోతే చర్యలు తప్పవు..జేడీఏ

పోరుమామిళ్ల : వ్యవసాయాధికారులు లక్ష్యాలను అధిగమించకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లాసంయుక్త వ్యవసాయసంచాలకులు ఠాగూర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం వ్యవసాయ కార్యాలయంలో పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, బ్రహ్మంగారిమఠం మండలాల వ్యవసాయాధికారులు, విస్తరణాధికారులు, బహుళార్థ విస్తరణ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ల డివిజన్‌లో కురవాల్సిన వర్షపాతంలో 29శాతం నుంచి 50శాతం వరకు మధ్యలో ఉందన్నారు. సాగైనపంటలు 9,024 ఎకరాలకు 5వేల ఎకరాల వరకు సజ్జ, కంది, వివిధ రకాల పంటలను సాగు చేయగా, 2100 ఎకరాలు మాత్రమే ఈ ల్యాబ్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఖచ్చితంగా మిగిలిన విస్తీర్ణాన్ని ఈ నెల 18వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. శుక్ర, శనివారాల్లో మంచి వర్షాలుపడే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పంటలసాగు కింద కంది, అలసంద, జొన్న, ఉలవలు, ప్రత్యామ్నాయ పంటలను రాయితీకి అందించేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సమస్యలు లేకుండా చూడాలన్నారు. పెట్టుబడి లేని వ్యవసాయం 4మండలాల్లోనే జరుగుతుందని జిల్లా మేనేజర్ ముజీద్ అహమ్మద్ తెలిపారు. రాబోయేసీజన్‌లో అన్ని మండలాల్లో గ్రామపంచాయితీలో క్లస్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్‌లో అనంతపురంలో శిక్షణా కార్యక్రమం జరుగుతుందని, ఆసక్తిగల యువ రైతులు స్థానిక వ్యవసాయ సిబ్బంది వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రతి డీలరు ఎరువులను డీబీటీ పద్ధతిలో ఈ-పాస్ యంత్రాల ద్వారా ఆధార్‌ను వినియోగించి ఎరువులను కొనాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏడీఏ క్రిష్ణమూర్తి, వ్యవసాయాధికారి రామాంజులరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మల్లికార్జున, ఇంతియాజ్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేడీఏ ఠాగూర్‌నాయక్

రుణమేళాకు విశేష స్పందన

ఖాజీపేట: స్థానిక మండలాభివృద్ధి కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ రుణమేళా గురువారం జరిగింది. ఈ రుణాలకు ఎస్సీ 509 మంది, ఎస్టీ 03, బీసీ 154, మైనార్టీ 92 మంది, కాపు 23 మంది హాజరయ్యారు. ఎస్సీకి 62 యూనిట్లు, ఎస్టీ 5 యూనిట్లు, బీసీ 43 యూనిట్లు, మైనార్టీ 16 యూనిట్లు, కాపు 20 యూనిట్లకు ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ ఇంటర్వ్యూలకు ఎంపీపీ గుజ్జల సుమలత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారి శ్రీలక్ష్మి, మండల స్పెషల్ అధికారి సూర్యప్రకాష్ రావు, ఎంపీడీవో అజీముద్దీన్, సూపరిటెండెంట్ రమణ, ఈఓఆర్డీ రాధాక్రిష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

జగన్ సీఎం కావాలని తిరుమలకు పాదయాత్ర

దువ్వూరు: వైయస్ఆర్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి కావాలని పుల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన యువకులు తిరుమలకు పాదయాత్రగా వెళ్లారు. డీసీసీబీ మాజీ చైర్మన్ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 10 మంది యువకులు తిరుమల పాదయాత్ర కార్యక్రమాన్ని గురువారం పుల్లారెడ్డిపేట నుంచి ప్రారంభించారు.



ఆంధ్రజ్యోతి దినపత్రిక, సండే మేగజైన్, నవ్య వీక్లి, ABN ఆంధ్రజ్యోతిలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
: 9985401279

మట్టి వినాయక విగ్రహాల తయారీపై శిక్షణ

ప్రొద్దుటూరు టౌన్: మట్టి వినాయక విగ్రహాల తయారీపై ఈనెల 13, 14 తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు జేవీవీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య తెలిపారు. పీ వోపీ విగ్రహాలు ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని, అందువల్ల ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజించాలన్నారు. మట్టి విగ్రహాల ప్రోత్సాహకం కోసం జేవీవీ కా ర్యాలయంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారు పేర్లను జేవీవీ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు.

సీఎస్ఐ చర్చి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తా- ఎమ్మెల్యే

రాజుపాళెం: టంగుటూరు గ్రామంలోని ఎ స్సీ కాలనీలో నూతనంగా నిర్మించుకుంటున్న సీఎస్ఐ చర్చి నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థి కసాయం అందిస్తానని ప్రొద్దుటూరు శాస నసభ్యుడు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలి పారు. గురువారం ఉదయం రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి నిర్మాణంలో ఉన్న సీఎస్ఐ చ ర్చిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గ్రా మ నాయకులు ఖాదర్ బాష తమను కలిసి క్రైస్తవ సోదరులకు చర్చి నిర్మాణానికి ఆర్థికసాయం చేయాలని కోరడంతో, కాలనీలోని యువకులు కూడా రావడంతో తాను వచ్చానని, ఇక్కడి నిర్మాణం చూసి ప్రజల సంతోషాన్ని చూసి తనకు కూడా ఆర్థికసాయం చేయాలని అనిపించ డంతో రూ.5 లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. పోరెడ్డి నరసింహారెడ్డి టంగుటూరు గ్రామా నికి మనుమడు కావడంతో తాను కూడా రూ.50 వేలు అందిస్తానన్నారు. వెలువలి నారాయణరెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, గ్రామ నాయకులు ఖాదర్‌బాష, జడ్పీటీసీ భాస్కర్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

షాహుస్సేన్‌వల్లి దర్గాలో ఘనంగా ఉరుసు



పూల దుప్పటి సమర్పిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్: స్థానిక బంగారు అం గళ్ల వీధిలోని సయ్యద్ షా హుస్సేన్‌వల్లి దర్గా లో నూతన చందమామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉరుసు మహోత్సవం ఘనం గా నిర్వహించారు. గుల్బర్గాలో ఖ్వాజాగరీబ్ బందెనవాజ్‌లో మాదిరిగా జరిగే ఉరుసును దర్గాలో నిర్వహించారు. 200 మందికి అన్న దానం చేశారు.న్యూచందమామ కమిటీ అధ్య క్షుడు షేక్ తాజుద్దీన్, ఉపాధ్యక్షుడు షబ్బీర్, సభ్యుడు దస్తగిరి, ముజ్వార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి

ప్రొద్దుటూరు టౌన్: ప్రభుత్వ సంక్షేమ పథ కాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సి పల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి పేర్కొ న్నారు. గురువారం 38వ వార్డు చెత్తకొట్టా లకు చెందిన రూన్సీ మహిళా సమాఖ్య మ హాసభను గురువారం సాయంత్రం సర్వతీ విద్యామందిరం హైస్కూలులో నిర్వహిం చారు. సమాఖ్యలోని 31 సంఘాల ఆడిట్ లావాదేవీలను సభ్యులకు చదివి వినిపిం చారు. సమాఖ్య ఆదాయం రూ.4,65,062 ఉం దని తెలిపారు. ఎస్ఎల్ఎఫ్ నిధి రూ. 15,51,029 ఉందని వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ పథకాల గురించి తెలు సుకోవాలన్నారు. గ్యాస్ కనెక్షన్ లేనివారు దరఖాస్తు చేసుకోవాలని, తెల్లరేషన్‌కార్డుదా రులకు రూ.500లకే కుళాయి కనెక్షన్ మం జూరు చేస్తామన్నారు. మహిళలు బ్యాం కుల ద్వారా రుణాలు తీసుకుని ఆర్థికంగా బలో పేతం కావాలన్నారు. డ్వాక్రా సంఘాలకు త్వరలో వడ్డీ చెల్లించడానికి ముఖ్యమంత్రి అంగీకరించారన్నారు. సీఎం ఆరోగ్య కేంద్రాల నుసద్వినియోగం చేసుకోవాలన్నారు. కమిష నర్ శేషన్న మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం, శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కో రారు. సీఎం ఆరోగ్య కేంద్రాల్లో ఉమెన్ హెల్త్ క్లబ్‌లను ఏర్పాటుచేశారని, వాటిలో మీ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఆర్థిక లావాదేవీలను, జమా లెక్కలను ఆర్‌పీలు, ఓపీల ద్వారా తెలుసుకో వాలని కోరారు. కుళాయిలు, మరుగుదొడ్లు, గ్యాస్ కోసం దరఖాస్తు చేస్తే త్వరగా మంజూరు చేస్తామన్నారు. సురక్షిత మంచినీ రు, శుభ్రత పాటిస్తే నాటికి రూ.70 పొదుపు చేసినట్లేనన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షురాలిగా పి.జ్ఞానదేవి, కార్యదర్శిగా డి.అంజనమ్మ, కోశాధికారి ఎస్.స్వర్ణలతలను ఎన్నుకున్నారు. మెప్మా పీడీ రామమోహన్, మాజీ కౌన్సిలర్ కొండయ్య, ఇన్‌చార్జి టీఎంసీ హరిత, సీవోలు విమల, ఉషా, ఆదినారా యణ, జ్యోతి, ఆర్పీ రాజేశ్వరి, ఓపీ వెంకటసు బ్బమ్మ, రమ, నాగేశ్వరి పాల్గొన్నారు.

జనం పాట్లు పట్టవా..?

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా ఏడు నెలలుగా ఆ కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.. ఇంట్లోకి వెళ్లాలన్నా.. బయటికి రావాలన్నా చెక్కలపై నడవాల్సిందే.. కాలనీ నుంచి బయటికి వెళ్లాలంటే నడక సాగించాల్సిందే.. అదికూడా అతికష్టంగా.. ఎందుకంటే రోడ్డంతా కంకర గుట్టలు.. రాళ్లు... ఇతర ఇంటి నిర్మాణ మెటీరియల్.. భగత్‌సింగ్‌కాలనీవాసుల దుస్థితి ఇలా ఉన్నా అధికారులుగానీ, నాయకులుగానీ అటుగా కన్నెత్తి చూసిన పాపానపోలేదు. వీళ్ల గోడు ఎవరు తీరుస్తారో మరి..



రోడ్డుపై అడ్డంగా కంకర

ప్రొద్దుటూరు కల్చరల్: మండలంలోని గోపవరం పంచాయతీ భగత్‌సింగ్‌కాలనీ లో కాలువ నిర్మాణ పనులు ఏడు మాసాల నుంచి నత్తనడకన సాగుతోంది. భగత్ సింగ్‌కాలనీలోని మూడో వీధిలో ఓ వైపు కాలువ నిర్మాణానికి ఇళ్లలోకి వెళ్లే తావ లను తొలగించారు. గుంతలు తవ్వారు. అప్పట్నుంచి సర్పంచ్ పనులను చేపట్టలేదు. కాలువ నిర్మాణానికి ప్రారంభంలో పంచాయతీ తీర్మానం చేయకపోవడం, సాంకేతిక అనుమతి లేకుండానే పని చేసినట్లు తెలుస్తోంది. అప్పటి నుంచి నిర్మాణానికి అవ సరమైన రాళ్లను ఇళ్ల వద్ద గుట్టలు గుట్టలుగా ఉంచడంతో వాహనాల రాకపోక లతో పాటు వృద్ధులు, చిన్నపిల్లలు నడవడం కష్టంగా మారిందని స్థానికులు తెలిపారు. మూడుమాసాల అనంతరం 14వ ఆర్థిక సంఘం నిధులతో భగత్‌సింగ్ కాలనీలోని పలు వీధుల్లో మురుగు కాలువల నిర్మాణానికి పంచాయతీ సమావే శంలో తీర్మానం చేశారు. ఈ కాలువల నిర్మాణానికి దాదాపు రూ.13లక్షలను వెచ్చిం చాలని సమావేశంలో నిర్ణయించారు. ఈనేపథ్యంలో కాలువ నిర్మాణ పనుల్లో కొంత మేర కాంక్రీటు బెడ్ పనులను చేసి నిలిపేశారు. 14వ ఆర్థిక సంఘం నిధుల్లో కొన్ని మార్పులు, చేర్పులు చేయాల్సి రావడంతో నిధులు లేక సర్పంచ్ నిర్మాణ పనులను నిలిపేసినట్లు సమాచారం. ఏడు మాసాలకుపైగా నిర్మాణ పనులకు సంబంధించి కంకర తదితర మెటీరియల్ రోడ్డుపై వేయడంతో ఇబ్బంది అవుతోందని వా హనదారులు తెలిపారు. అంతేగాకుండా ఇంటి ముందు గుంతలు తీయడంతో ఇంట్లోకి చెక్కలపై వెళ్లాల్సి వస్తోందని, దీంతో కష్టంగా ఉందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఆనందరావు దృష్టికి తీసుకెళ్లగా నిధుల సమస్య తోనే నిర్మాణ పనులు ఆగిపోయినట్లు చెప్పారు. సర్పంచ్ దేవీప్రసాద్‌రెడ్డికి ఫోన్ చేయగా ఆయన లిఫ్ట్ చేయలేదు.

- కాలువల నిర్మాణానికి నిల్వ ఉంచిన మెటీరియల్‌తో ఇబ్బందులు
- ఇంటి ముందు చెక్కలపై జనం ఇబ్బంది
- ఏడు నెలలుగా అతీగతీలేని వైనం
- భగత్‌సింగ్‌కాలనీలో దుస్థితి ఇదీ...



మురుగు కాలువపై వేసిన చెక్కలపై వెళుతున్న మహిళ

సినిమా గైడ్
ప్రొద్దుటూరు

సుధ	గౌతమ్‌నంద
వెంకటేశ్వర	నక్షత్రం
బీవీఎస్	దువ్వాడ జగన్నాథమ్
ఆరవేటి	ఎదురులేని మనిషి
అర్చన	సతీలీలావతి
చాంద్	అంధగాడు
సినీ హబ్: స్క్రీన్-1	ఫిదా
స్క్రీన్ -2	దువ్వాడ జగన్నాథం
స్క్రీన్ -3	వాసుకి

హలో.. ఆంధ్రజ్యోతి

- మీకు సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.
- ప్రొద్దుటూరు - 9985411190
- పుట్టపర్తి సర్కిల్, - 9000885325
- క్రైం - 9490633105
- కల్చరల్ - 9966349431
- టౌన్ - 9866885470
- ప్రొద్దుటూరు అర్బన్ -8341751401
- రాజుపాళెం - 9642093626

ప్రైవేటు విద్యాసంస్థల శ్రమదోపిడీని అరికట్టాలి

జమ్మలమడుగు రూరల్: ప్రైవేటు విద్యా సంస్థల్లో ఉపాధ్యాయుల శ్రమ దోపిడీని అరిక ట్టాలని ఏఐవైఎఫ్ సభ్యుడు ఎం.ప్రసాద్ తెలి పారు. గురువారం సాయంత్రం ఆయన విలే కరులతో మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసం స్థల్లో ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నార న్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపా ధ్యాయులకు సరైన వేతనం ఇవ్వడంలే దన్నారు. అలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఉర్దూ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు

- వక్ఫ్‌బోర్డు స్థలాల పరిశీలన

ప్రొద్దుటూరు టౌన్: ఉర్దూ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్న ముస్లిం మైనార్టీల కోరిక త్వరలో నెరవేరనుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాల ఏర్పాటుకు ఆర్‌జేడీ పి.పద్మా వతి ముస్లిం మైనార్టీ ప్రముఖులతో ఎస్‌సీఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరస రఫరాల శాఖ చైర్మన్ మల్లెల లింగారెడ్డి మా ట్లాడుతూ కళాశాల ఏర్పాటు చేసి క్లాసులు ప్రారంభించడానికి కృషి చేస్తానని, విద్యార్థు లను కళాశాలలో చేర్పడానికి కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ వై.ఎస్.జ బివుల్లా మాట్లాడుతూ ఇందుకు సమష్టి కృషి అవసరమన్నారు. అంజుమన్ కమిటీ అధ్యక్షు డు టీడీపీ నాయకుడు వి.ఎస్.ముక్తియార్ మా ట్లాడుతూ మోడంపల్లె మసీదు స్థలంలోగానీ, మైదుకూరు రోడ్డులోని నజీరుల్లా మఠం స్థ లంలోగానీ, ఉర్దూ జూనియర్ కళాశాల స్థలంలో కానీ కళాశాల ఏర్పాటు చేయవచ్చని సూచించారు. ఉపాధ్యాయ సంఘాల నాయ కులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఒక్క ఉర్దూ డిగ్రీ కళాశాల లేకపో వడం దురదృష్టకరమన్నారు. కళాశాల ఏర్పాటు చేస్తే కేంద్ర మానవ వనరుల అభి వృద్ధి శాఖ ద్వారా నిధులు మంజూరు చేయిం చడానికి కృషి చేస్తానన్నారు. ఆర్‌జేడీ పద్మావతి మాట్లాడుతూ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రస్తుతానికి ఎస్‌సీఎస్ ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రారంభిస్తామన్నారు. అనంతరం మోడంపల్లె వక్ఫ్‌స్థలంలో ఉన్న 3.5 ఎకరాల స్థలాన్ని, బొంగు బజార్‌లోని 5.10 ఎకరాల స్థలం, ఆర్డీవో కార్యాలయం వద్ద ఉన్న అయిదు ఎకరాల ప్రభుత్వ స్థలాలను ఆర్‌జేడీ పరిశీలించారు.ఎస్‌సీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుబ్బి రెడ్డి, కడప ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బనరసయ్య, ప్రభుత్వ చీఫ్ ఖ్వాజీ ఇనా యతుల్లా, టీడీపీ నాయకులు ఖాజామొహి ద్దీన్, వైయస్‌మహమూద్, నూరి, పరీద్, సాధు గోపాలకృష్ణ, స్పందన సుబ్బరామిరెడ్డి, రచయిత జింకా సుబ్రమణ్యం, కవి ఎ.సి.దస్త గిరి, అడ్వకేట్ అబిద్‌హుస్సేన్ పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

కడప సిటీ	: 9985411176	వినాయకనగర్	: 9849744014	మారుతీనగర్	: 9849117632
సెవెన్‌రోడ్స్	: 9985921355	కడప అర్బన్	: 9052239140	స్పోర్ట్స్	: 9059064398
కోటిరెడ్డిసర్కిల్	: 9347422385	ఐటిఐసర్కిల్	: 8886959903	వైవీయూ	: 9492563188
కడప క్రైం	: 9885477301	రూరల్	: 8520888323	ప్రకాష్‌నగర్	: 9866445574
రిమ్స్	: 9160619141	ఎర్రముక్కపల్లె	: 7702707108	రవీంద్రనగర్	: 9949232217

కాలిబాట వదిలితేనే పైరు పదిలం

● వరి నాట్లలో సమగ్ర యాజమాన్యం తప్పని సరి ● ఏడీఏ నరసింహారెడ్డి

కడప, ఐటిఐ సర్కిల్ : వరిపంట వేసే రైతులు అధిక దిగుబడులు కోసం సమగ్ర యాజమాన్య పద్ధతులు తప్పని సరిగా పాటించాలని కడప వ్యవసాయ డివిజన్ జాయింట్ డైరెక్టర్ నరసింహారెడ్డి తెలిపారు.

సమగ్ర సాగుపద్ధతులు

వరి నాట్లు వేయటానికి 15 రోజుల ముందుగానే పొలాన్ని దుమ్మచేయడం ప్రారంభించి రెండు మూడు దఫాలుగా మురగబెట్టాలి. పొలమంతా సమానంగా చేసుకోవలి. రేగడి భూముల్లో రెండు రోజుల ముందుగానే ఈ కార్యక్రం పూర్తి చేసి నాట్లు వేసుకోవాలి. నారు తీసే సమయంలో మొక్కలు లేత ఆకుపచ్చగా ఉండాలి. నాలుగా నుంచి ఆరు ఆకులున్నపుడు నాటాలి. ముదురు నారు నాటితే దిగుబడులు తగ్గుతాయి. చదరానికి 33 మూనలు (మొక్కలు) ఉండేలా నాటుకోవాలి. (సెం.మీకి) కాలిబాటలు తీయడం వల్ల పైరుకు గాలి, వెలుతురు బాగాసోకి చీడపీడల ఉధృతి తగ్గుతుంది. అలాగే కలుపు అనువుగా ఉంటుంది. భూసారం ఎక్కువగా వున్న పొలాల్లో తక్కువ కుదుళ్ల వుండేలా నాటాలి. అలాగే ముదురునారు నాటేటప్పుడు కుదుర్ల సంఖ్య పెంచి కుదురుకు 4, 5 మొక్కలు నాటాలి. అలాగే నాటినప్పుడు నత్రజని, మామూలుగా వేసేదానికన్నా 25శాతం ఎక్కువ వేయాలి. నారు తక్కువగా పెట్టి నాట్లు వేసుకోవాలి.


పొలాల్లో కాలిబాటలు ఏర్పాటును చూపుతున్న ఏడీఏ నరసింహారెడ్డి

ఎరువులు, కలుపునివారణ

ఎకరాకు 96కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం, 32కిలోల పొటాష్ అవసరం. నత్రజని మూడుభాగాలుగా చేసి దగ్గు, అంకురం దశలో వేసుకోవాలి. భాస్వరం ఒకేసారి వేసుకోవాలి. తేలికపాటి నేలల్లో సగం దమ్ము వేయాలి. నాటిన మూడు, నాలుగురోజులలోగా నీరు పలుచగా చేరగా వేసిన ఎకరాకు లీటరు బూటాక్లోర్ లేదా అర లీటరు ప్రెటిటక్లోర్ లేదా అర లీటరు అవిలోపాస్ పది కిలోల ఇసుకలో కలిపి పొలమంతా సమానంగా చల్లితే కలుపు సమస్య తగ్గుతుంది. నాటిన 15 నుంచి 20రోజుల సమయంలో ఎకరాకు 50గ్రాముల ఇధార్ఫ్ సుల్ఫరాన్ 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. నాట్లు వేసిన రెండు నుంచి ఆరు వారాల్లో పైరు సరిగా ఎదగక జింకులోపం రావచ్చు. ముదురాకు చివరల్లో మధ్య అనేకు ఇరువైపుల తుప్పుమచ్చలు లేదా ఇటుక రంగు మచ్చలు కనబడతాయి. దీన్ని నివారణకు రెండు గ్రాముల జింకు సల్ఫేట్ లీటరు నీటికి కలిపి ఐదురోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి.

ఖాదరీ దర్గా ఉరుసు ఉత్సవాలు ప్రారంభం


కడప నగరం కాగితాలపెంట సర్కిల్‌లో ఖాదరీ దర్గా

కడప, కోటిరెడ్డిసర్కిల్: కడప నగరం కాగితాలపెంట సర్కిల్‌లో హజరత్ పీర్-ఓ-ముర్‌షద్ సయ్యద్ రసూల్ సాహెబ్ ఖిబల-ఎ-చిష్తివుల్ ఖాదరీ దర్గా ఉరుసు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉరుసులో భాగంగా గురువారం పక్కీర్ల మేళతాలాల మధ్య గంధం సమర్పించారు. శుక్రవారం చాందిని ఊరేగింపు ఉంటుందని రాత్రి అన్నదాన కార్యక్రమం ఉంటుందని ముజవర్ సయ్యద్ మహబూబ్ బాష తెలిపారు ఈ ఖాదరీ దర్గాలో ప్రార్ధనలు చేయడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. కుల మతాలకు అతీతంగా దర్గాను చాల మంది సందర్శించి కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారని తెలిపారు. ఇంతటి పవిత్రత కలిగిన దర్గాలో ఉత్సవాలను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఎంఆర్‌టీకాతో రూబెల్లా, తట్టు వ్యాధులు దూరం

పోరుమామిళ్ల : ఎంఆర్‌టీకాతో రూబెల్లా, తట్టు వంటి వ్యాధులు దూరమవుతాయని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నాగరాజు అన్నారు. గురువారం ఆయన పోరుమామిళ్లలో పిల్లలకు ఎంఆర్ టీకాలు వేశారు. అలాగే ఓఎల్‌ఎఫ్ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో మందికి ఎంఆర్ టీకాలు వేశారు.

సినిమా గైడ్

కడప సినిమాలు

మురళి	: జయజానకి నాయక
రవి	:నేనే రాజు నేనే మంత్రి
సుధ	: ఫిదా
ప్రతాప్	: జయజానకి నాయక
అమీర్	: టాయలెట్ ఎక్ ప్రేమ్‌కథ
రమేష్	: నేనే రాజు నేనే మంత్రి
తాహర్	: లిప్‌స్టిక్ అండర్‌మై బుర్కా
అప్సర	: లై
రాజా	: లై
ఎస్‌ఆర్	: లై

ప్రాథమిక పాఠశాలలో టీకాలు పంపిణీ

కడప, ఎర్రముక్కపల్లె : కడప కాగితాల పెంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తట్టు, రూబెల్లా వ్యాధి నిరోధక టీకాలను పిల్లలకు వేయించారు. తల్లిదండ్రులు హాజరై తమ పిల్లలకు టీకాలు వేయించుకున్నారు. అయితే కొందరు ముస్లిం తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకాలు వద్దని చెప్పారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎం వారికి టీకాల ద్వారా కలిగేన ఉపయోగాలు వివరించారు. అనంతరం వారి పిల్లలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కరీమున్నిసా, ఉపాధ్యాయులు ముబారక్ ఆలీ, ఏజెస్‌ఖాన్, సాయేరపర్వీన్, అయేషాబేగం పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం

కడప, మారుతీనగర్ : ఆర్టీసీ గ్యారేజీ ఔట్‌సోర్సింగ్ (ఉద్యోగుల) కాంట్రాక్టర్‌పై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని పలువురు గ్యారేజీలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ కార్మికులు కె.కొండయ్య, వి.రామస్వామి, పి.వెంకటయ్య, ఎస్.లక్ష్మి, పి.సుబ్బరాయుడు అన్నారు. తమ జీతభత్యాలకు సంబంధించిన బ్యాంకు పుస్తకాలు, ఏటీఎం కార్డులు తమ వద్దే వున్నాయన్నారు. తాము కోరినప్పుడు సెలవులు మంజూరు చేస్తున్నారన్నారు. కాగా తాము విధులకు రాని రోజున జీతం నుంచి రోజువారీ వేతనం కట్ చేయడం సహజమన్నారు. కాంట్రాక్టర్ నుంచి తమకు ఎటువంటి ఒత్తిడి లేదన్నారు.

హోంగార్డు సతీమణికి

ఉద్యోగ నియామక పత్రం అందజేసిన ఎస్పీ


పద్మావతికి హోంగార్డు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎస్పీ బాబూజీ

కడప, క్రైం : అనారోగ్యంతో గత నెల మృతి చెందిన హోంగార్డు శ్రీకాంత్ సతీమణి పద్మావతికి హోంగార్డుగా ఉద్యోగం కల్పిస్తూ నియామకపత్రాన్ని ఎస్పీ అట్టాడ బాబూజీ గురువారం అంద జేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోం గార్డుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తామన్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన సిబ్బంది కుటుంబాలకు మానవతా ధృక్పధంతో ఉద్యోగం ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ తనకు హోంగార్డుగా ఉద్యోగం అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తమ కుటుంబం ఎస్పీకి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయ్‌కుమార్, ఆర్ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వర్షా కాలంలో అప్రమత్తంగా ఉండాలి

రైల్వే కడప ఎస్ఎస్ఈ శ్రీనివాసులరెడ్డి

కడప, ఎర్రముక్కపల్లె : వర్షా కాలంలో రైల్వేట్రాక్‌పై పలు సమస్యలు వచ్చే అవకాశముంది. అప్రమత్తంగా ఉండాలని సేల్ సెంట్రల్ రైల్వే గుంతకల్ డివిజన్ కడప సీనియర్ సెక్షన్ ఇంజనీరు ఎన్.శ్రీనివాసులరెడ్డి హెచ్చరించారు. రైల్వేట్రాక్‌పై ట్రాక్‌మ్యాన్ కీమ్యాన్‌లదే ప్రధాన పాత్ర అని స్పష్టం చేశారు. కడప సీనియర్‌సెక్షన్ ఇంజనీరు కార్యాలయంలో గురువారం కీమ్యాన్, ట్రాక్‌మ్యాన్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో అధిక వర్షాలు కురియునప్పుడు రైల్వే బ్రిడ్జీలపై ప్రవాహం పెరిగి ప్రమాదాలు హెచ్చరించేస్థాయికి వచ్చే అవకాశముందని చెప్పారు. తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. అప్పుడే నిర్భయంగా ఉండగలమన్నారు. ట్రాక్‌పై ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే సంబంధిత అధికారితో సంప్రదింపులు చేసి తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో అందరూ అందుబాటులో ఉండాలని చెప్పారు. తమపై ఎంతో మంది ఆధారపడి ఉన్నారన్నారు.

ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఈ కొండారెడ్డి, వెంకటేశ్వరరావు, జెఈ అమరేంద్రప్రసాద్‌తో పాటు ట్రాక్‌మ్యాన్లు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎస్ఎస్ఈ శ్రీనివాసులరెడ్డి

శిక్షణా కార్యక్రమానికి తరలివెళ్లిన టీడీపీ నాయకులు

గాలివీడు: మండలంలోని టీడీపీ నాయకులు గురువారం తిరుపతిలో జరిగే టీడీపీ శిక్షణా కార్యక్రమానికి తరలివెళ్లారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుంచి గ్రామ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండల టీడీపీ అధ్యక్షుడు మందపాటి రవీంద్రబాబు ఆధ్వర్యంలో తిరుపతి శిక్షణా శిబిరానికి వెళ్లారు. ఉపాధ్యక్షుడు పార్ధసారధిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మురళీమోహన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటరామిరెడ్డి, రామక్రిష్ణారెడ్డి తదితరులు వెళ్లారు. తిరుపతికి వెళుతూ గురువారం ఉదయం రవీంద్రబాబు గాలివీడులో మాట్లాడుతూ టీడీపీలో అన్నింటా క్రమశిక్షణ ముఖ్యమన్నారు. రానున్న 2019 ఎన్నికల్లో టీడీపీ ఇన్‌చార్జి రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటిలో టీడీపీ విజయదుందుభి మ్రోగించడం ఖాయమని జోష్యం చెప్పారు.

రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోండి



రెవెన్యూ కార్యక్రమంలో అర్జీలను స్వీకరిస్తున్న తహసీల్దార్ భవాని

గాలివీడు: చుక్కల పట్టాల భూములు కల్గిన రైతులు వారి భూములకు సంబంధించిన సరైన ఆధారాలతో మీసేవలో దరఖాస్తు చేయాల్సిందిగా తహసీల్దార్ భవానీ రైతులకు సూచించారు. గురువారం ప్యారంపల్లె గ్రామం రెడ్డివారిపల్లెలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చుక్కల భూములు 12 సంవత్సరాలపైబడి వారసత్వంగా పొందిన ఆధారాలు, ఈసీ, ఆర్‌హెచ్ నకలు జతపరచాలని కొనుగోలు ద్వారా భూములు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నకళ్లతో పాటు ఈసీని దరఖాస్తుకు పొందుపరిచి మీసేవ ద్వారా దరఖాస్తు చేయాలన్నారు. ఈ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్థాయిలో కమిటీ పరిశీలించి తగిన ఆమోదం తెలుపుతుందన్నారు. గ్రామ సభలలో వచ్చిన ఫిర్యాదులను గ్రామ సభల్లోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఈ గ్రామ సదస్సులో ఆర్‌ఐ యునీత్‌కుమార్‌రెడ్డి, సర్వేయర్ బాలాజీ, వీఆర్‌వో ఈశ్వరయ్య, సర్పంచ్ బయమ్మ, టీడీపీ నాయకులు డాక్టర్ రామచంద్రారెడ్డి, ధర్మారెడ్డి, వీఆర్‌ఏ విజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంతర పంటల సాగుకు అనుకూలం

● మండల వ్యవసాయాధికారి రామాంజేయచారి

గాలివీడు: బుధ, గురువారాల్లో కురిసిన వర్షం అంతర పంటల సాగుకు అనుకూలమని మండల వ్యవసాయాధికారి రామాంజేయచారి పేర్కొన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గురువారం మండలంలో 27.2 మి.మీ వర్షపాతం (పదును) నమోదైందన్నారు. ఈ పదును వర్షం ద్వారా ఖరీఫ్ వేరుశనగ పైరు సాగుకు సమయం పూర్తయిందని, ప్రస్తుతం మెట్ట భూముల్లో అంతర పంటల సాగుకు ఈ వర్షం అనుకూలమన్నారు. ప్రస్తుతం మండలంలో 3 వేల హెక్టార్లకు పైగా ఖరీఫ్ వేరుశనగ పైరు సాగైందని, ఇంకా ఏఈవోలు, ఎంపీఈవోలు గ్రామాల్లో ఈ-పాస్ యంత్రాల ద్వారా పంటల సాగును నమోదు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం సబ్సిడీతో 168 టన్నుల జిప్సం, 10 టన్నుల జింక్ సల్ఫేట్, 200 కేజీల బోరాన్ రైతులకు అందించారన్నారు. మెట్ట భూముల్లో అనుము, అలసంద, ఆముదం, పెసలు వంటి అంతర పంటలు సాగు చేయాల్సిందిగా రైతులకు ఏవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అనూష, ఎంపీఈవోలు నాగరాజు, ప్రత్యూష, భాగ్యమ్మ, రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీఓ రవికుమార్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె: మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాపులకు సబ్సిడీ రుణాలు అందించేందుకు గురువారం స్థానిక ఎంపీడీవో సభాభవనంలో ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో 2015-16-17-18 సంవత్సరానికి సంబంధించి దరఖాస్తులు చేసుకున్న 185 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎస్సీ 24, ఎస్టీ 2, బీసీకి 50, మైనార్టీలకు 20, కాపులకు 75 యూనిట్లు మంజూరయ్యాయని, అర్హులను గుర్తించి తొందరలో సబ్సిడీ రుణాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ హైదర్‌వలి, కార్పొరేషన్ అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు పూర్తి

రామాపురం: మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు పూర్తయినట్లు ఎంపీడీవో అబ్దుల్ రహీం తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎస్‌బీఐ రాయచోటి బ్రాంచ్, ఎస్‌బీఐ రామాపురం బ్రాంచ్, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రామాపురం బ్రాంచ్ అధికారులు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు.

కంప్యూటర్ విద్య... అందని ద్రాక్ష

● మూలకు చేరిన కంప్యూటర్లు ● 250 మంది కంప్యూటర్ టీచర్లు రోడ్డుపాలు



లక్కిరెడ్డిపల్లె: శాస్త్ర సాంకేతికాలు అభివృద్ధి చెందుతున్న ఈ యుగంలో విద్యార్థులను టెక్నాలజీ వైపు మళ్లించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ బోధన విద్యను ప్రవేశపెట్టారు. అయితే కంప్యూటర్ విద్య విద్యార్థులకు అందని ద్రాక్షలాగా మూన్నాళ్ల ముచ్చటగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 2008లో అప్పటి ప్రభుత్వం కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టింది. దీంతో జిల్లాలోని ప్రతి ఉన్నత పాఠశాలకు 11 కంప్యూటర్లు, ఒక ఇంటర్నెట్, ప్రింటర్‌ను అందించింది. దీనివల్ల విద్యార్థులకు టెక్నాలజీ విద్యనందించినట్లు ఆయా పాఠశాలలోని విద్యార్థుల వివరాలు, గ్రేడింగ్ విధానం ఆన్‌లైన్ ద్వారా విద్యాశాఖకు అందించే విధానం కోసం ప్రవేశపెట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టినప్పటి నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు టెక్నాలజీ వైపు మొగ్గుచూపుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేవారు. 2008 విద్యాహక్కు చట్టం ప్రకారం కంప్యూటర్, ఆరోగ్య, విద్య బోధించాల్సిన ప్రభుత్వ బడుల్లో 2008 సెప్టెంబర్ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అట్‌ది డేట్‌ఆఫ్ సంస్థ ద్వారా జిల్లాలో ఉన్నత పాఠశాలల్లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. దాదాపు 1500కు పైగా రూ.2500 నుంచి 3 వేల వరకు వేతనాలు ఇచ్చి ఉపాధ్యాయులను నియమించింది. ఈ కంప్యూటర్ విద్య మూన్నాళ్ల ముచ్చటగా మారింది. ప్రతి పాఠశాలకు ఇచ్చిన 11 కంప్యూటర్లు కనీసం ఒక ఏడాది కూడా పనిచేయక మూలనపడ్డాయి. దీంతో 2013 సెప్టెంబర్‌లో కంప్యూటర్ బోధకులను విధుల నుంచి తొలగించారు. అప్పటి నుంచి వారి జీవితాలు బజారుపాలయ్యాయి. సర్వశిక్షా అభియాన్ నుంచి వచ్చే నిధులతో కంప్యూటర్ ఉపాధ్యాయులను నియమించుకుని విద్యార్థులకు కంప్యూటర్ విద్యను బోధించాలని ఉన్నత ఉపాధ్యాయులు చెబుతున్నప్పటికీ విద్యాశాఖ మాత్రం ముందుకు రావడం లేదని కంప్యూటర్ బోధకులు అంటున్నారు. ఈ ఏడాది పాఠశాల పునఃప్రారంభంలో పాఠశాలలో ఉన్న కంప్యూటర్లను రిపేరు చేయించి పాఠశాలలో కంప్యూటర్ బోధకులను నియమిస్తామని, ఇందుకు కంప్యూటర్ బోధకులను రెన్యూవల్ చేస్తామని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసినా ఆగస్టు గడుస్తున్నా ఇంత వరకు పట్టించుకోవడం లేదని కంప్యూటర్ బోధకులు అంటున్నారు. ఏదేమైనా ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య కొనసాగుతుందా లేదా అన్న అనుమానాలు విద్యార్థుల తల్లిదండ్రుల్లో గుబులు రేపుతున్నాయి.

రెన్యూవల్ చేస్తారనే ఆశ..



ఐదేళ్లపాటు రూ.2600 తో 7 గంటలు పనిచేశాం. 2013లో తొలగించారు. మళ్లీ కంప్యూటర్ బోధకులను రెన్యూవల్ చేసి విధుల్లోకి తీసుకుంటామని చెబుతున్నారు. ఇంతవరకు పట్టించుకోవడం లేదు.

- చక్రపాణి, కంప్యూటర్ బోధకుడు

వెలిగల్లులో విజృంభించిన విషజ్వరాలు

● మెరుగైన చికిత్సల కోసం పట్టణాలకు పరుగులు

గాలివీడు: మండలంలోని వెలిగల్లు గ్రామం పునరావాస కాలనీలో పలువురికి విషజ్వరాలు విజృంభించాయని మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మహబూబ్‌బాషా ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన వెలిగల్లులో మాట్లాడుతూ వలసల ఆంజనేయులు (7) అనే బాలునికి వారం రోజులుగా జ్వరం తీవ్రమై డెంగ్యూ జ్వరంగా మారడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. బండి మహమ్మద్ (42), జవహర్‌లాల్‌నాయక్ (40), ప్రమీళమ్మలకు జ్వరం తీవ్రంగా మారింది. డీలర్ బాషా భార్య మెహతాజ్‌కు వైరల్ ఫీవర్ సోకడంతో ఈమెను వైద్య చికిత్సల నిమిత్తం అనంతపురం జిల్లా కదిరికి తరలించారు. ఇలా ఎందరో జ్వరాల భారిన పడి తీవ్ర అస్వస్థకు గురవుతున్నారని మహబూబ్‌బాషా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ మందులు అందిస్తున్నా రోగాలు అదుపు కావడం లేదని ఆయన పేర్కొన్నారు. వెంటనే వైద్యాధికారులు వెలిగల్లులో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మృతుల కుటుంబాలకు పరామర్శ



మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుంటున్న రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం: మండలంలోని పడమటికోన దళితవాడలో డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన భానుప్రకాష్ పార్థివదేహానికి వైసీపీ నేత రాంప్రసాద్‌రెడ్డి గురువారం నివాళులర్పించారు. వీరి కుటుంబ సభ్యులను కలసి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. దహన సంస్కారాలకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. పారిశుధ్య చర్యలు చేపట్టి శుభ్రం చేయాలని సూచించారు. ఇప్పటికైనా స్పందించి గ్రామంలో జ్వరాలను అదుపు చేసి ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈయన వెంట మాజీ ఎమ్మెల్యే బావమర్ధి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

రామాపురం: గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దేవలానాయక్ అన్నారు. మండలంలోని సరస్వతిపల్లెలో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా రైతు వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి వారి సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశంలో ఎంఆర్‌ఐ వంశీధర్, వీఆర్‌వో నాగేశ్వరి, రైతులు పాల్గొన్నారు.



రైతుల నుంచి వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్

రెవెన్యూ సదస్సులో భారీగా దరఖాస్తులు

గోపవరం : రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా గురువారం వల్లెలవారిపల్లెలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వివిధ సమస్యలపై 30కిపైగా దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ నరసింహులు తెలిపారు. గురువారం మండలంలోని వల్లెలవారిపల్లెలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో ఇంత వరకు ఈగ్రామంలో వచ్చినన్ని అర్జీలు ఎక్కడా రాలేదన్నారు. వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో...

కనీస వసతులు కరువు

నీటి సమస్యతో మూతపడ్డ మరుగుదొడ్లు ● మధ్యాహ్న భోజనం అధ్వానం



నీరులేక మరుగుదొడ్డికి తాళం వేసిన దృశ్యం


ముద్దగా ఉన్న అన్నం


అధ్వానంగా ఉన్న మరుగుదొడ్డి


ముద్దగా ఉన్న అన్నాన్నే తింటున్న విద్యార్థులు

పోరుమామిళ్ల : ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. విద్యార్థులకు ఏ లోటు లేకుండా చూస్తున్నామని అధికారులు చెబుతున్న మాటలు కేవలం మాటలకే పరిమితమయ్యాయి. కనీస అవసరాలు నీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎ గ్రేడ్ బియ్యం సరఫరా చేయాలని జిల్లాస్థాయి అధికారులు చెబుతున్నా అవి గ్రామీణ ప్రాంతాల్లో అమలు కావడం లేదు. ఇలాంటి దుస్థితిలోనే పోరుమామిళ్లలో జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాలలో కొట్టుమిట్టాడుతోంది. ఈ పాఠశాలలో దాదాపు 135మంది విద్యార్థులు విద్యను అభ్యశిస్తున్నారు. కాశినాయన మండలంలోని నర్సాపురం, కలసపాడు మం డలంలోని రామాపురం, పోరుమామిళ్ల మండలంలోని ముసల్‌రెడ్డిపల్లె, రంగసముద్రం పంచాయతీ పరిధిలోని మహబూబ్‌నగర్‌కాలనీ బాలికలు ఉర్దూ విద్యను అభ్యశిస్తున్నారు. కాగా పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పందులు, మేకలు పరిసరాల్లో సంచరిస్తూ ఉన్నాయి. హైస్కూలు ఆవరణలో ఉన్నబోరులో నీరు ఇంకిపోయింది. దీంతో కొందరు విద్యార్థులు ఇంటి నుంచి నీరుతెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక గత విద్యాసంవత్సరం మధ్యాహ్న భోజనపథకానికి ఇచ్చిన బియ్యం దాదాపు 50కేజీల బస్తాలు 55 టిక్కీలు గ్రంథాలయం రూముల్లో నిల్వ ఉండి బియ్యం మగ్గిపోయి పురుగులు చేరాయి. ఇటీవల కొత్తగా 10క్వింటాళ్ల బియ్యం కూడా ఈ పాఠశాలలోకి చేరాయి. అయితే ముందుగా నిల్వ ఉన్న బియ్యాన్నే వంటఏజెన్సీవారికి ఇవ్వడంతో వారు వాటిని శుద్ధిచేసి అన్నం వండినా ముద్దగా మారిపోతుంది. దీంతో అన్నం తినలేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు, పాలకులు స్పందించి ఉర్దూహైస్కూల్లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

డీలర్లు నాసిరకం బియ్యమే ఇస్తున్నారు



ప్రభుత్వం ఏగ్రేడ్ బియ్యం అందివ్వమని చెబుతున్నా, డీలర్ల నుంచి నాసిరకం బియ్యం మాత్రమే వస్తున్నాయి. నీటి సమస్య పరిష్కారం కోసం రెండు రోజులకు ఒక్కసారి పంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. విద్యార్థులు తాగేందుకు మినరల్‌వాటర్‌ను కూడా ఏర్పాటు చేశాం, ప్రహరీ నిర్మిస్తే హైస్కూలుకు రక్షణగా ఉంటుంది, రెవెన్యూ అధికారులు నాణ్యమైన బియ్యం అందేలా చూడాలి

- సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు, జిల్లాపరిత్తు ఉర్దూహైస్కూలు.

ఎంఆర్‌టీకాతో రూబెల్లా, తట్టు వ్యాధులు దూరం

పోరుమామిళ్ల : ఎంఆర్‌టీకాతో రూబెల్లా, తట్టు వంటి వ్యాధులు దూరమవుతాయని డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగరాజు అన్నారు. గురువారం ఆయన పోరుమామిళ్లలో పిల్లలకు ఎంఆర్ టీకాలు వేశారు. అలాగే ఓఎల్ఎఫ్ బాలికల ఉన్నత పాఠశాలలో 240మంది విద్యార్థినులకు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 180 మందికి ఎంఆర్ టీకాలు వేశారు. కార్యక్రమంలో టేకూరుపేట ఇన్‌చార్జి వైద్యాధికారి శివక్రిష్ణ, విద్యాధికారి సాదు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భూసమస్యలను పరిష్కరించుకోవాలి

బి.కోడూరు : మండల పరిధిలోని రైతులు భూసమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ దుగ్గిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ప్రబలవీడు గ్రామ పంచాయతీలో రైతుల కోసం రెవెన్యూ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూముల ఆన్‌లైన్ సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్వేయర్, వీఆర్వోలు అమర్‌నాథ్‌రెడ్డి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు

కలసపాడు : స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బీసీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలు గురువారం ముగిశాయి. మండలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా స్వయం సమృద్ధికి యువత ఆన్‌లైన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. మండలంలోని స్టేట్ బ్యాంక్, ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంక్‌తోపాటు నర్సాపురం, పోరుమామిళ్లకు చెందిన ఆంధ్రాబ్యాంకు ప్రతినిధులు ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.

నేడు అట్లూరులో....

అట్లూరు : ఎస్సీ, ఎస్టీ, బీసీ, కార్పొరేషన్ రుణాలకు శుక్రవారం ఇంటర్వ్యూలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రెడ్డెయ్యనాయుడు పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు తమకు సంబంధించిన ఆధార్, రేషన్‌కార్డు సర్టిఫికెట్లు తీసుకొని ఉదయం 10గంటలకు మండల అభివృద్ధి కార్యాలయంలో హాజరు కావాలన్నారు.

సినిమాగైడ్

బద్వేలు	
శేఖర్	: గౌతమ్‌నంద
నౌషాద్	: ఫిదా
లక్ష్మీనరసింహ	: నక్షత్రం
పోరుమామిళ్ళ	
వెంకటేశ్వర	: ఫిదా
దేశాయి	: గౌతమ్‌నంద

ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలి


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి

పోరుమామిళ్ల : ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక చైతన్యభారతి పాఠశాల ఆవరణలో పోరుమామిళ్లలో నియోజకవర్గ ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాశినాయన, పోరుమామిళ్ల, బి.కోడూరు, కలసపాడు ప్రాంతాల్లో దాదాపు 4సంవత్సరాల నుంచి తీవ్ర దుర్భిక్షం నెలకొందన్నారు. కనీసం తాగేందుకు నీటికి కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యంతో నింపడానికి కాలువలకు మరమ్మతులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సోమశేఖర్‌రెడ్డి, కందుల శ్రీనివాసులరెడ్డి, మానవహక్కుల రాష్ట్ర కన్వీనర్ రవీంద్రనాథ్‌శర్మ, మల్లికార్జునరెడ్డి, సిద్దారెడ్డి, రమణాచారి, మౌళాలిగౌడ్ పాల్గొన్నారు.

సమయం పాటించండి : ఏపీఓ

కాశినాయన : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలు సమయం తప్పక పాటించాలని ఉపాధి ఏపీఓ చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం ఆయన రంపాడు పంచాయతీలోని ఓబుళాపురం గ్రామం వద్ద జరుగుతున్న పంట సంజీవని కుంటల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గరిష్టకూలి రూ.197 ప్రతి ఒక్కరూ పొందేలా పనిచేయాలన్నారు. గతంలో పనిచేసిన కూలి డబ్బులు తమకు అందలేదని పలువురు కూలీలు ఆయన దృష్టికి తేగా, నిధుల విడుదల్లో జాప్యం మూలంగానే ఇవ్వలేకపోయామన్నారు. ఈ నెల చివరినాటికి బకాయిలతో కలసి ప్రస్తుతం చేస్తున్న పనులకు కూడా కూలి అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈయన వెంట రంపాడు ఉపాధిక్షేత్రసహాయకుడు చెన్నయ్య పాల్గొన్నారు.

దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం చేయాలి

బద్వేలు : మున్సిపాలిటీ పరిధిలో పక్కా గృహానికి దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులందరికీ న్యాయం చేయాలని ఆర్పీఎం డివిజన్ కార్యదర్శి ఇ.ఓబులేసు పేర్కొన్నారు. గురువారం ఆర్పీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పక్కాగృహాల కోసం దరఖాస్తులు చేసుకున్న 500 మంది లబ్ధిదారులను తొలగించడం అన్యాయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తామని, దరఖాస్తులు చేసుకోవాలని చెబుతుంటే.. ఎప్పుడో నిర్మించుకున్న బిల్డింగులకు ఆధార్‌కార్డు లింకులు చేసి అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా హౌసింగ్ అధికారులు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్పీపీ నాయకులు రమణయ్య, ఇమ్మానియేలు, తదితరులు పాల్గొన్నారు.

రాచపూటి నాగభూషణం కళాశాలలో 'వనం - మనం'


మొక్కలను నాటుతున్న మున్సిపల్ చైర్మన్, విద్యార్థినులు

బద్వేలు : పట్టణంలోని రాచపూటి నాగభూషణం కళాశాల ఆవరణలో గురువారం వనం - మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. డిగ్రీ, పీజీకళాశాల ఎన్‌సీసీ విద్యార్థినుల ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత పెం పొందించే కార్యక్రమాన్ని చేపట్టి, మొక్కలు నాటారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎస్.పార్థసారథి, ఇన్‌చార్జి కమిషనర్ రవిప్రకాష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని సిద్దవటంరోడ్డులో డివైడర్ల మధ్య సీఎస్ఐ చర్చి నుంచి ఎన్జీఓ కాలనీ వరకు రహదారి వెంబడి మొక్కలు నాటారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎన్‌సీసీ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. పట్టణ కాలుష్యనివారణకు ఇవి ఎంతో ఉపయోగపడుతాయన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను మున్సిపాలిటీ తీసుకుంటుందని ఆయన తెలిపారు. కళాశాల ఏఓ ఆర్‌వి సాయిక్రిష్ణ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ఎన్‌సిసి క్యాడెట్లచేత ప్రతి ఏటా చేపడుతుంటామన్నారు. పట్టణంలోని చుట్టుపక్కల నివశించే ప్రజలు వీటి సంరక్షణ బాధ్యతను తీసుకొని కాలుష్యనివారణకు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ సత్యానారాయణ, ఎన్‌సిసి ఏఎన్ఓ లక్ష్మీదేవి, అధ్యాపకులు చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలకు దరఖాస్తులు చేసుకోండి

గోపవరం : మడకలవారిపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 811లో గుడిసెలు వేసుకున్న వారు ఇంటిపట్టాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ నరసింహులు తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 811లో గుడిసెలు వేసుకున్నవారు ఇంత వరకు ఇంటిపట్టాల కోసం దరఖాస్తులు చేసుకోలేదన్నారు. ఇందులో అర్హులైన వారు ఇంటిపట్టా కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ ఓబయ్య, ఆర్ఐ హరి, వీఆర్వో జగదీశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

బద్వేలు	9885304960
బద్వేలుటౌన్	9640614371
పోరుమామిళ్ల	9441284007
కలసపాడు	9491946171
కాశినాయన	9985408967
గోపవరం	8374482744
బి.కోడూరు	9441815476
అట్లూరు	8142454286

పుట్టినరోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు తెలియజేయాలనుకున్న సమాచారాన్ని అందించాలంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
99859 21354

మద్యం దుకాణాలను తొలగించాల్సిందే

● ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం ముట్టడి

ప్రొద్దుటూరు క్రైం : వసంతపేటలో ఉన్న ఐదు మద్యం దుకాణాలను తొలగించాలని డిమాండు చేస్తూ మద్యం వ్యతిరేక ఐక్య వేదిక ఆధ్వర్యంలో బీసీ ప్రజాచైతన్య సమాఖ్య, చైతన్య మహిళా సంఘం, రాయలసీమ స్టూడెంట్ ఫోరం, విప్లవ రచయితల సంఘం ప్రతినిధులు, మహిళలు, స్థానిక ప్రజలు ప్రొద్దుటూరు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ముట్టడికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సహా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గొర్రె శ్రీనివాసులు, సీపీఎం నాయకులు సత్యనారాయణ, సీపీఐ నాయకులు సుబ్బరాయుడు, జమాతే ఇస్లామి హింద్ నాయకులు మహబూబ్‌ఖాన్ ముట్టడిలో పాల్గొన్నారు. గురువారం ఉద్యమకారులు స్థానిక తొగటవీర క్షత్రీయ కల్యాణ మండపం నుంచి ర్యాలీగా పవర్‌హౌస్ రోడ్డులోఉన్న ప్రొద్దుటూరు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించారు. దీన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వసంతపేటలో నిబంధనలకు విరుద్ధంగా ఏ ర్పాటు చేసిన ఐదు మద్యం దుకాణాలను అక్కడి నుంచి తొలగించాలని నినదించారు. ఈ సందర్భంగా మద్యం వ్యతిరేక ఐక్య వేదిక కన్వీనర్ పద్మ, మానవహక్కుల వేదిక కన్వీనర్ జయశ్రీ, చైతన్య మహిళా సంఘం నాయకురాలు సర్తాజ్ మాట్లాడుతూ వసంతపేటలో గుడి, బడి సమీపంలో వరుసగా ఐదు మద్యం దుకాణాలకు ఏ విధంగా అనుమతి ఇచ్చారని ఎక్సైజ్ అధికారులను నిలదీశారు. ఈ మద్యం దుకాణాల వల్ల మహిళలు అ ప్రాంతంలో ఒంటరిగా వెళ్లలేని పరిస్థితి ఉందని, సమీప నివాసాల్లో ఉంటున్న వారు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు. కాగా ఓ మహిళ మద్యం దుకాణాలను తొలగించకపోతే, తన ఒంటిపై మద్యం పోసుకుని నిప్పంటించుకుంటానని హెచ్చరించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయశేఖర్ ఉద్యమకారులతో మాట్లాడారు. మద్యం దుకాణాల వల్ల స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఈఎస్ పేర్కొన్నారు. సమస్యను తన దృష్టికి తెస్తే, పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.



ఆందోళనకారులకు మద్దతుగా ముట్టడిలో పాల్గొన్న ఎమ్మెల్యే రాచమల్లు, మాట్లాడుతున్న ఎక్సైజ్ ఈఎస్ విజయశేఖర్

ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకోండి-రాచమల్లు

ఈఎస్ విజయశేఖర్‌తో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. వరుసగా ఐదు మద్యం దుకాణాలు ఉండటంతో అక్కడి ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకోవాలన్నారు. ముందుగా మద్యం వ్యాపారులు ప్రజలకు ఇబ్బంది లేకుండా వాహనాల పార్కింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవడంతో పాటు, మద్యం దుకాణాల ముందు మద్యం తాగనివ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

అంతకు ముందు కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గొర్రె శ్రీనివాసులు, సీపీఎం నాయకులు సత్యనారాయణ, సీపీఐ నాయకులు సుబ్బరాయుడు, ఆర్‌ఎస్‌ఎఫ్ నాయకులు భాస్కర్‌లు ఈఎస్ విజయశేఖర్‌తో మాట్లాడారు. వైసీపీ నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, చిప్పగిరి ప్రసాద్, జింకా విజయలక్ష్మి, బీసీ ప్రజాచైతన్య సమాఖ్య నాయకులు డాక్టర్ లక్ష్మీనరసయ్య, బొర్రా రామాంజనేయులు, జింకా సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్


గ్యాంగ్‌వర్క్‌లు బయలుదేరుతున్న కార్మికులు

ప్రొద్దుటూరు అర్బన్: మున్సిపాలిటీ పరిధిలో దోమల బెడదను తగ్గించడానికి పారిశుద్ధ్యంపై మున్సిపల్ అధికారులు స్పెషల్ డ్రైవ్ పెట్టారు. గురువారం 37వ వార్డులో మేస్త్రీ రెహమాన్ ఆధ్వర్యంలో 20 మంది పారిశుద్ధ్య కార్మికులు గ్యాంగ్‌వర్క్ చేపట్టారు. ముఖ్యంగా కాలువలో పేరుకున్న మురుగును తొలగించి ఆయిల్‌బాల్స్ వేశారు. చెత్త కుప్పలన్నీ ట్రాక్టర్లతో తొలగించారు. వీధులన్నీ శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. వీధుల్లో, కాలువల్లో చెత్తవేయరాదని పేర్కొన్నారు.

రుణ పత్రాల పంపిణీ


కౌలు రైతుకు రుణ పత్రాల అందజేస్తున్న దృశ్యం

రాజుపాళెం: తొండలదిన్నె గ్రామంలో కౌలు రైతులకు రుణ పత్రాలను ఏఈవో వెంకటకృష్ణారెడ్డి, మహేశ్వరి పంపిణీ చేశారు. ముందుగా కరీఫ్‌లో సాగైన పంటలను, వరి నారుమళ్లు, పత్తి పంటలను పరిశీలించి వాటిని తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలిచ్చారు. కౌలు రుణ పత్రాల ద్వారా రైతులు బ్యాంకు ద్వారా రుణం, రుణం, ప్రభుత్వం అందించే సబ్సిడీ తదితర వాటిని పొందవచ్చని వారు తెలిపారు.

ప్రొద్దుటూరు డీఎస్పీగా శ్రీనివాసులు



ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీసు అధికారిగా శ్రీనివాసులును నియమిస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు అందజేశారు. అనంతపురం పోలీసు ట్రైనింగ్ కళాశాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాసులును ప్రొద్దుటూరు డీఎస్పీగా బదిలీ అయ్యారు. ఇక్కడ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తూ ఉండిన పూజిత తెలంగాణకు బదిలీ చేసుకుని వెళ్లిన విషయం విదితమే. కాగా అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రొద్దుటూరు ఇన్‌చార్జి డీఎస్పీగా కడప ట్రాఫిక్ డీఎస్పీ భక్తవత్సలం అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఇళ్లకు డబ్బు కట్టి మోసపోవద్దు - ఎమ్మెల్యే


15వ వార్డులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు అర్బన్: ప్రభుత్వం నిర్మించి ఇచ్చే గృహాలకు రూ.50 వేలు, లక్ష డబ్బులు కట్టి మోసపోవద్దని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ప్రజలకు సూచించారు. గురువారం స్థానిక 15వ వార్డులో గృహాలు మంజూరైన లబ్ధిదారులతో అవగాహన సదస్సును కౌన్సిలర్ శివకుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలను మోసపుచ్చేందుకు గృహ నిర్మాణ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వం నిర్మించే అర్ధసెంటు, సెంటు స్థలంలో కష్టం చేసుకునే కుటుంబాలు ఎలా జీవిస్తాయో అధికారులు తెలుపాలన్నారు. పైగా లబ్ధిదారుల వాటాగా డబ్బులు వసూలు చేయడం, లబ్ధిదారుల పేరుపై రుణాలు తీసుకుని రూ.3లక్షల్లో నిర్మించే గృహాలను రూ.6 లక్షలు, రూ.8 లక్షలు ఖర్చు చేయడంలో భారీ కుంభకోణం ఉందన్నారు. లబ్ధిదారులు గృహాలపై వాస్తవ విషయాలు తెలుసుకుని అధికారులను నిలదీయాలని కోరారు. ఈ సమావేశంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

రేపు గండిక్షేత్రానికి ప్రత్యేక బస్సులు

ప్రొద్దుటూరు కల్చరల్:శ్రావణ శనివారాలను పురస్కరించుకొని శనివారం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిఎం హరి, సిఐ మహేశ్వరరెడ్డిలు తెలిపారు. మూడవ శనివారంను పురస్కరించుకొని పది నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశామని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మున్సిపాలిటీలో ఆధార్ కేంద్రం

● ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - చైర్మన్ రఘు

ప్రొద్దుటూరు అర్బన్: మున్సిపాలిటీలో ఆధార్‌కేంద్రాన్ని చైర్మన్ రఘురామిరెడ్డి ప్రారంభించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పాత కమిషనర్ చాంబర్‌లో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు ఏ సంక్షేమ పథకం అందాలన్నా ఆధార్‌కార్డు తప్పనిసరి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధార్ కేంద్రాలను ప్రభుత్వ కార్యాలయాల్లోనే ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆదేశాలిచ్చిందన్నారు. పట్టణ ప్రజలు ఆధార్ కేంద్రంలో కొత్త ఆధార్ తీసుకోవడంకానీ, మార్పులు, చేర్పులుగానీ ఇక్కడ వినియోగించుకోవచ్చని తెలిపారు. అలాగే అన్ని వర్గాల వారు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. ఎవరికైనా సమస్యలు ఉంటే తమతో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మార్కాపురం బాబు, టీడీపీ నేతలు నూరి, కొండయ్య, ఖాజామొహిద్దీన్, ఆధార్ కేంద్రం నిర్వాహకుడు అజం తదితరులు పాల్గొన్నారు.

SAI RAJESWARI INSTITUTE OF TECHNOLOGY
(Formerly known as Balaji Institue of Technology And Science)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu)
Balaji Nagar, Lingapuram, proddatur - 516362. Y.S.R.Dist. A.P.
Web : www.bitspdtr.com E-mail : principal.bitspdtr@gmail.com
SPOT ADMISSIONS II Year - B.TECH (LATERAL ENTRY) ECET-2017
The Candidates qualified / Not qualified in ECET-2017 or pass in Diploma / B.Sc Examination with 44.5% and above (OC), 39.5% and above (BC/SC/ST) can attend spot admissions on 14-08-2017 at 10:00 AM in the office of the institution with all original certificates for the vacancies available in II Year B.Tech CIVIL, CSE, ECE, EEE & MECH.
For Further Details
Contact :9491431176, 8498053343, 9703193419
PRINCIPAL

ఆంధ్రజ్యోతి దినపత్రిక, సండే మేగజైన్, నవ్య వీక్లీ, ABN ఆంధ్రజ్యోతిలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
: 99859 21354

రేపు గండిక్షేత్రానికి ప్రత్యేక బస్సులు

ప్రొద్దుటూరు కల్చరల్: శ్రావణ శనివారాలను పురస్కరించుకొని శనివారం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిఎం హరి, సిఐ మహేశ్వరరెడ్డిలు తెలిపారు. మూడవ శనివారంను పురస్కరించుకొని పది నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశామని, ప్ర యాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జువైనల్‌హోమ్ దగ్గర కంపు




జువైనల్‌హోమ్ వద్ద రోడ్డులో కుళిపోయిన చెత్తతో కంపుకొడుతుంది

కడప, రవీంద్రనగర్ : కడప నగరం నడిబొడ్డున గల బాలనేరస్థుల శిక్షణ కేంద్రం అయిన జువైనల్ హోమ్స్ దగ్గర గల రోడ్డు మొత్తం చెత్తాచెదారంతో నిండిపోయి వాహనదారులకు పాదాచారులకు జువైనల్ హోమ్స్‌లో పనిచేసే సిబ్బందికి తీవ్రమైన దుర్గంధంతో వాసన వెదజల్లుతోంది. ఎన్నిసార్లు కార్పొరేషన్ వారికి మొరపెట్టుకున్నా వారు స్పందించడంలేదు. బుగ్గవంక కాంపౌండ్ పరిసర ప్రాంతాలు మొత్తం చెత్తతో నిండిపోయి డంపుయార్డులాగా మారిపోయింది. దీని కోసం అర్జీలు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదు. పాతబస్టాండు నుంచి రాయల్ థియేటర్, జువైనల్ హోమ్స్ మీదుగా గుర్రాలగడ్డ మోచంపేట వరకు పోయే ఈ రోడ్డు నిత్యం రద్దీగా వాహనదారులతో పాదాచారులతో వుండే ఈ ప్రాంతం వాసనతో కంపుకొడుతోంది. బుగ్గవంక కాంపౌండ్ గోడ వుండడం వల్ల గోడపక్కన చెత్తను ఎక్కడ నుంచో తీసుకువచ్చి జువైనల్ హోమ్స్ దగ్గర డంపింగ్‌లా వేస్తున్నారు. అక్కడ మూత్రవిసర్జన చేయడం వల్ల కంపు భరించలేకున్నాం. ఈ మార్గం గుండా రాకపోకలు ఎక్కువగా సాగుతుంటాయి. జువైనల్ హోమ్స్ వుండడం ద్వారా అధికారులు నిత్యం వస్తూ పోతు వుంటారు. చెత్త నిల్వ వుండడం వల్ల మూత్రవిసర్జన చేయడం ద్వారా విపరీతమైన వాసన వస్తుంది. పారిశుధ్య కార్మికులు చెత్త ఎత్తడం లేదు. దానిలోనే పందులు, కుక్కలు స్వైర విహారం చేసి కంపును బయటకు వచ్చేలా చేస్తున్నాయి. గాలికి వాసన జువైనల్ హోమ్స్‌కు వాహనదారులకు, పాదాచారులకు, గుర్రాలగడ్డ వాసులకు విపరీతమైన కంపు వాసన వస్తుంది. ఇక్కడ జువైనల్ హోమ్ వుండడం వల్ల ప్రతి మంగళవారం బాలల న్యాయమండలిని గ్రీవెన్స్‌సెల్ జరుగుతుంది. అప్పుడు జడ్జి, అధికారులు వస్తూపోతూ వుంటారు. తక్షణమే కార్పొరేషన్ అధికారులు స్పందించి ఇక్కడ డంపింగ్ యార్డులా వున్న చెత్త చెదారాన్ని తీసేసి మూత్రవిసర్జన చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జువైనల్ హోమ్ అధికారులు, వాహనదారులు, పాదాచారులు, గుర్రాలగడ్డ వాసులు కోరుతున్నారు.

చెత్తాచెదారాన్ని తీసివేయండి



ఇక్కడ చెత్తచెదారాన్ని తీసివేయాలని మమ్ములను కంపు నుంచి బయట వేయాలని కార్పొరేషన్ అధికారులను కోరుకుంటున్నాం.

- యల్లారెడ్డి, జిల్లా ప్రొవెషన్ ఆఫీసర్

మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే



బ్రీత్ అనలైజర్‌తో తనిఖీలు చేస్తున్న తాలూకా ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి

కడప, క్రైం : మద్యం సేవించి ఎవరైనా వాహనాలను నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపుతామని తాలూకా ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి అన్నారు. కడప నగరం మరియాపురం క్రాస్ వద్ద బ్రీతింగ్ అనలైజర్, వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే మీమీదే ఆశలు పెట్టుకున్న మీ కుటుంబం ఇబ్బందులు పడక తప్పదన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన 24 మందిపై కేసులు నమోదు చేసి రూ.4100లు జరిమానా విధించారు.

అలాగే మాసాపేట వద్ద టుటౌన్ ఎస్ఐ రుషేంద్రబాబు సిబ్బందితో వాహనతనిఖీలు నిర్వహించారు. ఆర్‌సీ, లైసెన్స్, త్రిబుల్ డ్రైవింగ్‌లు గుర్తించి 25 కేసులు నమోదు చేశారు. రూ.5700లు జరిమానా విధించారు. డ్రైవింగ్‌లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురిపై కేసు నమోదు చేశారు.

శాంతియుతంగా బక్రీదు, వినాయకచవితి నిర్వహించుకోండి

కడప, క్రైం : బక్రీదు, వినాయకచవితి పండుగను ప్రతి ఒక్కరు శాంతియుతంగా నిర్వహించుకోవాలని కడప అర్బన్ సీఐ దారెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. కడప నగరం తాలూకా పోలీసుస్టేషన్‌లో గురువారం మతపెద్దలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు కులాలకు అతీతంగా సోదరభావంతో మెలగాలన్నారు. మతసామరస్యానికి కడప జిల్లా ప్రతీక అని అన్నారు. ఒకరికొకరు సోదరభావంతో పండుగలు నిర్వహించుకోవాలన్నారు. అనంతరం తాలూకా ఎస్ఐ రాజరాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు వాటిని శాంతియుతంగా పరిష్కరించుకుంటే ఎలాంటి గొడవలు జరగవన్నారు. పోలీసులకు ప్రజల సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాగితాలపెంట, ఎస్‌బీఐ కాలనీ, రవీంద్రనగర్ ప్రాంతానికి చెందిన మత పెద్దలు పాల్గొన్నారు.




మతపెద్దలతో మాట్లాడుతున్న అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి

ఊరించి వెళ్లిన వాన...

నగరంలో గురువారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమైంది. దీంతో వర్షం భారీగా కురుస్తుందని అనుకున్నారు. కానీ వాన చిరుజల్లులతో ఊరించివెళ్లింది. వర్షాభావంతో సతమతమవుతున్న సమయంలో వర్షం వస్తుందనుకుంటే రాకపోవడంతో నగర ప్రజలు నిరాశ చెందారు.





నగరంలో చిరుజల్లులు

ప్రొద్దుటూరు డీఎస్పీగా శ్రీనివాసులు



ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీసు అధికారిగా శ్రీనివాసులును నియమి స్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు అందజేశారు. అనంతపురం పోలీసు ట్రై నింగ్ కళాశాలలో బాధ్యతలు నిర్వహిసుస్త న్న శ్రీనివాసులును ప్రొద్దుటూరు డీఎస్పీగా బదిలీ అయ్యారు. ఇక్కడ డీఎస్పీగా బాద్యతలు స్వీకరిస్తూ ఉండిన పూజిత తెలంగాణకు బదిలీ చేసుకుని వెళ్లిన విషయం విదితమే. కాగా అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రొద్దుటూరు ఇన్‌చార్జి డీఎస్పీగా కడప ట్రా ఫిక్ డీఎస్పీ భక్తవత్సలం అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక, సండే మేగజైన్, నవ్య వీక్లి, ABN ఆంధ్రజ్యోతిలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
99854 11194, 99854 11192, 9985410691, 9985402134, 9985402027

పుట్టినరోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు తెలియజేయదలచిన సమాచారాన్ని అందించాలంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
99859 21378

దళితవాడలో పర్యటించిన డీపీఓ


కార్యదర్శులకు సూచనలు ఇస్తున్న డీఎల్‌పీఓ అపూర్వ సుందరి, జ్వరపీడితులకు వైద్యచికిత్సలు చేస్తున్న డాక్టర్ మధుసూధన్‌రెడ్డి

చిన్నమండెం: మండలంలోని పడమటికోన దళితవాడకు చెందిన రెడ్డిశేఖర్, భానుప్రకాష్‌లు డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన సమాచారం తెలియగానే జిల్లా పంచాయతీ అధికారి సీహెచ్ సుబ్రమణ్యం, డీఎల్‌పీఓ అపూర్వ సుందరి, ఎంపీడీఓ జీవీ రమణారెడ్డి, తహసీల్దార్ మల్లికార్జున, జడ్‌ఎల్‌ఓ చంద్రశేఖర్, స్థానిక వైద్యాధికారి మధుసూధన్‌రెడ్డి, ఈఓపీఆర్‌డీ పద్మావతమ్మలు గురువారం పడమటికోన దళితవాడలో పర్యటించారు. వీరు వీధులన్నీ కలయ తిరిగారు. జ్వరాలు ప్రబలడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య లోపం, తాగునీరు లేక ఎక్కువ రోజులు నీరు నిలువ చేసుకోవడం వంటి కారణాలతోనే జ్వరాలు ప్రబలుతున్నాయని కింది స్థాయి అధికారులు, ప్రజలు డీపీఓకు వివరించారు. వెంటనే అన్ని పంచాయతీలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. జ్వరాలతో మృతి చెందిన రెడ్డిశేఖర్, భానుప్రకాష్ కుటుంబ సభ్యులను కలసి వివరాలు సేకరించి, మెడికల్ రిపోర్టులు పరిశీలించారు. డీఎల్‌పీఓ, ఎంపీడీఓలు గ్రామ కార్యదర్శులకు సూచనలు, సలహాలిచ్చి మురకినీటి నిల్వలపై అబెట్స్ చల్లించారు. దిబ్బలలోని మురికి నీరు రోడ్డుపైకి రాకుండా మట్టి వేయించారు. తహశీల్దార్ మల్లికార్జున, మలేరియా సబ్‌యూనిట్ అధికారి జయచంద్రలు డీడీటీ పైరత్రం పిచికారీ చేయించారు. జ్వరాలు ప్రబలకుండా జాగ్రతలు తీసుకోవాలని సలహాలిచ్చారు.

45 మందికి వైద్య చికిత్సలు

పడమటికోన దళితవాడలో స్థానిక వైద్యాధికారి మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో 45 మందికి చికత్సలు చేశారు. రక్తపూతలు తీసి మందులు ఇచ్చారు. గ్రామంలో లార్వాలను తొలగించి, డ్రైడే పాటించాలని సూచించారు. తాగునీరు వేడి చేసుకొని తాగాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరసరాల పరిశుభ్రత తదితర అంశాలపై వివరించారు.

5 మందికి రక్త నమూనాల సేకరణ

దళితవాడలో జ్వరాలతో బాధపడుతున్న 5 మంది రక్త నమూనాలను వైద్యాధికారులు గురువారం సేకరించారు. వీరికి డెంగ్యూ లక్షణాలు కనిపిస్తుండటంతో రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం రిమ్స్‌కు పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సూపర్‌వైజర్ క్రిష్ణయ్య, ఆరోగ్యవైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

సినిమా గైడ్

రాయచోటి	
ప్రసాద్	: ఫిదా
గౌతమ్	: గౌతమ్‌నంద
సాయి	: దర్శకుడు
సోనీరాజ్	: నక్షత్రం
గాలివీడు	
పావని	: బాహుబలి-2

డ్రైనేజీ కాలువలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టండి

- ఫోన్‌లో మున్సిపల్ కమిషనర్‌తో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటిటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని డ్రైనేజీ కాలువలపై తక్షణమే స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఫోన్ ద్వారా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రాజుకు సూచించారు. గత రెండు రోజులుగా కురిసిన కొద్దిపాటి వర్షానికే పట్టణంలోని పలు మురుగునీటి కాలువల్లో చాలా కాలం నుంచి పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్తా చెదారంతో మురుగునీరంతా వీధుల వెంబడి ప్రవహిస్తోందని తెలిపారు. దీంతో గృహస్థులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే గాక అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి మురుగునీటి కాలువలను శుభ్రం చేయాలని ఆయన కమిషనర్‌కు సూచించారు. పూడిక తీసిన మట్టిని, చెత్తను కాలువల పక్కకు వేయకుండా వెంటనే వాహనాల్లో ఈ చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ఇళ్లలోకి నీరు వచ్చి దెబ్బతిన్న ఇళ్లకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రోడ్లకు తక్షణం మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ వర్షాకాలంలో అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకుని అవసరమైన చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాయచోటిటౌన్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అందుకు అధికారులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సభాభవన్‌లో నియోజకవర్గంలోని 6 మండలాల ఈవోఆర్డీలు, గ్రామ కార్యదర్శులు, వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మండలాల్లో పంచాయతీ సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శులతో పాటు ఈవోఆర్డీలు, వైద్య సిబ్బందితో సమన్వయంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా వర్షాలు వస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. జిల్లా మలేరియా అధికారి త్యాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతానికి మలేరియా జ్వరాలు అదుపులో ఉన్నాయని, ముందస్తుగా ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేలా గ్రామ పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ అపూర్వ సుందరి, ఈవోఆర్డీ సుధాకర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా జెండా ఊరేగింపు

చిన్నమండెం: మండల కేంద్రమైన చిన్నమండెంలో బుధవారం రాత్రి సంప్రదాయబద్ధంగా బిందానవాజ్ జెండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌పై జెండాను ఏర్పాటు చేసి పకీర్లు ఇనుపచువ్వలతో విన్యాసాలు చేస్తూ ప్రార్థలను చేస్తుండగా జెండా ఊరేగింపు ఆలఫ్‌ఖాన్ వీధి నుంచి ప్రారంభమైంది ఈ ఊరేగింపు చిన్నమండెం సంత వీధి, మెయిన్ బజార్, చావిడికుంట దర్గా, అలప్‌ఖాన్ వీధుల గుండా సాగింది. బిందానవాజ్ జెండాను కువైట్ మసీదు వద్ద, అమీన్ జెండాను ఆలప్‌కాన్ బావి వద్ద కొలువు దీర్చారు. ఈ సందర్భంగా మిటాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ, మకాన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే బంద్

రాయచోటిటౌన్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే గురువారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ చేపట్టామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నారాయణ, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజులు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు షాకీర్‌లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యా వ్యతిరేఖ విధానాలకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు బంద్ నిర్వహించారు. అలాగే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.

ఉచిత కంటి పరీక్షలు

రాయచోటిటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాయచోటి వేల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జామియా మసీదు కమిటీ సహకారంతో ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బందితో పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి లోపాలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మైనుద్దీన్ మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గాజుల ఖాదర్ బాషా, సర్కాజీ, జామియా మసీదు కమిటీ సెక్రటరీ అజీజుల్లా, ఎన్ఆర్ఐ అధ్యక్షులు సగీర్‌అహమ్మద్, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మెన్ చెన్నూరు అన్వర్‌బాషా, అలీఖాన్, మగ్బుల్, నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

- టీడీపీ నాయకుడు ప్రసాద్‌బాబు

రాయచోటిటౌన్: బుధ, గురువారాల్లో కురిసిన వర్షాలకు నష్టపోయిన బాధితుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని టీడీపీ నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని కొత్తపేట రామాపురం డైట్ బాలుర హాస్టల్‌కు సమీపంలో వరద నీరు పలు ఇళ్లల్లోకి వచ్చిన విషయం తెలుసుకున్న ఆయన 17వ వార్డులో పర్యటించారు. బాధితుల ఇళ్లలోకెళ్లి వారిని పరామర్శించారు. అలాగే వరద నీరు తాకిడికి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి ధైర్యం చెప్పారు. మున్సిపల్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు వరద తాకిడికి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి నష్టపరిహారం కోసం నివేదికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమస్యను సంబంధిత శాఖా మంత్రి ద్వారా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చూస్తామన్నారు. ఈయన వెంట కౌన్సిలర్ భర్త క్రిష్ణ, భాస్కర్, బలరాం, స్థానికులు పాల్గొన్నారు.


వర్షానికి ఇళ్లలోకి వెళ్లిన నీటిని పరిశీలిస్తున్న ప్రసాద్‌బాబు

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

రాయచోటిరూరల్: పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో గురువారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్‌బాబు మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా ఉపాధిని అందివ్వడం ద్వారా వారి జీవితం నిలబడుతుందన్నారు. ఈ కుట్టుమిషన్లు పేద మహిళలకు ఆసరాగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ సురేష్‌కుమార్, అధ్యక్షుడు సయ్యద్ అస్రఫ్‌అలీ, జిల్లా అధికారులు డాక్టర్ రెడ్డెన్న, రియాజుద్దీన్, ఖాదర్ బాషా, మాజీ కార్యదర్శి షఫీ, పాఠశాల సహాయ ప్రిన్సిపాల్ సరళాదేవి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక, సండే మేగజైన్, నవ్య వీక్లి, ABN ఆంధ్రజ్యోతిలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
99859 21378

పుట్టినరోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు త్వరితగతిన సమాచారాన్ని అందించాలంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
99859 21375

ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభసాటి

జిల్లా వ్యవసాయ సంచాలకులు ఠాగూర్‌నాయక్



ప్రకృతి వ్యవసాయం చేసిన రైతుల పొలాలను పరిశీలిస్తున్న జేడీఏ బృందం



కలసపాడు మండలంలో ఎండిన సజ్జపంటను పరిశీలిస్తున్న జేడీ

కాశినాయన : ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభసాటిగా ఉంటుందని జిల్లా వ్యవసాయ సంచాలకులు ఠాగూర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని బసన పల్లె, చెన్నవరం, గంగనపల్లె గ్రామాల్లో సాగుచేసిన పత్తి, కంది, సజ్జపంటలను జిల్లా వ్యవసాయ మేనేజర్ మసీద్ అహమ్మద్‌తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల వ్యవసాయ డివిజన్‌లోని అన్ని మండాలాల్లో వర్షపాతం తక్కువగా నమోదు అయినందున ప్రస్తుతం రైతులు సాగు చేసిన పంటల స్థితిగతులను పరిశీలించే నిమిత్తం మండలానికి వచ్చామన్నారు. కార్యక్రమంలో మండలంలోని చంద్రన్న వ్యవసాయ క్షేత్రాలు, ప్రకృతి వ్యవసాయం చేసిన రైతుల పొలాలను కూడా పరిశీలించి, రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. వీరి వెంట కడప వ్యవయాధికారి ప్రభాకర్‌రెడ్డి, కాశినాయన ఏఓ రియాజ్, ఏఈఓ ఆదినారాయణ, ఎంపీఇఓలు మధు, పావని, నాగార్జున్ పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎండిన సజ్జ పంటను పరిశీలించిన జేడీ

కలసపాడు : మండలంలో తీవ్ర వర్షాభావం నెలకొనడంతో వెయ్యి ఎకరాల్లో సజ్జ పంట ఎండిపోతోందని మూడు రోజుల క్రితం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచు రితమైంది. ఇందుకు స్పందించిన జేడి ఠాగూర్‌నాయక్ శంఖవరం రెవెన్యూ పంచాయతీలో ఎండిన సజ్జపంటను పరిశీలించారు.

ఈసందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రత్యామ్నాయ మార్గాలైన రెయిన్‌గన్‌ల ద్వారా నీటిని సరఫరాచేస్తే పంటనష్టం నుంచి తప్పించుకోవచ్చా అని అడిగి తెలుసుకున్నారు. తాగునీటికే ట్యాంకర్ల ద్వారా తోలుకుంటున్నామని, పంటలకు ఎక్కడి నుంచి నీళ్లు వస్తాయని రైతులు తెలిపారు. దీంతో ఆయన ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని తెలి పారు.డీపీఎం అజీద్‌అహమ్మద్, కలసపాడు వ్యవసాయాధికారి క్రిష్ణమూర్తి, ఏఈఓ ఆదినారాయణ, సర్పంచ్ జయమ్మ పాల్గొన్నారు.

విద్యుత్తు వినియోగంపై సామాజిక బాధ్యత ఉండాలి



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ఆర్‌ఎం శుభవల్లి

పోరుమామిళ్ల : విద్యుత్తు వినియోగంపై సామాజిక బాధ్యత ఉండాలని బద్వేలు సివిల్‌జడ్జి ఆర్‌ఎం శుభవల్లి అన్నారు. గురువారం సాయంత్రం పోరుమామిళ్లలోని విద్యుత్తుశాఖ కార్యాలయం ఆవరణలో విద్యుత్తు విధి విధానాలపై, విద్యుత్తు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ వ్యవసాయానికి విద్యుత్తే ఆధారమన్నారు. విద్యుత్తుపట్ల రైతులు నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. సామాన్యప్రజలపై బిల్లుల భారాన్ని తగ్గించాలన్నారు. ప్రజలకు విద్యుత్తు అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. బద్వేలు మండలం చింతల చెరువులో ఓ సామాన్యురాలికి రూ. 40వేలు బిల్లు వచ్చిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. రీడింగ్‌లు తీసుకునేటప్పుడు సక్రమంగా మీటర్‌ను పరిశీలించి రీడింగ్‌లను నమోదు చేయాలన్నారు. పోరుమామిళ్లలో మీటర్లు ఎక్కువగా ఉన్నాయని, సిబ్బంది మాత్రమే నలుగురు ఉన్నారని, ప్రజల సౌకర్యాలు ఏ విధంగా తీర్చగలరని ప్రశ్నించారు. సిబ్బందిని పెంచి సేవలు అందించాలన్నారు. విద్యుత్తుశాఖకు బకాయిలు ఉన్నవారు చెల్లించి విద్యుత్తుశాఖ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రఓబుళరెడ్డి, కేజీ ప్రభాకర్, ఎస్.రమణారెడ్డి, బాబు, ఏడీఎలు సురేంద్రబాబు, వెంకటేశ్వర్లు, ఏఈ నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



బద్వేలులో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

బద్వేలు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా ఏ ఒక్క విద్యారంగ సమస్యలను పరిష్కరించలేదని, ఫీజుల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్రసమితి ఆదేశాల మేరకు విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించామని, బంద్ విజయవంతంగా ముగిసిందని ఏఐఎస్‌ఎఫ్ ఏరియా కార్యదర్శి అనిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వలక్ష్యమని మోసపూరిత మాటలతో అధికారాన్ని చేపట్టిందన్నారు. నేడు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీలను ప్రోత్సహించిందన్నారు. డీవైఎఫ్ నాయకులు గోపి, చిన్నిలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమ హాస్టళ్ల మూసివేతను ఆపివేయాలని, ధరలకు అనుగుణంగా మెస్‌కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్, డివైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో...

పోరుమామిళ్ల : పోరుమామిళ్లలో ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసివేశారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండులో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు మూసివేయడం వలన పేద విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు.



పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

బి.కోడూరు మండలంలో..

బి.కోడూరు : విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్‌ఎప్ ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలు, హాస్టళ్లు మూసివేసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాల ఫీజులు వసూలు దోపిడీని అరికట్టాలని, పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రాజు, అనిల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

పోరుమామిళ్ల : ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా అందజేసే రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక స్త్రీశక్తిభవనంలో సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 898 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోగా 360 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం యూనిట్ల సంఖ్యను పెంచి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఎంపీడీఓ రామక్రిష్ణయ్య, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

మనగుడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

పోరుమామిళ్ల : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 9వ విడత మనగుడి కార్యక్రమంలో భాగంగా హెచ్‌డిపిటి, ఎస్‌ఎస్‌ఎఫ్, ఆర్‌ఎస్‌ఎస్ జనహిత సంస్థల సహకారంతో పోరుమామిళ్లలో 12, 13, 14 తేదీల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు. 12వ తేదీ శనివారం ఉదయం 8గంటలకు మల్లకత్తువ సమీపంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో దేవాలయశుద్ధి కార్యక్రమం, 13వ తేదీ పోలీస్‌స్టేషన్‌కు దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి నగర సంకీర్తన, 14న వేణుగోపాలస్వామి ఆలయప్రాంగణంలో గోపూజ, ఉట్లోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల ప్రతినిధులు తెలిపారు.

ఆక్రమణలను తొలగించాలి.. సీఐ



మాట్లాడుతున్న సీఐ రెడ్డెప్ప

బద్వేలు : పట్టణంలో తోపుడుబండ్లు, డ్రైనేజీలు కట్టడం వలన ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని, వెంటనే ఆక్రమణలను తొలగించాలని సీఐ రెడ్డెప్ప ఆదేశాలను జారీ చేశారు. గురువారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో దుకాణదారులతో, చిరువ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు జనాభా పెరుగుతుండటంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో జనాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటోలు అడ్డంగా పెట్టడం, తోపడు బండ్లతో సమస్య జఠిలమైందన్నారు. ఇప్పటికే మున్సిపల్ అధికారులు స్పందించి చిరువ్యాపారులకు, కూరగాయల మార్కెట్‌కు, మాంసం దుకాణ దారులకు, చాపల మార్కెట్‌కు ప్రత్యేక స్థలాన్ని కేటాయిస్తే అక్కడకు తరలించవచ్చని, దీంతో ట్రాఫిక్ సమస్య పరిష్కామవుతుందని ఆయన అన్నారు. డ్రైనేజీ కాలువలపై అక్రమకట్టడాలు అధికంగా ఉన్నాయని, రెండు రోజుల లోపు స్వచ్ఛందంగా తొలగించాలని, లేని పక్షంలో మేమే తొలగిస్తామని ఆయన హెచ్చరించారు. ఎస్ఐ చలపతినాయుడు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమమే టీడీపీ ధ్యేయం



మాట్లాడుతున్న ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ ఈడీ సాంబశివరావు

బద్వేలు టౌన్ : రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, మైనారిటీ కార్పొరేషన్ ఈడి సాంబశివరావు, ముస్లింమైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ బాషాలు అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్జీవో కాంప్లెక్స్‌లో ముబీన్ కుట్టుశిక్షణా కేంద్రంలో కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న ముస్లిం మహిళలకు సర్టిఫికెట్లను జారీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ ముస్లింల సంక్షేమం కోసం ప్రభుత్వం రాయితీతో కూడిన రుణాలను మంజూరు చేసిందని, రూ. 2లక్షల రుణం పొందిన వారికి లక్షరూపాయల సబ్సిడీని ప్రభుత్వం చెల్లిస్తుందని, పేద ముస్లిం యువత వివాహానికి దుల్హాన్ పథకం ద్వారా రూ. 50వేలు ఆర్థికసాయం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బీసీ రమణ, కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, జహంగీర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక, సండే మేగజైన్, నవ్య వీక్లి, ABN ఆంధ్రజ్యోతిలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
బద్వేలు : 99859 21375

నేడు ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలకు ఇంటర్వ్యూలు

మైలవరం: మైలవరం మండల ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ముస్లిం మైనార్టీ వర్గాలకు సంబంధించిన వారికి సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నారాయణరెడ్డి తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నవారు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తీసుకుని ఇంటర్వ్యూలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

పరిశుభ్రమైన గ్రామం కోసం కృషి



చెత్త ఆటోను ప్రారంభిస్తున్న సర్పంచ్ తులశమ్మ

మైలవరం: పరిశుభ్రమైన గ్రామం కోసం నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ తులశమ్మ హామీ ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని చిన్నకొమెర్ల గ్రామంలో స్వచ్ఛ గ్రామం, చెత్తనుండి సంపద తయారు చేయు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తులశమ్మ మాట్లాడుతూ గ్రామంలో ఇద్దరి ఉద్యోగులను ఏర్పాటు చేసి ప్రతి రోజుగ్రామంలోని వీధుల్లో ఇంటి వద్ద ఉన్న చెత్తను సేకరించి కంపోస్టుయార్డుకు తరలించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఈ కంపోస్టు యార్డులో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళతామన్నారు. దాల్మియా సీఎస్ఆర్ విభాగాధిపతి రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ పరిశుభ్రమైన గ్రామం కోసం దాల్మియా తరపున ఆటో, చెత్తబుట్టలను పంపిణీ చేశామన్నారు.గ్రామనాయకులు జగదీశ్వర్‌రెడ్డి, దాల్మియా సిబ్బంది శ్రీనివాసులు, శివకోటేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రచ్చబండపై మందుబాబుల జోరు

జమ్మలమడుగు: నగర పంచాయతీ పరిధిలో మందుబాబులకు పట్టణ శివార్లలో చెట్టు నీడన ఏర్పాటు చేసిన అరుగులు బార్ అండ్ రెస్టారెంట్లుగా ఉపయోగపడుతున్నారు. పట్టణ పరిధిలో 10 మద్యం షాపులు ఉన్నాయి. పట్టణంలో బార్ అండ్ రెస్టారెంట్ నిర్మాణం పూర్తి కాకపోవడం వల్ల మందుబాబులకు పట్టణ శివార్లలోని కంపచెట్లు, అరుగులు, మందు తాగేందుకు ఉపయోగపడుతున్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల రహదారిలో మైలవరం ఉత్తర కాల్వ వద్ద ఉన్న అరుగుపై మందు బాబులు ఉదయం 6 గంటల నుంచే మద్యం సేవిస్తున్నారు. డిగ్రీ కళాశాలకు వెళ్లే విద్యార్థులు, రామిరెడ్డిపల్లెకు వెళ్లే ప్రజలు మందుబాబులను చూసి భయాందోళన చెందుతున్నారు. ఉదయం 10 గంటలకు షాపులు తెరచి 10 గంటలకు మూయాల్సి ఉండగా షాపుల యజమానులు సమయపాలన పాటించడంలేదు. ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదు. విచారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



తాగి అరుగుపై వదిలేసిన ఖాళీ మద్యం సీసాలు

వాహనదారులు లైసెన్సు కలిగి ఉండాలి



పట్టుబడిన టిప్పర్

జమ్మలమడుగు రూరల్: వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని జమ్మలమడుగు అర్బన్ సీఐ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం సీఐ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద వాహనాలు పట్టణంలోకి ప్రవేశించకుండా బైపాస్‌లో వెళ్లాలన్నారు. ఇసుక ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనదారులకు, లైసెన్సులు లేనివారిని పట్టుకున్నట్లు తెలిపారు. ప్రధాన రోడ్లలో ద్విచక్ర వాహనాలు నిలిపి, ఆటోలు నిలిపినా జరిమానా తప్పదన్నారు. ప్రమాదాల నివారణకు పట్టణంలో గట్టి చర్యలు చేపట్టామన్నారు. నేరాల అదుపు కోసం సీసీ కెమెరాలను కూడా త్వరలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనాలకు జరిమానాలు విధించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మియా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

13న ఉచిత వైద్యశిబిరం

జమ్మలమడుగు రూరల్: ఈనెల 13న జమ్మలమడుగు తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో షుగర్‌వ్యాధిపై చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పెన్షనర్ల సంఘం గౌరవాధ్యక్షుడు పొన్నారి దస్తగిరి, అధ్యక్షుడు దేవదానం తెలిపారు. శ్రీనివాస డయాబెటిస్ మెడికేర్ సెంటర్ రెడ్డి అండ్ రెడ్డి కాలనీ తిరుపతి వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా వివరించారు.

రుణాలను వినియోగించుకోండి

కొండాపురం : సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కొండాపురం ఎంపీపీ అనురాధ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీలు 88 మంది, ఎస్టీలు ఐదుగురు, బీసీలు 183 మంది, కాపులు 53 మంది, మైనార్టీలు 17 మంది హాజరయ్యారు. ప్రత్యేకాధికారి వెంకటసుబ్బయ్య, ఎంపీడీఓ అమర్‌నాథరెడ్డి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంఈఓ ఓబులేసు, స్టేట్‌బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, ఏపీజీబ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

మలమూత్ర రహిత నగర పంచాయతీ ఇదేనా?



ఆర్డీవో కార్యాలయం వద్ద మలమూత్ర విసర్జన రహిత నగర పంచాయతీగా ఫ్లెక్సీ కట్టిన దృశ్యం

జమ్మలమడుగు: స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా జమ్మలమడుగు నగర పంచాయతీని మలమూత్ర రహిత నగర పంచాయతీగా ప్రకటించినా అందుకు తగిన ఏర్పాట్లు చేయలేదు. నగర పంచాయతీని మలమూత్ర రహిత పంచాయతీగా ప్రకటించి దాదాపు ఆరు నెలలు కావస్తోంది. బహిరంగ మలమూత్ర విసర్జన చేసిన రూ.500 జరిమానా విధించబడుతుందని పట్టణంలో కమిషనర్ పేరిట బోర్డులు, ఆర్డీవో కార్యాలయం వద్ద ఫ్లెక్సీలు వెలిశాయి. గతంలో నగర పంచాయతీ కమిషనర్‌గా పనిచేసిన మధుసూదన్‌రెడ్డి ముద్దనూరు రోడ్డు, తాడిపత్రిరోడ్డు, మరికొన్ని ప్రాంతాల్లో మలమూత్ర విసర్జన కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అప్పట్లో ప్రకటించారు. కానీ ఇంతవరకు ఆ ఏర్పాట్లు జరుగలేదు. పాత బస్టాండు, సబ్‌జైలు వద్ద సులభ్ కాంప్లెక్స్ ఉన్నా వారు తమ కాంప్లెక్స్‌లో మూత్రం విసర్జించేందుకు అనుమతి ఇచ్చినందుకు రెండు నుంచి రూ.5 వసూలు చేస్తున్నారు. వృద్ధులు, టీబీ, షుగర్ పేషెంట్లు పాత బస్టాండు, తాడిపత్రి రోడ్లలో ప్రభుత్వ ఉచిత మూత్ర విసర్జన కేంద్రాలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు ఉచిత మూత్ర విసర్జన కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎస్సీ, ఎస్టీల పట్ల బ్యాంకుల నిర్లక్ష్యం తగదు



మాట్లాడుతున్న బీజేపీ దళిత మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు అంజనేయులు

జమ్మలమడుగు రూరల్: ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీ రుణాలు అందించడంలో బ్యాంకు అధికారుల నిర్లక్ష్య వైఖరి తగదని భారతీయ జనతాపార్టీ దళితమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల అంజనేయులు ధ్వజమెత్తారు. గురువారం సాయంత్రం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఆయన మాట్లాడుతూ 2016-17 ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు 2,460 లోన్లు మంజూరు అయితే ఇప్పటి దాకా 1620 మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారన్నారు. 8440 మందికిపైగా రుణాలు మంజూరు చేయక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎస్సీ దరఖాస్తుదారులకు ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేస్తే బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం కారణంగా వారు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జమ్మలమడుగు స్టేట్‌బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ నందు ఫీల్డ్ ఆఫీసర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రాజకీయంగా బలం ఉన్నవారికి మాత్రమే రుణాలు పిలిచి ఇస్తున్నారని విమర్శించారు. సిఫార్సులు లేనివారికి చుక్కలు చూపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయం వీడి మంజూరు చేసిన లబ్ధిదారులకు బ్యాంకర్లు తిప్పుకోకుండా డబ్బులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక బీజేపీ యువ నాయకులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

● మీ సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ఎర్రగుంట్ల - 9441112349
- ముద్దనూరు - 8099575259
- జమ్మలమడుగుటౌన్ - 9948300003
- జమ్మలమడుగురూరల్ - 9848855313
- మైలవరం - 9912265711
- పెద్దముడియం - 9494835608
- కొండాపురం - 9440941345

సినిమా గైడ్

జమ్మలమడుగు

టీపీఆర్:	గౌతమ్ నంద
టీఎస్ఆర్:	ఫిదా
సాయిరాం :	మాయామహల్

నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీఆర్ఏ సంఘం జిల్లా అధ్యక్షుడు ధైర్యం

జమ్మలమడుగు రూరల్: వీఆర్ఏలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇస్తామని చంద్రబాబు ఇచ్చినహామీని నెరవేర్చాలని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు జి.ధైర్యం, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ పరిధిలోని వీఆర్ఏలకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకుల వేతనాల పెంపుకోసం ఈనెల 24 నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభం అవుతాయన్నారు. వీఆర్ఏల సంఘం డి విజన్ అధ్యక్షుడు ప్రసాద్, నాగన్న, ఫెడ్రిక్, శాంతయ్య, నాగయ్య, పాల్గొన్నారు.

పుట్టినరోజు, షష్టిపూర్తి, స్వదేశాగమనం, వర్ధంతి, శ్రద్ధాంజలి
సందర్భం ఏదైనా... మీ బంధువులకు, మిత్రులకు త్వరితగతిన సమాచారాన్ని అందించాలంటే 'ఆంధ్రజ్యోతి' లో ప్రకటన ఇవ్వండి!
9985402134

సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి

బుగ్గవంక ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టి
నిర్వాసితులకు గృహాలు మంజూరు చేస్తూ కలెక్టర్ ఆదేశం
ఏడాదిలోగా పూర్తి చేయాలని కలెక్టర్‌కు వాసు వినతి

కడప, సెవెన్‌రోడ్స్: కడప నగరంలోని బుగ్గవంక రక్షణ గోడ నిర్మాణం, సుందరీకరణ పనులు వేగవంతం చేయండి. ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించి నిర్వాసితులకు వెంటనే గృహాలు మంజూరు చేయాలని కలెక్టర్ బాబూరావునాయుడు అధికారులను ఆదేశించారు.

గురువారం తన చాంబర్‌లో హౌసింగ్ పీడీ ప్రసాద్, కడప ఆర్డీఓ చిన్నరాముడు, తహీసల్దార్ ప్రేమంతకుమా ర్, ఇరిగేషన్ ఈఈ కొండారెడ్డితో నిర్వహించి న ప్రత్యేక సమావేశంలో బుగ్గవంక రక్షణగోడ నిర్వాసితులకు గృహ యోగంపై టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి (వాసు) కలెక్టర్ కు ఇది వరకే వివరించారు. కలెక్టర్‌తో కలిసి ఈ విషయమై చర్చించారు. దీంతో కలెక్టర్ అధికారులను పిలిపించి మాట్లాడారు. రక్షణగోడ నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాల ని అవసరమైన చోట భూసేకరణ చేయాలని ఈ నేపధ్యంలో గృహాలు కోల్పోయే నిర్వాసితులకు న్యాయం చేయాలని సూచించారు. శాటిలైట్ సిటీ లేదా రాజీవ్ గృహ కల్పనలో నిర్వాసితులకు గృహ సౌకర్యం కల్పించడంపై చర్చించారు. నిర్వాసితులను ఒప్పించి అక్కడి కి పంపాలని సూచించారు. రక్షణగోడకు సంబంధించి ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించారు. దీంతో పాటు బుగ్గవంక సుందరీకరణలో భాగంగా రోడ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలన్నారు. రోడ్లు వేసేందుకు ఉన్న ఇబ్బందులు ఏమిటని అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించి రోడ్ల నిర్మాణం చేపట్టి సుందరీకరణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.


బుగ్గవంక రక్షణగోడ నిర్మాణంపై అధికారులు, టీడీపీ అధ్యక్షుడు వాసుతో చర్చిస్తున్న కలెక్టర్

ఏడాదిలోగా పూర్తి చేయండి : వాసు

బుగ్గవంక రక్షణ గోడ, సుందరీకరణ పనులు సంవత్సరంలోగా పూర్తి చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. నిర్వాసితులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. సుందరీకరణ పనులు పూర్తి కావడం వల్ల నగర ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని కావున అధికారులు ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు.

విద్యారంగం వ్యాపార మయం

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరు
విద్యా సంస్థల బంద్ ప్రశాంతం
ఏఐఎస్ఏ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ నేతలు


ధర్నా చేస్తున్న ఎఐఎస్ఎఫ్ నేతలు

కడప, ఎర్రముక్కపల్లె: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగం వ్యాపారమయమైందని విద్యార్థి సంఘం ప్రతినిధులు ఆరోపించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరని హెచ్చరించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. తెరిచిన కొన్ని విద్యాసంస్థలను విద్యార్థి సంఘ నేతలు మూసి వేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం చదువుకోవలసింది పోయి చదువుకొనే పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థులు లేరనే సాకుతో పాఠశాలలు మూసేసే పరిస్థితి దాపురించిందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ జీతాలు లక్షల్లో పెంచుతున్నారనికాని పేద విద్యార్థులు చదువుతున్న హాస్టల్స్‌లో మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచేందుకు నిధులు ఉండవని విమర్శించారు. ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయక పోవడంతో ఎందరో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు వేలకువేలు ఫీజులు వసూలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వీటిపై విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తే పోలీసులతో అక్రమ అరెస్టులు చేయిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎన్ని పన్నాగాలు పన్నినా ఉద్యమాన్ని అణచివేయలేరన్నారు. ఎఐఎస్ఏ ఓబులేసు, ఎస్ఎఫ్ఐ శివకుమార్, ఎఐఎస్ఎఫ్ వలరాజు, పీడీఎస్‌యూ రామాంజనేయులు, ఎస్ఎఫ్ఐ వైవీయూ నగేష్ పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

రాజకీయ సంకల్ప యాత్రలో బీసీ మహాసభ రాష్ట్ర కన్వీనర్ అవ్వారు



యాత్ర ప్రారంభంలో మాట్లాడుతున్న అవ్వారు

కడప, మారుతీనగర్: చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ మహాసభ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున పాలక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ జనాభాను లెక్కించి రాజ్యాంగపరంగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఏపీబీసీ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పాతబస్టాండు వద్దగల మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాల వేసి రాజకీయ బీసీ సంకల్పయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అవ్వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా నేటికీ బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడే వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ జనాభాలో 50 శాతం, రాష్ట్ర జనాభాలో 53 శాతం వరకూ ఉన్న బీసీలకు రాజ్యాంగ పర హక్కులున్నా అమలుకు నోచుకోక పోవడం దారుణమన్నారు. దీనికంతటికి పాలక ప్రభుత్వాల అస్తవ్యస్త విధానాలే కారణమన్నారు. పాలక ప్రభుత్వాలను ఎదిరించేస్థితిలో బీసీ నాయకత్వం ఉన్నప్పటికీ, నాయకత్వాల అనైక్యత వలన పాలకులు ఎప్పటికప్పుడు బీసీలను మభ్యపెట్టి ఓట్లు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బీసీ జనాభా ప్రకారం ఎమ్మెల్యే సీట్లు, 175కు గాను బీసీలకు 80 నుంచి 90 సీట్లు రావాల్సి ఉందన్నారు. కాగా కేవలం 25 నుంచి 30 సీట్లు ఇస్తున్న దుస్థితి వుందన్నారు. 25 ఎంపీ సీట్లకు 13 సీట్లు రావాల్సి ఉండగా కేవలం 6 నుంచి 7 సీట్లు మాత్రమే ఇస్తున్న పరిస్థితి దాపురించిందన్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా బీసీ వర్గాలను జాగృతం చేయాలనే లక్ష్యాలతో రాష్ట్రంలోని 13 జిల్లాల్లో బీసీ రాజకీయ సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టామన్నారు. రానున్న 2019 ఎన్నికల నాటికి బీసీలను అన్ని విధాలుగా సమాయత్తం చేసేందుకు యాత్ర దోహదపడుతుందన్నారు. బీసీ నేతలు పి.రాజా, నారాయణయాదవ్, మునెయ్య, సంగటిమనోహర్, జె.వి.రమణ బీసీ నేతలు పాల్గొన్నారు.

క్లోరోఫామ్ సరఫరా చేసిన యువకుడు అరెస్టు

కడప, క్రైం: మర్రిపాటి హజరత్‌బాబుకు క్లోరోఫామ్ సరఫరా చేసిన సుధాకర్‌రెడ్డిని చిన్నచౌకు పోలీసులు అరెస్టు చేశారు. ముత్తరాజుపల్లెలో వెంకటసుబ్బమ్మపై క్లోరోఫామ్ చల్లి దోపిడీకి యత్నించిన ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కాగా హైదరాబాద్ నగరం చింతల్ వాసి సుధాకర్‌రెడ్డి హజరత్‌బాబు మంచి స్నేహితులు. హైదరాబాద్ నుంచి క్లోరోఫామ్ కొనుగోలు చేసి కడపకు పంపించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు సుధాకర్‌రెడ్డిని అరెస్టు చేశామన్నారు.

సిబ్బంది సంక్షేమానికి కృషి

మృతిచెందిన కానిస్టేబుల్ సతీమణికి ఆర్థిక సాయం

కడప, క్రైం: చింతకొమ్మదిన్నె పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ప్రమాదంలో మృతి చెందిన దీపక్ దేవానంద్ సతీమణి టి.కరుణకు పోలీసు భద్రత స్కీమ్ నుంచి రూ.8లక్షల చెక్కును ఎస్పీ అట్టాడ బాబూజీ అందజేశారు. మూడు నెలల కిందట విధుల్లో ఉండగా ఓ ప్రైవేటు బస్సు ఢీకొనడంతో కానిస్టేబుల్ మృతిచెందాడు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఆమె కుటుంబ యోగక్షేమాలను తెలుసుకున్నారు. సూపరింటెండెంట్ అబ్దుల్‌ఖాదర్ పాల్గొన్నారు.



జీడీపీలో వృద్ధి అభివృద్ధికి సూచిక కాదు

ఏఐఐఈఏ జోనల్ సంయుక్త కార్యదర్శి సురేష్


కార్యక్రమంలో మాట్లాడుతున్న సురేష్

కడప, ఎర్రముక్కపల్లె: దేశంలో 7.5శాతం జీడీపీలో వృద్ధి సాధిస్తున్నా అభివృద్ధి ఫలాలు 76శాతం మంది భారతీయులకు చేరడం లేదని 70ఏళ్ల స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రత్యామ్నాయం విధానాల కోసం ఉద్యమించాలని జీడీపీ వృద్ధి అభివృద్ధికి సూచికగా పరిగణించలేమని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి జె.సురేష్ పిలుపునిచ్చారు. స్థానిక ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భవనంలో పీపుల్స్ ఫర్ ఇండియా ఫోరం ఆధ్వర్యంలో జరిగిన కార్మికవర్గ ఐక్య త నిజమైన అభివృద్ధి అంటే ఏమిటి అంశం పై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ నిజమైన అభివృద్ధి అంటే ఒక్కశాతం అత్యం త ధనవంతులు 58శాతం పోగేసుకోవడం కాదని 76శాతం భారతీయులు రోజువారీ వేతనం రూ.20లు కాదన్నారు. అభివృద్ధి అం టే ఫిన్‌లాండ్‌లో మాదిరిగా విద్యకు ప్రభు త్వం పూచీపడడమన్నారు. భారతదేశంలో పేదరికం పెరుగుతోందని అంతరాలు పెరుగుతున్నాయని 30కోట్ల మంది నిరుద్యోగులు భవిష్యత్ పట్ల ఆందోళనగా వున్నారన్నారు. ప్రజలు కొనుగోలు శక్తి పెంచే విధానాల కోసం అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం వుందన్నారు. కార్యక్రమంలో పీపుల్‌ఫర్ ఇండియా ఫోరం కన్వీనర్ రఘునాథరెడ్డి, పముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ రాంగోపాల్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రాహుల్, పెన్షనర్స్ అసోయేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజు, ఎల్ఐసీ ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు ఎంజేఏ బేగ్, బీమా సిబ్బంది, ఏజెంట్లు, మెడికల్ రెప్, బ్యాంకింగ్, టెలికాం, విద్యుత్, పోస్టల్, అంగన్‌వాడీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు, ఎల్ఐసీ యూనియన్ నేతలు అవధా నం, శ్రీనివాస్, రాజు, పక్కీరయ్య, కుమార్, మద్దిలేటి, శ్రీనివాసులు, రఘు, అజయకుమార్, రమణ, అయవారరెడ్డి, పారిజాతమ్మ పాల్గొన్నారు.

పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధచూపాలి

వేంపల్లె: పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధచూపాలని జడ్పీ బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మేరీ తల్లి దండ్రులకు సూచించారు. వేంపల్లె శ్రీరాంనగర్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావే శంలో హెచ్ఎం మాట్లాడుతూ పిల్లలు పాఠశాల నుంచి ఇంటికి వచ్చాక చదువుతున్నారా లేదా అని గమనించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని తెలిపారు. 10వ తరగతి చదివే ప్రతి ఒక్కరూ పదిపాయింట్లు సాధించేలా విద్యార్థులను శ్రద్ధగా చదవించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయమ్మ, హాజరైన సభ్యులు

చక్రాయపేట: ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మండల సమావేశం వాడీవేడిగా జరిగింది. ప్రధానంగా మండల సమస్యలపై చర్చించాలని ఎంపీడీఓ విజయమ్మ కోరగా చక్రాయపేట మండలానికి ఇటీవల కంప్యూటర్ ఆపరేటర్‌గా వచ్చిన రాంబాబును ఖాజీపేటకు పంపాలని అక్కడి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కోరారని చర్చ జరగడంతో ప్రత్యామ్నాయ మార్గం చూసుకునే వరకు పంపేది లేదని సభ్యులు గోలచేశారు. కంప్యూటర్ ఆపరేటర్ లేక ఏడాదిగా ఎన్నో కష్టాలు పడుతున్నామని, తిరిగి ఆ తప్పుచేయవద్దని సభ్యులు ముక్తకంఠంతో కోరారు. సీహెచ్‌ఓ వేణుగోపాల్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మలేరియా, డెంగ్యూ లాంటి విషజ్వరాలు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దోమతెరలు, వేపాకు పొగ వేసుకోవాలని సూచించారు. ఎంఆర్ టీకాలను తప్పకుండా వాడాలని ప్రతి పాఠశాలలో వేయించాలని ఆయన కోరారు. ఉపాధి హామీ ఏపీఓ ఆదెప్ప మాట్లాడుతూ ఈ ఏడాది 1066 మందికి ఉపాధి పనులు కల్పించామన్నారు. అనంతరం ఎక్కువ మంది హార్టికల్చర్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గ్రామాలో శుభ్రత పాటించాలని కోరారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు ఉపాధి నిధులతో మైదానం పనులు చేయిస్తున్నామన్నారు. మహదేవపల్లె, చిలేకాంపల్లె పాఠశాలల్లో క్రీడా మైదానాలను తయారు చేస్తామన్నారు. ఏఈ భరత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఇప్పటి వరకు 26 మందికి ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరుచేశామని, పెండింగ్‌లో నాలుగు దరఖాస్తులు ఉన్నాయని వివరించారు. కాలం చెల్లిన స్తంభాలు, అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ తీగలు లాంటివి కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. వెలుగు ఏపీఎం వీరాంజనేయులు మాట్లాడుతూ హార్టికల్చర్ కింద 985 ఎకరాలు గుర్తించామన్నారు. ఇంకా 450 ఎకరాలు గుర్తించాల్సి ఉందన్నారు. మండలంలో మొత్తం 4500 ఎకరాల్లో గుంతలు తవ్వించి చెట్లు నాటేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. చంద్రన్న బీమా కింద కుటుంబ సభ్యులు పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. పీఆర్ ఏఈ శంకరాచార్యులు మాట్లాడుతూ మండలానికి ఆర్జీఎస్, ఎస్‌డీసీ కింద 38 పనులు మంజూరవగా 20 పనులు పూర్తిచేశామని, 15 పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయన్నారు. సీసీరోడ్ల నిర్మాణంలో మండలంలో 33 రోడ్లు వేయించగా ఇటీవల అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. వ్యవసాయాధికారి సంజీవరెడ్డి మాట్లాడుతూ 2500హెక్టార్లలో మండలంలో వేరుశనగ పంట సాగులో ఉన్నట్లు నమోదు చేశామన్నారు. కందులు 38 క్వింటాళ్లు, 94క్వింటాళ్ల జీలుగలు, 5వేల క్వింటాళ్ల నవధాన్యాలు పంపిణీ చేశామని తెలిపారు. మండలానికి ఆరుట్రాక్టర్లు, 15 రోటావేటర్లు, 41 పనిముట్లు, 20 స్ప్రేయర్లు మంజూరయ్యాయన్నారు. డీటీ రెడ్డన్న, చెన్నారెడ్డి, రేవతి, టీడీపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి, ఎల్వీఆర్, జగన్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

> చక్రాయపేట మండల సమావేశంలో సభ్యులు, అధికారుల సూచనలు

రుణాల కోసం ఇంటర్వ్యూలు


అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంకర్లు

పులివెందుల టౌన్: కార్పొరేషన్ల నుంచి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు జరిగాయి. ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు తదితర కార్పొరేషన్ల ద్వారా 280 దరఖాస్తులు అందగా 226 మంది హాజరయ్యారు. వీరికి సిండికేట్ బ్యాంక్, ఏపీజీ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ మేనేజర్లు వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూల సందర్భంగా పలువురు అభ్యర్థులు గతంలో కూడా పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా రుణాలు అందలేదని ఈసారైనా అందిస్తే మాకు ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు. ఈ రుణాలు పలుకుబడి ఉన్న వారికే అందుతున్నాయనే అపవాదు కూడా ఉందని, దీనికి విరుద్ధంగా పలుకుబడి లేనివారికి కూడా ఇవ్వాలని వారు కోరారు. ఎంపీడీఓ అక్రంబాష, బ్యాంకుల మేనేజర్లు ప్రభాకర్, విశ్వనాథరెడ్డి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం


సాయిబాబా మూలవిరాట్టు (అంతర్ చిత్రంలో), బండలాగుతున్న వృషభాలు

వేముల: భూమయ్యగారిపల్లెలో వెలసిన శ్రీసాయిబాబా ఆలయం ప్రథమ వార్షికోత్సవాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాకు అర్చకుడు కిరణ్ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీప అలంకరణలతో అందంగా తీర్చిదిద్ది ముస్తాబుచేశారు. మండల ప్రజలు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తాదులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వార్షికోత్సవం పురస్కరించుకుని ఎద్దులచే బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గన్నవరం వాసి కాశినేని రాజచౌదరి ఎద్దులు, ఎదవలికి చెందిన హుస్సేన్ ఎద్దులు సమానంగా బండను లాగడంతో మొదటి, రెండవ బహుమతులుగా నిర్ణయించి ఒక్కొక్కరికి రూ. 90వేల చొప్పున బహుమతి అందించారు.

మూడో బహుమతి కొత్తపేట గురునాథ్ ఎద్దులు, నాల్గవ బహుమతి కృష్ణాజిల్లా సీతాయమడు ఎద్దులు, ఐదో బహుమ తి నవనీత్ కృష్ణ ఎద్దులు, ఆరో బహుమతి మొగమూరు హుస్సేన్ ఎద్దులు అందుకున్నాయి. మిగిలిన ఎద్దులకు ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున పంపిణీ చేశారు.

చినుకు పడితే చిత్తడే...!


సింహాద్రిపురం రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

సింహాద్రిపురం: చిన్నపాటి వర్షం కురిసినా కూడా సింహాద్రిపురంలోని ఆ రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా తయారవుతుంది. సింహాద్రిపురంలో ప్రధాన రోడ్డుగా చెప్పుకొనే బైపాస్‌రోడ్డులో రోడ్డుకిరువైపులా కాల్వ లేకపోవడంతో చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్డుమీద నీరు నిలుస్తోంది. దీంతో ప్రజలు నానాఇక్కట్లు పడాల్సి వస్తోంది. నీళ్ల నిలవడంతో కేవలం ఒకరు లేదా ఇద్దరు మనుషులు తిరిగేందుకు మాత్రమే ఆ రోడ్డు వీలుగా ఉంటుంది. అలాంటి రోడ్డులో వాహనాలు వచ్చినా బురదనీళ్లు ఎగిరి మీదపడతుంటాయి. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే ఇదే రోడ్డు. గతంలో పలుమార్లు డ్రైనేజీ కాల్వలకు సర్వే నిర్వహించినా ఇంత వరకు ఎలాంటి పనులు మొదలుపెట్టకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాల్వలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

నేడు సామాజిక తనిఖీ

సింహాద్రిపురం: ఉపాధి హామీ పథకంలో 01.07.2016 నుంచి 30.05.2017 వరకు జరిగిన పనులపై వారం రోజులు సోషల్ ఆడిట్ బృందం తనిఖీ నిర్వహించి శుక్రవారం ప్రజావేదికలో గుర్తించిన అంశాలను వివరించనున్నట్లు ఎంపీడీఓ కృష్ణమూర్తి తెలిపారు. కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

నేడు ఇంటర్వ్యూలు

తొండూరు: ప్రభుత్వం సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీఓ మల్లీశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. దరఖాస్తు దారులు తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

ఐటీఐలో దరఖాస్తులకు ఆహ్వానం

లింగాల: లింగాల ఐటీఐ కళాశాలలో మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సురేంద్రనాథ్ తెలిపారు. సివిల్, ఫిటర్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్ కోర్సుల్లో సీట్లు ఖాళీ ఉన్నాయన్నారు. ఈనెల 15లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు 17న జరిగే ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

సింహాద్రిపురం ఎంపీడీఓగా కృష్ణమూర్తి


ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న కృష్ణమూర్తి

సింహాద్రిపురం: సింహాద్రిపురం ఎంపీడీఓగా కృష్ణమూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కృష్ణమూర్తి 10 ఏళ్ల ఉపాధ్యాయుడిగా, పదేళ్ల ఈఓపీఆర్డీగా విధులు నిర్వహించి పదోన్నతిపై ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. గత ఎంపీడీఓ జ్ఞానాంద రెడ్డి ఉద్యోగ విరమణ పొందిన అనంతరం సూపరింటెండెంట్ సోమశేఖర్‌రెడ్డి అదనపు ఎంపీడీఓగా విధులు నిర్వహించారు.

భూబాగోతాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం


విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

పులివెందుల టౌన్: పులివెందుల మండలంలో ఆక్రమించిన భూముల వివరాలను నకిలీ పాసుపుస్తకాల బాగోతాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్రీనివాసులరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ విశ్వనాథ్ పేర్కొన్నారు. వెలమవారిపల్లె, ఎర్రగుడిపల్లె, కొత్తపల్లె, పెద్దరంగాపురం, నల్లపురెడ్డిపల్లె గ్రామాల్లో కొందరు రెవెన్యూ అధికారులు నకిలీ పాసుబుక్కులను తయారు చేసి ప్రభుత్వ బంజరు భూములు, వంక పోరంబోకులు అందులో పొందుపరిచి రైతులకు ఇస్తున్నారన్నారు. ఇందుకు రైతులు అధికారులకు లక్షల రూపాయల ముడుపులు ఇస్తున్నారన్నారు. చనిపోయిన వ్యక్తుల డీకేటీ భూములను వారి కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా మరొకరి పేరుతో మార్చి డబ్బు వసూలు చేస్తున్నారన్నారు. ఈ భూబాగోతాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి హుండీ ఆదాయం రూ.14.8లక్షలు

బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠంలో వీరబ్రహ్మేంద్రస్వామికి భక్తులు హుండీలో సమర్పించుకున్న కానుకలను గురువారం మఠాధిపతి వీరభోగవసంత వెంకటేశ్వరస్వామి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ శంకర్ పర్యవేక్షణలో భక్తుల సమక్షంలో లెక్కించారు. హుండీలను లెక్కించగా రూ.14,08,677 ఆదాయం వచ్చినట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్యాచారి తెలిపారు. 2 గ్రాములు బంగారు, 475 గ్రాముల వెండి వచ్చినట్లు ఆయన తెలిపారు.

మైదుకూరు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సందడి

మైదుకూరు : మైదుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా ఛైర్మన్ బీపీ సుధాకర్‌రెడ్డి ఇంటి వద్ద గురువారం సందడి నెలకొంది. ప్రమాణ స్వీకారానికి వెళుతున్న సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు తమ అనుచరులతో సుధాకర్ ఇంటి వద్దకు చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణాసంచా, పూలు చల్లుకుంటూ బ్యాండు వాయిద్యాల మధ్య మార్కెట్‌యార్డు వరకు ర్యాలీ సాగింది. మధ్యలో కృష్ణదేవరాయల్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమం అనంతరం కార్యకర్తలకు భోజన వసతి ఏర్పాటు చేశారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్నమైదుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు



పుట్టా సుధాకర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు



కృష్ణదేవరాయల్ రాయల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న పుట్టా, టీడీపీ నాయకులు

విద్యాసంస్థల బంద్ విజయవంతం

మైదుకూరు : విద్యా సమస్యలను పరిష్కరించాలంటూ అఖిలభారత విద్యార్థిసమాఖ్య పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు గురువారం మైదుకూరులో చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు అన్ని విద్యాసంస్థలు బంద్ పాటించాలని ముందుగానే తెలపడంతో యాజమాన్యాలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సెలవు ప్రకటించారు. దీంతో విద్యాసంస్థలకు విద్యార్థులు రాలేదు. ఈ మేరకు పట్టణంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్‌కుమార్, వెంకటేష్, సునీల్, రాము తదితరులు పట్టణంలో విద్యాసంస్థల వద్ద కలియతిరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలను మూసివేసే ప్రయత్నం మానుకోవాలని, ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, మాతృభాషలో విద్యాబోధన కొనసాగించాలని, పీజు రియంబర్స్‌మెంట్ ప్రకటించాలని, విద్యార్థులకు పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

బి.మఠంలో....

బ్రహ్మంగారిమఠం : బి.మఠంలో గురువారం విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని ఎస్ఎఫ్ఐ నాయకులు సునీల్, బ్రహ్మయ్యలు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రైవేటు పాఠశాలల్లో అధికఫీజుల నియంత్రణ తదితర అంశాలపై వెంటనే ప్రభుత్వం స్పందించాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు తిరుపాల్, అబ్దుల్లా, శ్రీనాథ్, వర్ధన్, రమణ, సుబ్బు, సిద్దు, ఓబులేసు పాల్గొన్నారు.



బి.మఠంలో విద్యాసంస్థలను మూసివేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రాజోలి రిజర్వాయర్‌ను నిర్మించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనాథ్‌రెడ్డి

మైదుకూరు : కేసీ కెనాల్ ఆయకట్టు రైతాంగం కోసం రాజోలి రాజర్వాయర్‌ను వెంటనే నిర్మించాలని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల శ్రీనాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన గురువారం మైదుకూరులో విలేకరులతో మాట్లాడుతూ 2008 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం కుందూనదిపై రాజోలి ఆనకట్టకు భూమి పూజ కూడా చేసిందన్నారు. అయితే ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటి టీడీపీ ప్రభుత్వం కరువుపీడిత కడప జిల్లా వాసుల కోసమైన రాజోలి రిజర్వాయర్‌ను నిర్మించాలన్నారు. రాజోలి నిర్మాణ వల్ల రాజుపాళెం, దువ్వూరు, చాపాడు, మైదుకూరు, ఖాజీపేట, చెన్నూరు, వల్లూరు, సీకే దిన్నె, కడప మండలాల్లోని దాదాపు లక్ష ఏకరాలకు సాగునీటితో పాటు పలు పట్టణాలకు తాగునీరు కూడా సమకూరుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు రామసుబ్బారెడ్డి, రైతు నాయకులు డీయన్ నారాయణ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30.60 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మైదుకూరు : పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డులో గల శ్రీలక్ష్మి గణేష్ రైస్ మిల్లుపై తహసీల్దారు నాగేశ్వరరావు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీల్లో 68 చిన్న బస్తాల్లో దాదాపు 30.60 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు కనుగొన్నామన్నారు. వాటిని సీజ్ చేసి ప్రభుత్వ గౌడన్‌కు తరలించి కేసు నమోదు చేసి పంచనామా రాశామని ఆయన విలేకరులకు తెలిపారు. ఈ తనిఖీలో ఆర్ఐ ఏకాంత్, డీటీ గౌరీ, సిబ్బంది పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

మైదుకూరు	9985402559
మైదుకూరు రూరల్	9966229965
ఖాజీపేట	9440925739
దువ్వూరు	9908951022
చాపాడు	8143585271
బ్రహ్మంగారిమఠం	8008965652

టీడీపీలో కష్టపడే కార్యకర్తకు గుర్తింపు



డైరెక్టర్‌ను, పుట్టాను సన్మానిస్తున్న దువ్వూరు మండల టీడీపీ నేత అంకిరెడ్డి

దువ్వూరు : తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందని దువ్వూరు మండల సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షుడు నారు పల్లె అంకిరెడ్డి తెలిపారు. గురువారం మైదుకూరు వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటీలో దువ్వూరు మండలానికి చెందిన టీడీపీ నాయకులు సాకం రామసుబ్బారెడ్డి, పెద్దపోతుల ప్రతాప్‌నాయుడుకు డైరెక్టర్ పదవి ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా అంకిరెడ్డి డైరెక్టర్లను, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్‌ను, నూతన కమిటీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ బి.సి.సుధాకర్‌రెడ్డిలను దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో చిన్నసింగనపల్లె సర్పంచ్ జయచంద్రారెడ్డి, గుడిపాడు సర్పంచ్ తుమ్మల వెంకటకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉచితవైద్య శిబిరానికి విశేష స్పందన



ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్న వైద్యసిబ్బంది

మైదుకూరు రూరల్ : మండలంలోని గంజికుంట ఎస్సీ కాలనీలో శుక్రవారం డాక్టర్ ఎన్.టీ.ఆర్ వైద్య సేవ ద్వారా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరానికి కడప కొమ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి ఎముకల వైద్య నిపుణుడు డాక్టర్ ప్రణీత్‌రెడ్డి, సాయి శ్రీహ స్పిటల్స్ నుంచి జనరల్ సర్జన్ డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, జాన్సన్‌లు వైద్య శిబిరంలో పాల్గొన్ని రోగులకు ఉచితంగా చికిత్సలు చేసి మందులను పంపిణీ చేశారు.వైద్య శిబిరంలో సుమారు 176 మంది రోగులకు వైద్య సిబ్బంది ఉచితంగా చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంజికుంట సర్పంచ్ ఎల్.శివప్రసాద్‌రెడ్డి, ఎన్.టీ.ఆర్ వైద్యసేవ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ శినారాయణరావు, మేనేజర్ రవికిషోర్, సురేష్, గంగాధర్‌రెడ్డి, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల అభివృద్ధే మనబిడ్డ ప్రాజెక్టు లక్ష్యం

బ్రహ్మంగారిమఠం : సమాజంలో ఆడపిల్లల అభివృద్ధే లక్ష్యంగా మనబిడ్డ ప్రాజెక్టు పనిచేస్తుందని ప్రోగ్రాం అధికారి భాస్కర్ తెలిపారు. గురువారం మండలంలోని చౌదరివారిపల్లెలో మనబిడ్డపై గ్రామంలో సమావేశాన్ని చేపట్టారు. ఈసమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ మగపిల్లలతో పాటు ఆడపిల్లలు కూడా సమానంగా పెంచుకోవాలన్నారు. ఆడపిల్లలు లేని పక్షంలో మానవ మనుగడే ఆగిపోతుందన్నారు. అనంతరం గ్రామంలో ఉండే గర్భిణులకు సీమంతం కార్యక్రమాన్ని చేపట్టి లాటరీ విధానాన్ని నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీదేవి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు, పాఠశాల టీచర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గ్రౌండ్

మైదుకూరు

విజయ్	: ఫిదా
భారత్	: నక్షత్రం
వెంకటేశ్వర	: గౌతమ్‌నంద

ఖాజీపేట

రాజ్	: నక్షత్రం

దువ్వూరు

రాయల్	: శతమానం భవతి

రెండు కంటైనర్ వాహనాలు పట్టివేత





పట్టుబడిన నిందితులతో ఎస్ఐ రంగారావు, వాహనంలో వున్న ఆవులు, ఎద్దులు

ఖాజీపేట: కడప-కర్నూలు జాతీయ రహదారిలోని చెక్‌పోస్టు వద్ద గురువారం ఎస్ఐ రంగారావు, సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమంగా ఎద్దులు, బర్రెలు, ఆవులను తరలిస్తున్న కంటైనర్‌లను పట్టుకున్నామని ఎస్ఐ తెలిపారు. దాదాపు 60 నుంచి 70 వరకు ఎద్దులు, బర్రెలు, ఆవులు ఉన్నాయని, వీటిని గోశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు.

సదస్సులను వినియోగించుకోండి

కొండాపురం : రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలని కొండాపురం తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఏటూరు గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలో 8 అర్జీలను రైతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న తహసీల్దార్

అంగన్వాడీ కేంద్రాలకు కూరగాయల కొరత

ప్రొద్దుటూరు టౌన్: అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీలో భాగంగా కాంట్రాక్టర్ల ద్వారా నేరుగా సెంటర్లకు కూరగాయలు, ఆకు కూరలను సరఫరా చేస్తున్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.500 విలువచేసే వస్తువులను వారానికి సరఫరా చేస్తున్నారు. అర్బన్ ప్రాజెక్టులో 196 సెంటర్లు ఉండగా అందరికి సమానంగా సరుకులను పంపిణీ చేశారు. ఆకు కూరలు వారం రోజులపాటు నిల్వ ఉండవని, కుళ్లిపోతున్నాయని అంగన్వాడీ వర్కర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయలు కూడా ఎండిపోయి చెడిపోతున్నాయని వాపోతున్నారు. స్వరాజ్ నగర్ ప్రాంతంలో ఆకు కూరలు కుళ్లిపోవడంతో పారవేసినట్లు పేర్కొంటున్నారు. ఆకు కూరలు, కూరగాయలు వారం రోజులకు సరిపోవని, అలాగే ఎక్కువ మంది ఉన్న సెంటర్లలో వారిచ్చిన వస్తువులు ఎలా సరిపోతాయని ప్రశ్నిస్తున్నారు. గతంలో చిన్నారులకు 95 పైసలు, బాలింతలు, గర్భిణీలకు రూ.1.95 పైసలు వంతున అంగన్వాడీ వర్కర్లకు బిల్లులు చెల్లించేవారు. గతంలో మాదిరిగా ఏర్పాటు చేయాలని అంగన్వాడీలు విన్నవిస్తున్నారు.



కూరగాయలను పరిశీలిస్తున్న కౌన్సిలర్ కోనేటి సునంద

విద్యాసంస్థల బంద్ విజయవంతం



బడి నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

ప్రొద్దుటూరు టౌన్: విద్యారంగ సమస్యల పరిష్కారానికి గురువారం చేపట్టిన బంద్ విజయవంతమైనట్లు విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు రమేష్, ఓబులేసు మాట్లాడుతూ రోజుకొక జీవోతో విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భ్రష్టు పట్టిస్తున్నాయని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని విమర్శించారు. ఏపీ సెల్ఫ్ ఫైనాన్స్ యాక్టు 2017ను రద్దు చేసి సంక్షేమ హాస్టళ్ల మూసివేతను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నెం.14 రద్దు చేసి మాతృభాషలో బోధన కొనసాగించాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకుని విశ్వవిద్యాలయాలకు నిధులు మంజూరు చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించాలన్నారు. నాగరాజు, చంద్ర, రఘు, గిరి, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని బంద్

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగులో గురువారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ బంద్ కార్యక్రమం ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాల నాయకులు, విద్యార్థులు బంద్ చేపట్టి విజయవంతం చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల ఉన్నత విద్యను పట్టించుకోవడంలేదన్నారు. చాలా మంది పేద విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారన్నారు. వసతి గృహాల్లో ఏర్పాటు చేయాల్సిన వసతులు పట్టించుకోవడంలేదన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. విద్యాసంస్థలపై చర్య లు తీసుకోవాల్సిన అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ పట్టణ సెక్రటరి రంజిత్‌కుమార్ అనిల్, నెల్సన్, సంజీవ, సుబ్బన్న, వినయ్‌కుమార్, డేవిడ్‌రాజు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగులోని ప్రైవేటు స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలను జిల్లా అధికారులు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సిరివెళ్ల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయులకు బ్యాంకుల ద్వారా జీతాలు ఇవ్వాలన్నారు. జమ్మలమడుగు విద్యాసంస్థల్లో సుమారు 70 మంది నాన్‌టీచింగ్, వంద మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు ఇవ్వకుండా రెండు నెలలకు మూడు నెలలకు ఇస్తున్నారని, అది కూడా తక్కువ వేతనంతో పనిచేయించుకుంటున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి పరిశీలించి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఎంఆర్ టీకా తప్పనిసరి

ముద్దనూరు: పిల్లలకు ఎంఆర్ టీకా తప్పనిసరిగా వేయించాలని తహసీల్దార్ రమ అన్నారు. మండల పరిధి పెనికెలపాడు గ్రామంలో గురువారం ఎంఆర్ టీకా కార్యక్రమంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా తహసీల్దారు రమ పాల్గొన్నారు. అందులో భాగంగా తహసీల్దార్ రమ మాట్లాడుతూ ఒక్క ఎంఆర్ టీకాతో రెండు వ్యాధులు తట్టు, రూబెల్లాను దూరం చేయవచ్చన్నారు. 9నెలల నుంచి 15 సంవత్సరాలోపు పిల్లలకు టీకా వేయించాలన్నారు. అనంతరం డాక్టర్ సృజన పిల్లలకు టీకాలు వేశారు. సర్పంచ్ శివరామిరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

కొండాపురంలో...

ఎంఆర్ వ్యాక్సిన్‌ను ఉపయోగించుకోవాలని వైద్యాధికారిణి కవిత పేర్కొన్నారు. మండలంలోని వెంకయ్యకాల్వ, పాలూరు, కొండాపురం శివసాయి స్కూల్, బెడుదూరు, గంగాపురం, పక్కీరుపేట తదితర గ్రామాలలో 746 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు.హెచ్ఎస్ మధుకుమార్, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్



విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల మండలంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలను బంద్ నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఉచిత విద్యను అందించాలని వారు డిమాండ్ చేశారు. దీనికి వ్యతిరేఖంగానే బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలకార్యాదర్శి శరత్‌కుమార్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

‘నంద్యాలలో టీడీపీ అభ్యర్థిదే గెలుపు’



నంద్యాలలో ప్రచారం చేస్తున్న ప్రొద్దుటూరు ఏఎంసీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిదే గెలుపు ఖాయమని ఆ పార్టీకి చెందిన ప్రొద్దుటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. గత వారం రోజులుగా నంద్యాల టీడీపీ అభ్యర్థికి మద్దతుగా నంద్యాలలో తాను ప్రొద్దుటూరుకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన గురువారం ‘ఆంధ్రజ్యోతి’కి తెలిపారు. కర్నూలు జిల్లాకు చెందిన మంత్రి భూమా అఖిలప్రియ సారధ్యంలో తాము అక్కడ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ వైపే ప్రజలు ఉన్నారన్నారు. ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రజల మద్ధతు చూస్తే టీడీపీ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు. మంచి మెజార్టీతో గెలుస్తారన్నా రు. మైలవరం కెనాల్ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ బాబుల్‌రెడ్డి, ప్రొద్దుటూరు టీడీపీ కా ర్యనిర్వాహక కార్యదర్శి పాలగిరి ఖాజా తదితరులు భాస్కర్‌రెడ్డితోపాటు గురువారం నంద్యాల పట్టణంలోని 31వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఎర్రగుంట్లలో 480 మందికి వ్యాక్సిన్

ఎర్రగుంట్ల: ఆర్టీపీపీలోని సరస్వతి విద్యా మందిర్‌లో గురువారం ఎంఆర్ వ్యాక్సినేషన్ వేశారు. చిలమకూరు పిహెచ్‌సీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈకార్యక్రమంలో ఎంపీటీసీ నాగమణి మట్లాడుతూ 9నెలలు నిండిచ,15 సంవత్సరాల వయసున్న ప్రతి ఒక్కరు వ్యాక్సినేషన్ చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ విజయసారధి, సూపర్‌వైజర్లు మరియమ్మ, లక్ష్మీదేవి, రత్నాచారి, ఎన్. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత రుణాల ఇంటర్వ్యూలకు స్పందన

జమ్మలమడుగు: నగర పంచాయతీ కార్యాలయ సభాభవనంలో గురువారం ఉదయం 3 గంటల నుంచి వ్యక్తిగత రుణాలకు ఇంటర్వ్యూలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమం సాయంత్రం 3 గంటల వరకు అర్జీలు స్వీకరించారు. ఎస్సీ కార్పొరేషన్, మైనార్టీ కార్పోరేషన్‌లో ఆన్‌లైన్ చేసిన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు చైర్‌పర్సన్ తులసి, కమిషనర్ లక్ష్మిరాజ్యం తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు 400 మంది హాజరైనట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో నేడు ఇంటర్వ్యూలు

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల మండలంలోని అర్హులైన వారికి ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ, కార్పోషన్ నుంచి రుణాల మంజూరు కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి నేడు ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివకుమారి తెలిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక, సండే మేగజైన్, నవ్య వీక్లి, ABN ఆంధ్రజ్యోతిలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
99854 01296

చెక్‌డ్యాంలను పరిశీలించిన పుత్తా


చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న పుత్తా, అధికారులు

కమలాపురం రూరల్: మండల పరిధిలోని మీరాపురం గ్రామ సమీపంలో పది లక్షలతో నిర్మించిన చెక్‌డ్యాంకు నీరు చేరిందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ మండలంలోని మీరాపురం వద్ద వున్న చెక్‌డ్యాంను నీరు-చెట్టు కింద ఇటీవల రూ.10 లక్షలతో పూడికతీత పనులు చేపట్టారన్నారు. బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షం వల్ల చెక్‌డ్యాంలు నిండి పొంగి ప్రవహిస్తున్నాయని దీంతో జలకళ సంతరించుకుందని ఈ విషయం తెలుసుకున్న పుత్తా గురువారం నీటిపారుదల అధికారులతో కలిసి వెళ్లి రెండు చెక్‌డ్యాంలలో ప్రవహిస్తున్న నీటిని చూసి సంతోషం వ్యక్తం చేశారు. నీరు-చెట్టు పనులు చేయడం వల్లనే ఇది సాధ్యమైందని సీఎం చంద్రబాబు నీరు-చెట్టు పనులను కమలాపురంలో ప్రారంభించారన్నారు. ఇప్పుడు దాని వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. రైతుల అభిప్రాయం మేరకు 50 మీటర్ల వెడల్పుతో వున్న మీరాపురం చెక్‌డ్యాంను ఎత్తును అరమీటరు పెంచితే సుమారు 2కి.మీ. మేరకు నీరు నిలుస్తుందని దాని ద్వారా కుప్పూరువారిపల్లె, పాచికలపాడు, మీరాపురం, అక్కంపేట గ్రామాల రైతులకు రెండు పంటలు పండించుకోవచ్చని తెలిపారు. అందుకోసం రైతు ఎత్తు పెంచేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం కమలాపురం- చదిపిరాళ్ల చెరువులకు నీరందించేందుకు ఏర్పాటు చేసిన ఎర్రవంక చెక్‌డ్యాంను పరిశీలించారు. ఈయన వెంట ఏఈ రవికుమార్, క్వాలిటీ కంట్రోల్ డీఈ వెంకటరమణయ్య, చెరువు సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు ఖాదర్‌బాష, కంకర సుబ్బారెడ్డి, టీవీ సుబ్బారెడ్డి, చెన్నక్రిష్ణారెడ్డి, నరసింహారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

స్వచ్ఛగ్రామం చేయడమే లక్ష్యం : జుబేదా


వల్లూరులో చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వల్లూరు: వల్లూరు గ్రామ పంచాయతీని స్వచ్ఛగ్రామ పంచాయతీ చేయడమే తమ ముందున్న లక్ష్యమని జిల్లా పంచాయతీ వనరుల కేంద్ర కో-ఆర్డినేటర్ జుబేదా అన్నారు. గురువారం వల్లూరులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో జిల్లా స్థాయి శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ముఖ్యంగా మన జిల్లాలో మూడు గ్రామ పంచాయతీల్లో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేశారని, ఇందులో భాగంగా వల్లూరు, సింహాద్రిపురం, రాజుపాళెం మండలాలలో శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. నేటి నుంచి వల్లూరులో ఈ సంపద తయారీ కేంద్రంలో ప్రతి మండలం నుంచి మండల స్థాయి అధికారలను, సర్పంచులను, ఎంపీటీసీలను ఇతర అధికారులను భాగస్వామిగా చేసుకుని వారికి ఇక్కడ శిక్షణ ఇవ్వడమే ముఖ్య ఉద్ధేశమన్నారు. గురువారం ఒంటిమిట్ట, నందలూరు, వల్లూరు తదితర గ్రామ పంచాయతీలోని మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం జుబేదా, ఆర్‌పీ సురేష్‌లు వాన పాముల ద్వారా సేంద్రియ ఎరువులను ఎలా తయా రు చేసుకోవాలో చూపించారు. అనంతరం వల్లూరులో ఫీల్డ్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటి నుంచి చెత్తను ఎలా సేకరించాలో వివరించారు. అలాగే ప్రతి వారంలో మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చి స్వచ్ఛభారత్‌ను విజయవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శారదా, పంచాయతీ కార్యదర్శి శారదారెడ్డి, ఫీల్డ్ టెక్నికల్ కో-ఆర్డినేటర్ మహబూబ్‌బాష, ఈవో పీఆర్‌డీ రామాంజులు, మండల స్థాయి అధికారులు, విద్య, వైద్య, ఉపాధి, సాక్షరభారత్, హౌసింగ్, పశు సంవర్ధకశాఖ అన్నిశాఖల అధికారులు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలకు హాజరు

చెన్నూరు: స్థానిక ఎంపీడీవో సభాభవనంలో గురువారం జరిగిన సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలకు అధిక సంఖ్యలో నిరుద్యోగులు హాజరయ్యారు. చెన్నూరు ఎస్‌బీఐకి 164, ఏపీజీబీకి 132 మంది, అలాగే రామనపల్లె ఏపీజీబీకి 183 మంది రుణాలకోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 292 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. చెన్నూరు ఎస్‌బీఐలో రుణాల కోసం 150 మంది, ఏపీజీబీకి 73 మంది రామనపల్లె ఏపీజీబీకి 69 మంది హాజరయ్యారు. వీరిలో అర్హత కలిగిన వారికి రుణాలు మంజూరు చేస్తామని ఎంపీడీవో మహబూబ్‌బీ తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ మహేష్, చెన్నూరు ఏపీజీబీ మేనేజర్ రామక్రిష్ణారెడ్డి, రామనపల్లె ఏపీజీబీ మేనేజర్ సత్యనారాయణ, ఈవోఆర్‌డీ పరమేశ్వర్‌రెడ్డి, కార్యదర్శులు గురువేశ్వరరావు, బుజ్జన్న, సుధాకర్, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కమలాపురం	
ప్రదీప్	: ఫిదా
చెన్నూరు	
కృష్ణ	: నిన్ను కోరి

ఎంఆర్ వ్యాక్సిన్ సురక్షితమైనది

కమలాపురం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ సురక్షితమైనదని, దీని వల్ల ఎలాంటి దుష్పరిణామాలు లేవని మైనార్టీ నాయకుడు ఖాదర్‌బాష అన్నారు. గురువారం పెద్దచెప్పలి పీహెచ్‌సీ కేంద్ర పరిధిలోని కమలాపురంలో ఉర్దూ పాఠశాల, కుమ్మరవీధి అప్పాయపల్లె ఎంపీపీ ఉర్దూ పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాల (ఉర్దూ)ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ భవానీ శంకర్, ఆరోగ్యవిస్తరణాధికారి వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర పర్యటన ద్వారా బహుళ ప్రయోజనాలు

● 13 జిల్లాల రైతులతో క్షేత్ర పర్యటన


సేంద్రియ వరి పంటను పరిశీలిస్తున్న రైతులు

సికెదిన్నె : రైతులు నూతనంగా సాగుచేసిన పంటలను క్షేత్ర ప్రదర్శన ద్వారా తిలకించడం ద్వారా బహుళ ప్రయోజనాలు చేకూరే అవకాశాలుఅధికంగా ఉన్నాయని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణశాఖ డిప్యూటీ డైరెక్టర్ పున్నారావు తెలిపారు. కృషి విజ్ఞాన్ కేంద్రంలో 13 జిల్లాలకు చెందిన రైతులకు రెండు రోజుల సమన్వయ కార్యక్రమంలో భాగంగా రెండవరోజు జిల్లాలోని ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లె, పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లెలో గురువారం రైతులతో కలిసి క్షేత్ర పర్యటనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ అభ్యుదయ రైతులు సాగు చేసిన పంటలు ప్రత్యక్షంగా చూడటం ద్వారా వారు ఎలాంటి వాతావరణంలో ఏ విధంగా పంటలు సాగు చేసి మంచి దిగుబడులు సాధించారనే విషయాన్ని తెలుసుకోవచ్చన్నారు. పది సార్లు చెప్పడం కన్నా ఒక సారి చూస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

క్షేత్ర ప్రదర్శనలో సమాచారం

కెవికె డాట్ సెంటర్ల సమన్వయకర్తలు డాక్టర్ వీరయ్య, డాక్టర్ అంకయ్య కుమార్‌లు రైతులకు ఒంటిమిట్ట మండలం సి.కొత్తపల్లెలో సుబ్బరాయుడు అనే రైతు సేంద్రియ పద్ధతిలో వరి సాగు చేయడం, వేరుశనగ సాగుచేయడం చూపించారు. పెండ్లిమర్రి మండలంలోని చెర్లోపల్లెలో బాబయ్య అనే రైతు బొప్పాయిలో అంతర్ పంటగా అల్లం సాగు చేసి 12 నుండి 13 టన్నులు దిగుబడులు సాధించడం చూశారు. ఇది రైతులకు అమితానందం కలిగించాయి. రైతులు సాటి రైతుల నుంచి సమాచారం సేకరించడం కన్నా ప్రత్యక్షంగా చూడటం ద్వారా ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 13 జిల్లాలకు చెందిన అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

నేడు రుణాలకు ఇంటర్వ్యూలు

పెండ్లిమర్రి: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలకు శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని ఎంపీడీవో సభాభవనంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్‌రెడ్డి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మీ సేవ దరఖాస్తు ఫారాలను తీసుకురావాలని తెలిపారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

వల్లూరు: గ్రామాలలో రైతులకు సంబంధించిన భూములలో ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని నేరుగా తమ వద్దకే వచ్చి వాటిని పరిష్కరించుకొనేందుకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తహసీల్దార్ మధుసూధన్‌రెడ్డి అన్నారు. గురువారం లేబాక పంచాయతీలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ లక్ష్మీప్రసన్న, స్థానిక వీఆర్వో, రైతులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

చెన్నూరు : స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో, సభా భవనంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో మహబూబ్ తెలిపారు. మండలాధ్యక్షురాలు బాలమ్మ అధ్యక్షతన జరిగే సమావేశానికి మండలంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ, మండల స్థాయి అధికారులు పంచాయితీ సర్పంచులు, కార్యదర్శులు తప్పక హాజరు కావాలన్నారు.

ఏడు రకాల రిజిస్టర్లను కలిగి వుండాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ

పెండ్లిమర్రి: ఉపాధి హామీ పనుల్లో గ్రామ పంచాయతీలో ఏడు రకాల రిజిస్టర్లను కలిగి వుండాలని ఏపీడీ విజయకుమారి తెలిపారు. గురువారం ఉపాధి హామీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, రిజిస్టర్ల మెయింటనెన్స్‌పై ఏపీడీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ ప్రతి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు జాబ్‌కార్డు వివరాల రిజిస్టర్, గ్రామ సభ నమోదు వివరాలు, పనికోసం డిమాండ్ కేటాయించిన పనులు, పన్నుల రిజిస్టర్, స్థిరాస్తి వివరాలు, మెటీరియల్ వివరాలకు సంబంధించినవి అందుబాటులో తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యదర్శులు పనుల వివరాలపై ఫీల్డు అసిస్టెంట్‌తో చర్చించాలన్నారు. కొత్త పనులు కల్పించి జాబ్‌కార్డువున్న ప్రతికూలికి పనులు కల్పించాల్సిన బాధ్యత వుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మల్‌రెడ్డి, ఏపీవో వసుధలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను బయట వుంచరాదు

● యూనిసెఫ్ కన్సల్టెంట్ డాక్టర్ సురేష్‌రెడ్డి

చెన్నూరు: మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను చిన్నారులకు ఇచ్చేటప్పుడు మాత్రమే బాక్స్ నుంచి బయటికి తీసి ఇవ్వాలని, లేకపోతే నాలుగు గంటలకల్లా అది విషపూరితమవుతుందని యూనిసెఫ్ కన్సల్టెంట్ డాక్టర్ సురేష్‌రెడ్డి అన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ కాంపెయిన్ జరుగుతున్న ముండ్లపల్లె గ్రామ అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం యూనిసెఫ్ కన్సల్టెంట్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీజల్స్, రూబెల్లా అంటువ్యాధులుగానే కాకుండా ప్రాణాంతకంగా పరిణమించే అవకాశముందన్నారు. అలాగే బలసింగాయపల్లె అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. చెన్నూరు రెండవ ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) మెడికల్ ఆఫీసర్ మహేష్ పరిశీలించడంతో పాటు అక్కడి వైద్య సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనివాసులరెడ్డి, సీహెచ్ భాగ్యమ్మ, హెల్త్ ఎడ్యూకేటర్ జయరామ్, సూపర్‌వైజర్ రామాంజులరెడ్డి, నిర్మల, రమణమ్మ పాల్గొన్నారు.


మహిళలతో మాట్లాడుతున్న యూనిసెఫ్, కన్సల్టెంట్ డాక్టర్ సురేష్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి దినపత్రిక, సండే మేగజైన్, నవ్య వీక్లి, ABN ఆంధ్రజ్యోతిలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
కమలాపురం : 9985411183

రుణాలకు ఇంటర్వ్యూలు

వేముల: ఎంపీడీఓ కార్యాలయంలో సబ్సిడీ రుణాల దరఖాస్తు దారులకు అధికారులు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. బీసీలకు 50 యూనిట్లు, ఎస్సీలకు 26, ఎస్టీకి 2, కాపులకు 20, మైనార్టీలకు 5 యూని ట్లు మంజూరయ్యాయన్నారు. ఇందులో 403 దరఖాస్తులకు 337 మంది హాజరయ్యారు. ఏపీజీ బ్యాంకు మేనేజర్ సుబ్బారావు, అలవలపాడు ఏపీజీబీ మేనేజర్ లక్ష్మినారాయణ, పులివెందుల ఎస్‌బీఐ మేనేజర్, ఎంపీడీఓ శివరాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.


ఇంటర్వ్యూలో అధికారులు

రైతులకు పగటి వేళ విద్యుత్ సరఫరా చేయాలి

వేంపల్లె: వ్యవసాయానికి పగటి వేళల్లో మాత్రమే విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి విద్యుత్ ఏఈ శ్రీకాంత్‌ను కోరారు. అలిరెడ్డిపల్లె రైతులు గురువారం సతీష్‌రెడ్డిని కలిశారు. నీటి సంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఆలమూరి రెడ్డయ్య, మురళి, సుబ్బయ్య, నాగరాజు, రవి తదితరులు సతీష్‌రెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. వెంటనే ఏడీఈని పిలిపించి రైతులకు ఇబ్బందులు లేకుండా పగటి వేళల్లో విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. 2016లో అధిక వర్షానికి దెబ్బతిన్న వరిపంటకు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు విషయంపై వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డితో మాట్లాడతానని ఆయన రైతులకు తెలియజేశారు.


నాయకులతో మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

బిజీబిజీగా సతీష్‌రెడ్డి

వేంపల్లెలో ఉన్న సతీష్‌రెడ్డి గురువారం బిజీబిజీగా గడిపారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నేతలు, కార్యకర్తలు సతీష్‌రెడ్డిని కలిసి ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు, వ్యక్తిగత సమస్యల గురించి చెప్పుకున్నారు. వేంపల్లెలోని కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవస్థాన చైర్మన్ ఎద్దల కొండ్రాయుడు, సభ్యులు తిప్పారెడ్డి, వేమనారాయణ, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షబ్బీర్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే రైతు సదస్సులు



కోమన్నూతలలో నిర్వహిస్తున్న రైతు సేవలో రెవెన్యూ శాఖ

లింగాల: మండలంలోని రైతుల భూసమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం 'రైతు సేవలో రెవెన్యూ శాఖ' నిర్వహిస్తోందని తహసీల్దార్ ఖాసీంఖాన్ తెలిపారు. గురువారం కోమన్నూతలలో రైతుసేవలో రెవెన్యూ శాఖలో ఆయన మాట్లాడుతూ రైతుల భూసమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారం మార్గం చూపిస్తామన్నారు. అనంతరం గ్రామానికి చెందిన ఓ రైతు తమ భూమిని ప్రభుత్వానికి ఇస్తామని కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ భూమిని పరిశీలించమని కలెక్టర్ చెప్పడంతో వెళ్లి పరిశీలించారన్నారు. ఈ భూమిని గ్రామంలోని ఎస్సీలకు పంపిణీ చేసేందుకు అణువుగా ఉంటుందని ఆయన తెలిపారు. వీఆర్వో గంగాధర్, ఆర్ఐ నాగేంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు


మురారిచింతల, తొండూరులో ఎంఆర్ టీకా వేస్తున్న వైద్యాధికారులు

లింగాల: మండల గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేసినట్లు ఇన్‌చార్జి డాక్టర్ హిమబిందు తెలిపారు. గురువారం మురారి చింతల, కోమన్నూతల, అంబకపల్లె, గుణకనపల్లె, దిగువపల్లె తదితర గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు ఈ టీకాలు వేశామన్నారు. ఈ టీకాలు వేయించుకుంటే తట్టు, రుబెల్లా వ్యాధులు సోకకుండా ఉంటాయన్నారు. సీహెచ్ఓ మోహన్‌రావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

తొండూరులో...

తొండూరు: ఎంఆర్ టీకాలను 15 ఏళ్లలోపు ప్రతి ఒక్కరూ వేయించుకోవాలని హెచ్‌ఈ రమణమ్మ పేర్కొన్నారు. గురువారం తొండూరు గురుకుల పాఠశాలలోని 600 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఎంఆర్ టీకాల నుంచి ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడకుండా ఉంటారన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలి

ఘనంగా బీజేపీ క్విట్‌ఇండియా ర్యాలీ


వేంపల్లెలో నిర్వహిస్తున్న ర్యాలీ

వేంపల్లె: ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకోవాలని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ క్విట్‌ఇండియా వారోత్సవాల్లో భాగంగా గురువారం వేంపల్లెలో చైతన్య హైస్కూల్ విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో దేశ ఔన్నత్యం గురించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శశిభూషణ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, పులివెందుల అసెంబ్లీ మాజీ కన్వీనర్ సుబ్బారెడ్డి, బీజేవైఎం నేతలు గాలి హరిప్రసాద్, భానుప్రకాష మాట్లాడారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, బీజేపీ నేతలు ప్రదీప్, పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

పులివెందుల టౌన్: పట్టణంలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైనట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరాములు పేర్కొన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల, కళాశాల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించారన్నారు. పాఠశాల, సంక్షేమ హాస్టళ్ల మూసివేతను మానుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హాస్టళ్ల మూసివేతతో పేద విద్యార్థులు చదువులకు దూరమవుతారన్నారు. కాస్మొటిక్ చార్జిలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని ప్రభుత్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, జీఓ నెంబర్ 14ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే దిగివచ్చి సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. అక్రమ అరెస్టులతో పోరాటాలను నిలువరించలేరని జిల్లా కేంద్రంలో విద్యార్థి నేతలపై జరుగుతున్న అమానుష చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాములు, వెంకి, సురేష్, హరి, వంశి, విక్రం, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

దొరికిన నగదు, ఏటీఎం కార్డు పోలీసులకు అప్పగింత

బాధితుడికి అందజేసిన పోలీసులు

వేంపల్లె: దారిలో దొరికిన నగదు, ఏటీఎం కార్డును పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి యువకుడు నిజాయితీ చాటుకున్నాడు. దినపత్రికల ఏజెంట్‌గా పనిచేస్తున్న ఇట్టా శరత్‌బాబు పప్పుల బజార్‌లోని ఇంటి నుంచి బస్టాండ్‌కు వెళ్తుండగా జడ్పీ హైస్కూల్ ముందువైపున రోడ్డులో ఏటీఎం కార్డు, ఆ కార్డు కవర్‌లో రూ. 2210 నగదును ఉండటాన్ని గమనించాడు. ఏటీఎం కార్డు, నగదు తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి హెడ్‌కానిస్టేబుల్ బాపయ్యకు అప్పగించాడు. కార్డుపైన ఉన్న ఎల్ చంద్రశేఖర్‌రెడ్డి పేరుపై బ్యాంకులో విచారించి అతన్ని పిలిపించారు. తేజ హైస్కూల్లో పని చేస్తున్న తన స్నేహితుడు మహేష్‌కు డబ్బు తీసుకురమ్మని ఇవ్వగా పోగొట్టుకున్నాడని, వెతికినా కనిపించలేదని పోలీసులకు బాధితుడు తెలియజేశాడు. దీంతో ఎస్ఐ నరేంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్లి నగదు, ఏటీఎం కార్డును పోగొట్టుకున్న ఎల్ చంద్రశేఖర్‌కు అప్పగించారు.

లబ్ధిదారుల ఎంపిక


లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న అధికారులు

సింహాద్రిపురం: ప్రభుత్వం ఏర్పాటు చేసిన హౌసింగ్ గ్రామసభల ద్వారా గురువారం సింహాద్రిపురంలో హౌసింగ్‌కు అర్హుల జాబితాను గ్రామసభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా స్మార్ట్‌పల్స్ సర్వేలో 391 మంది ఇళ్లులేనట్లుగా సర్వేలో తేలింది. వాటిలో 132 అనర్హులుగా గుర్తించడంతో 259 మంది ఇళ్లులేని అర్హులుగా అధికారులు గుర్తించారు. కార్యక్రమంలో ఉపసర్పంచు రామ్మోహన్‌రెడ్డి, సూపరింటెండెంట్ సోమశేఖర్‌రెడ్డి, వీఆర్వో ఓబులేసు, వర్క్‌ఇన్‌స్పెక్టర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సినిమాగైడ్

పులివెందుల	
మారుతి	: ఫిదా
లక్ష్మీ	: నక్షత్రం
రాఘవేంద్ర	: వైశాఖం
శ్రీనివాస	: గౌతంనంద
సుజాత	: దర్శకుడు
వేంపల్లె	
తిరుమల	: నిన్నుకోరి
వెంకటేశ్వర	: ఫిదా
నూర్జహాన్	: గౌతంనంద

నల్లపురెడ్డిపల్లెలో ఎన్ఎస్ఎస్ క్యాంప్

పులివెందుల టౌన్: నల్లపురెడ్డిపల్లెలో లయోలా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంప్‌ను 7రోజులు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అమల్‌రాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్ ఆవరణం, క్రీడా ప్రాంగణలోని కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించారు. పాఠశాల ఆవరణలో బండరాళ్లను తొలగించారు. కార్యక్రమాన్ని ఏడు రోజులు నిర్వహిస్తామన్నారు. అధికారులు సుబ్రహ్మణ్యం, గురుప్రసాద్‌రెడ్డి, హెచ్ఎం మహేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


శుభ్రం చేస్తున్న లయోలా కళాశాల విద్యార్థులు

ఆంధ్రజ్యోతి దినపత్రిక, సండే మేగజైన్, నవ్య వీక్లి, ABN ఆంధ్రజ్యోతిలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
ఫోన్ : 99854 11183